శ్రీకాళహస్తీశ్వర శతకము
రూ॥40/-
పేజీలు:48

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

గాజాలోని పాఠశాలపై డ్రోన్ దాడి
సునాక్‌కు వలసల సెగ
రాష్ట్ర ప్రభుత్వంపై విషప్రచారం
లోపలి పేజీల్లో...

సంపుటి 07, సంచిక: 175 | సోమవారం | 27-05-2024 | ఖమ్మం   Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar   పేజీలు: 8+8 | వెల రూ. 5.00

# రైతుల మాటేంటి?

## 22 మందికి రూ. 16 లక్షల కోట్ల రుణ మాఫీ చేస్తే సరిపోతదా?



- ప్రధాని నరేంద్ర మోదీకి రాహుల్ సూటి ప్రశ్న
- ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పిస్తామని హామీ
- 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని భరోసా

**సిమ్లా (హిమాచల్ ప్రదేశ్):** గత పదేళ్ల కాలంలో, దేశంలో కేవలం 22 మందికి రూ.16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని పేర్కొన్న కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, మరి రైతుల మాటేమిటని ప్రధాని నరేంద్ర మోదీని సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే, రైతులు ఎంతోకాలంగా కోరుతున్న విధంగా కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి చట్టబద్ధత కల్పిసాత్తమని హామీ ఇచ్చారు. అదే విధంగా ఖాళీగా ఉన్న 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని భరోసానిచ్చారు. హిమాచల్ ప్రదేశ్, సిర్మౌర్ జిల్లాలోని నహాన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని తరువాయి 2లో



# ఈదురుగాలుల బీభత్సం

## 9 మంది మృత్యువాత

**హైదరాబాద్ :** ఈదురుగాలుల బీభత్సానికి రాష్ట్రంలో 9 మంది మృత్యువాత పడ్డారు. ఒక్క నాగర్‌కర్నూల్ జిల్లాలోనే ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈదురు గాలులకు నిర్మాణంలో ఉన్న రేకుల షెడ్డు కూలి పదేళ్ల చిన్నారి సహా నలుగురు మృతి చెందారు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా తాడూరులో జరిగింది. ఈ ఘటనలో మరో నలుగురికి గాయాలు కాగా, ఒకరు సురక్షితంగా బయటపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, నాగర్ కర్నూల్ జిల్లా తరువాయి 2లో

## తీవ్ర తుపానుగా రెమాల్

ప్రజాపక్షం/హైదరాబాద్

తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన రెమాల్ తుపాన్ బలపడింది. ఆదివారం ఉదయం తీవ్ర తుపాన్‌గా మారింది. గంటకు 12 కిలోమీటర్ల వేగంతో ఉత్తర దిశగా కదులుతూ మరింత బలపడుతుంది. ఆదివారం అర్ధరాత్రి సాగర్ ద్వీపం, తరువాయి 2లో

# మేడిగడ్డ పనుల్లో రోజుకో సమస్య



- ఎడవ బ్లాకులో మరింత కుంగుబాటుకు గురైన పిల్లర్లు
- పిల్లర్ల ఎగువ దిగువ భాగాల్లో ఏర్పడ్డ బొరియలు
- నీటిని ఎత్తిపోయడానికి అధికారుల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

ప్రజాపక్షవ/మహాదేవపూర్

మేడిగడ్డ పనుల్లో రోజుకో సమస్య ఏర్పడుతూ పనులు ముందుకు సాగడం లేదు. గత సంవత్సరం మేడిగడ్డ కుంగుబాటుకు గురైన విషయం తెలిసిందే ప్రస్తుతం బ్యారేజీ ఏడవ బ్లాకులో పిల్లర్లు మరింత తరువాయి 2లో




## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు

# అత్యంత దుర్మార్గం

- ప్రపంచ దేశాలన్నీ ముక్తకంఠంతో ఖండించాలి
- దాడులు నిలిపివేసేలా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తీసుకురావాలి
- ‘‘ఆల్ ఇండియా తన్‌జీమ్ -ఎ- ఇన్సాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో వక్తలు

ప్రజాపక్షం/హైదరాబాద్

అశ్రయం కల్పించిన పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు చేయడం అత్యంత దుర్మార్గమని పలు వరు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడులను ప్రపంచ దేశాలన్ని ముక్తకంఠంతో ఖండిస్తూ, దాడులను నిలిపి వేసేలా ఇజ్రాయిలపై ఒత్తిడి తీసుకురావాలని, ఇందుకు అంతర్జాతీయ సమాజం ఏకం కావాలని వారు కోరారు. పాలస్తీనాలో తక్షణమే కాల్పుల విరమణ చేయాలని డిమాండ్ చేస్తూ ‘‘ఆల్ ఇండియా తన్‌జీమ్ ఎ ఇన్సాఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో అల్ ఇండియా తన్‌జీమ్ –ఎ– ఇన్సాఫ్ ఆల్ ఇండియా అధ్యక్షులు, సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపి సయ్యద్ అజీజ్ పాషా,టిజెఎసి అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు,జస్టిస్ చంద్రకుమార్,ఆవాజ్ అధ్యక్షులు ఎంఎ అబ్బాస్, కాంగ్రెస్ నాయకులు ఉస్మాన్ అలీ హాజరి, హైకోర్టు న్యాయవాది అఫ్జల్, ఖైరుద్దీన్ సూఫీ , ఆల్ ఇండియా తన్‌జీమ్ –ఎ– ఇన్సాఫ్ రాష్ట అధ్యక్షులు మునీర్ పటేల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ పాలస్తీనానను హస్తగతం చేసుకోవడమే లక్ష్యంగా ఇజ్రాయిల్ తరువాయి 2లో

# పెరిగిన ఓట్లు.. తగ్గిన పోలింగ్



**న్యూఢిల్లీ :** లోక్‌సభకు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ శాతం తగ్గడం ఆందోళన కలిగిస్తున్న అంశం. ఏడు దశలకుగాను, ఆరు విడతల పోలింగ్ పూర్తికాగా, జూన్ ఒకటిన చివరిదైన ఏడో దశ పోలింగ్ జరగనుంది. ఆరో విడత పోలింగ్ శాతంపై భారత ఎన్నికల కమిషన్ ఇంకా స్పష్టత ఇవ్వలేదు. అయితే, 61.2 శాతం పోలింగ్ జరిగిందని ప్రాథమిక అంచనా. 2019లో ఇదే దశ ఎన్నికల్లో 64.7 శాతం మంది ఓట్లు వేశారు. 2019తో పోలిస్తే, మొదటి ఐదు దశల్లో 426 స్థానాలకు 70.1 కోట్ల ఓట్లకుగాను, ఈసారి 428 స్థానాల్లో మొత్తం 50.7 కోట్ల ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఈ ఐదేళ్ల కాలంలో దేశ వ్యాప్తంగా తరువాయి 2లో



## రైతులకు మద్దతు ధర

# కల్పిస్తాం

- దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల్లో 30 లక్షల ఖాళీలు
- ‘ఇండియా’ కూటమి విజయంపై ఆందోళనలో మోదీ, అమిత్ షా
- పంజాబ్ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

పజాపక్షం / హైదరాబాద్

ఇండియా కూటమి అధికారంలోకి రాగానే రైతులకు చట్టబద్ధంగా కనీస మద్దతు ధరను అందిస్తామని, రైతుల కష్టానికి తగిన ఫలితం రాబోయే రోజుల్లో దక్కనుందని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం పంజాబ్ రాష్ట్రం ఫరీద్ కోట్ లోక్ సభ నియోజకవర్గం మొగ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మక సమావేశంలో ఏఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ తదితరులతో కలిసి భట్టి విక్రమార్క మాట్లాడారు. దేశంలో వరి, పత్తి, చెరకు రైతులకు మద్దతు ధర లభించడం లేదని ప్రధాని నరేంద్ర మోడీ నల్ల చట్టాలు తెచ్చి వారి ధనాన్ని లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో దేశంలోని నిరుద్యోగులకు అప్రెంటిషిప్ హక్కు కల్పిస్తూ కొత్త చట్టాన్ని తీసుకొస్తామని తరువాయి 2లో



ప్రజాపక్షం/హైదరాబాద్

తక్కువ పెట్టుబడి తో దీర్ఘకాలిక లాభాలను ఇచ్చే పామాయిల్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. తద్వారా రాష్ట రైతాంగాన్ని రాజుగా మార్చాలన తపనతో పని చేస్తోంది. రాష్ట్రంలో పెరిగిన పంట మార్పిడి ఆవశ్యకత దృష్ట్యా, తెలంగాణ రాష్ట్రంలో పామ్ ఆయిల్ సాగును పెద్ద యెత్తున చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించింది. పామాయిల్ సాగులో అంతర పంటగా కోకో, తరువాయి 8లో



## ఆయిల్ పామ్ సాగుకు

# ప్రత్యేక చర్యలు

### తక్కువ పెట్టుబడి... దీర్ఘకాలిక లాభాలు

# నేడే మండలి పోలింగ్

- బరిలో 52 మంది
- 4,63,839 మంది ఓటర్లు
- 605 పోలింగ్ కేంద్రాలు
- పోలింగ్ కేంద్రాలకు తరలిన సామాగ్రి
- ఎనిమిది గంటల నుంచి నాలుగు గంటల వరకు పోలింగ్
- ఓటర్లను ఆకట్టుకునే పనిలో అభ్యర్థులు




ప్రజాపక్షం/ ఖమ్మం

ఖమ్మం వరంగల్ నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు సంబంధించి సోమవారం పోలింగ్ జరగనుంది. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరగనుంది. 12 జిల్లాల పరిధిలోని 4,63,839 మంది ఓటర్లు తమ తరువాయి 8లో

# బస్సును ఢీకొన్న డంపర్...

## 12 మంది మృతి

**లక్నో:** ఆగి ఉన్న బస్సును ముందు నుంచి డంపర్ ఢీకొట్టి బస్సుపై ఎగిరిపడిన ఘటనలో 12 మంది మతి చెందారు. పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పుర్ ఖుతార్ పట్టణంలోని తికునియా నుంచి గోలా వైపు రెండు కిలోమీటర్ల దూరంలో ఓ ధాబా ఉంది. లఖింపుర్ ఖేరీ నుంచి ఓ ప్రైవేట్ బస్సు శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ధాబా వద్ద ఆగింది. కొంత మంది తరువాయి 8లో

## హమాస్ ఎదురుదాడి



కాల్పుల విరమణ ప్రతిపాదనను, ప్రపంచ దేశాల విజ్ఞప్తిని పట్టించుకోకుండా గాజా స్ట్రిప్‌పై దాడులకు తెగబడుతున్న ఇజ్రాయెల్‌పై హమాస్ ఎదురుదాడికి దిగింది. ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్ దిశగా గాజా నుంచి రాకెట్ల వర్షం కురిపించినట్టు హమాస్ పేర్కొంది. టెల్ అవీవ్‌తోసహా మధ్య ఇజ్రాయెల్ అంతటా రాకెట్ సైరన్లు ఆదివారం వినిపించినట్టు స్థానికులు అంటున్నారు. సుమారు ఏడు నెలలుగా గాజాను దిగ్బంధనం చేసిన ఇజ్రాయెల్, అక్కడ మారణహోమం సృష్టిస్తున్నదని, అందుకే ప్రతీకార దాడులకు దిగామని హమాస్ ప్రకటించింది. గాజా స్ట్రిప్‌లోని పాలస్తీనా వైపు ప్రాంతాలను ఇజ్రాయెల్ స్వాధీనం చేసుకున్న తర్వాత, ఈజిప్టులోని రఫా క్రాసింగ్‌ను దాటి దక్షిణ ఇజ్రాయెల్ మీదుగా సహాక ట్రక్కులు ఆదివారం ఉదయం గాజాలోకి ప్రవేశించాయి. అయితే, ఆ ప్రాంతంలో కొనసాగుతున్న పోరాటం కారణంగా, గాజాలో సర్వస్వం కోల్పోయిన పాలస్తీనియన్లకు సహాయం అందుతుందా అన్నది అనుమానంగానే ఉంది. సహాయ బృంద సభ్యులు కూడా ఈ పోరులో మృతి చెందిన సంఘటనలు ఉన్న కారణంగా, ఎప్పుడు, ఏం జరుగుతుందోతెలియనిపరిస్థితినెలకొంది. ఐక్యరాజ్యసమితి అందిస్తున్న ఆహారం, మందులు వంటి మౌలికావసరాలు గాజా స్ట్రిప్‌లో బాధితులకు అందాల్సిన అవసరం ఉంది. అయితే, ఇజ్రాయెల్ ఈ ప్రయత్నాలకు అడ్డుపడుతుండగా, హమాస్ కూడా ఎదరుతిరుగుతున్నది. అందుకు నిదర్శనంగా ఆదివారం నాటి డ్రోన్ల దాడిని పేర్కోవాలి. ఇజ్రాయెల్ తన విధానాన్ని మార్చుకోకపోతే, ఈ దాడులను కొనసాగిస్తామని హమాస్ స్పష్టం చేసింది. ఏదిఏమైనా ఇజ్రాయెల్, హమాస్‌పోరులోసామాన్యులు సమిధలవుతున్నారన్నది నిజం. చర్చల ద్వారా సమస్య పరిష్కారానికి ప్రయత్నాలు లేకపోవడం దురదృష్టకరం.

## కీలక చర్చలు..



సియోల్‌లో ఆదివారం దక్షిణ కొరియా, జపాన్, చైనా నాయకులు పలు దఫా ల్లో సమావేశమై, కీలక చర్చలు జరిపారు. ఈ త్రైపాక్షిక సమావేశంలో పరస్పర సహకారంతోపాటు, ఉత్తర కొరియా అణు బెందిరింపులు వంటి ఇతరత్రా అంశాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. పిటిఐ కథనం ప్రకారం, దక్షిణ కొరియా అధ్యక్షుడు యున్ సుక్ యోల్, చైనా ప్రధానిలీ కియాంగ్, జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా ఆదివారం నాడు పరస్పరం ద్వైపాక్షిక చర్చలు జరిపారు, సహకారం, ఇతర అంశాలపై చర్చించారు. సోమవారం త్రైపాక్షిక సెషన్ జరగనుంది. ఈ మూడు దేశాల నేతలు ఈ విధంగా సమావేశం కావడం, నాలుగేళ్లలో ఇదే మొదటిసారి. కాగా, సోమవారం నాటి త్రిముఖ సమావేశానికి సంబంధించి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. అయితే, ఈ రైతవస అత్యున్నత స్థాయి చర్చలను పునఃప్రారంభించడం శుభసూచకమని, వీరు ఆసియా పొరుగు దేశాలు సంబంధాలను మెరుగుపరుచుకునే ఉద్దేశ్యంతో ఉన్నాయని ఈ భేటీ సూచిస్తునదని పరిశీలకులు అంటున్నారు. కొవిడ్ మహమ్మారి, ఇతర సంక్లిష్టమైన అంశాల్లో అభిప్రాయ భేదాల కారణంగా 2019 డిసెంబర్ నుంచి ఈ మూడు దేశాల నాయకుల సమావేశాలు నిలిచిపోయాయి. తిరిగి చర్చలు ప్రారంభంకాగా, ఆదివారం నాటి ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా, ఈ ఏడాది జూన్ రెండో వారంలో ఇరు దేశాల సీనియర్ దౌత్యవేత్తలు, రక్షణ అధికారులతో కూడిన బృందాల చర్చకు దక్షిణ కొరియా, చైనా దేశాలు అంగీకరించాయి. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని విస్తరిణ, సిబ్బంది మార్పిడి, పెట్టుబడులు, ఇతర సమస్యలపై నిద్రాణంలో ఉన్న సంస్థలను తిరిగి సక్రియం చేయడానికి వీలుగా చర్చలు పునఃప్రారంభించడానికి ఈ ఇద్దరు నేతలు అంగీకరించారు.

# గాజాలోని పాఠశాలపై డ్రోన్ దాడి

### పది మంది మృతి




గాజాపై దాడులను తక్షణమే విరమించాలని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలను ఇజ్రాయెల్ పట్టించుకోవడం లేదు. గాజా స్ట్రిప్‌లో తన దాడులను కొనసాగిస్తునే ఉంది. తాజాగా జరిపిన డ్రోన్ దాడిలో పిది మంది మృతి చెందారు. వారిలో ఎక్కువ మంది పిల్లలే ఉన్నారు. పదుల సంఖ్యలో గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించి చికిత్స జరిపిస్తున్నారు. హమాస్ ఉగ్రవాదుల ఏరివేత పేరుతో ఇజ్రాయెల్ ప్రారంభించిన మారణ హోమం కొనసాగుతునే ఉందనేది తెలిసిందే. గాజా స్ట్రిప్‌లో రఫాసహా పలు పట్టణాలు నగరాలపైన కూడా బాం బుల వర్షం కురిపిస్తున్నది. ఇప్పటికి కనీసం 39,000 మంది మృతి చెందారని పాలస్తీనా ప్రకటించింది. అంతర్జాతీయ యుద్ధ నియమాలకు విరుద్ధంగా, జనావాసాలు, పాఠశాలలు, ఆసుపత్రులను కూడా లక్ష్యంగా చేసుకుంది. దాడుల నేపథ్యంలో సర్వస్వం కోల్పోయిన కొన్ని కుటుంబాలు జబాలియా శివార్లలోని సఫ్లవాపీలోని అల్‌నజ్లా పాఠశాలలో తాత్కాలికంగా తలదాచుకున్నారు. కానీ, ఆ పాఠశాలపైన కూడా ఇజ్రాయెల్ దళాలు దాడులకు దిగాయి. కనీసం పది మంది మృతి చెందగా, శిథిలాల కింద మరికొందరు ఉండవచ్చన్న అనుమానం వ్యక్తమవుతున్నది. చాలాకాలంగా అంతర్జాతీయ సాయాన్ని కూడా ఇజ్రాయెల్ అడ్డుకోవడంతో, గాజాలో లక్షలాది మంది పాలస్తీనియన్ల జీవితాలు గందరగోళంలో పడ్డాయి. నిరాశ తప్ప వెలుగుదారి కనిపించడం లేదు. మానవతా సాయం కోసం అక్కడి ప్రజలు ఎదురు చూస్తున్నారు. అంతర్జాతీయ సమాజం కుల, మత, జాతి, ప్రాంతీయాది భేదాలులేకుండా సాయానికి ముందుకొచ్చినప్పటికీ, గాజాకు వచ్చే అన్ని మార్గాలను ఇజ్రాయెల్ దళాలు తమ ఆధీనంలోకి తీసుకోవడంతో, ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేకుండాపోతున్నాయి. తాజాగా ఈజిప్టు సహాయం కోసం సరిహద్దును తెరవడం గాజా ప్రజలకు కొంత ఊరటనిచ్చే వార్త. అయితే, ఆ సాయం చేతికి అందుతుందా లేక ఇజ్రాయెల్ మధ్యలోనే అడ్డుకుంటుందా అన్నది అనుమానమే. ఇంధనం, వైద్య సామాగ్రి, పరికరాల కొరత కారణంగా వైద్య సేవలు దాదాపుగా నిలిచిపోయాయని, దీనితో ప్రతి రోజూ ఎంతో మంది చిన్నారు ప్రాణాలు విడుస్తున్నారని రఫాలోని కువైట్ ఆసుపత్రి డైరెక్టర్‌ను ఉటంకిస్తూ సిఎన్ఎస్ ఒక వార్తా కథనాన్ని అందించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) బృందాలు సైతం గాజా ప్రాంతాలోకి రావడానికి జంకుతున్నారని సిఎన్ఎన్ పేర్కొంది. ఈ పరిస్థితులు ఇదే రీతిలో కొనసాగితే, పాలస్తీనియన్ల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని, అంతర్జాతీయ సమాజం తక్షణమే స్పందించి ఇజ్రాయెల్‌ను నిలువరించాలని కోరింది.



# సునాక్‌కు వలసల సెగ




బ్రిటిష్ ప్రధాన మంత్రి రిషి సునాక్ వలసల సెగను ఎదుర్కొంటున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు 78 మంది ఎంపిలు తమ పదవులకు రాజీనామా చేయడం, తిరిగి పోటీ చేయకూడదని నిర్ణయించుకోవడం ఆయనను తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నది. కన్జర్వేటివ్ పార్టీ నాయకుడిగా ఈ వలసలను ఏ విధంగా అడ్డుకోవాలో తెలియక, భారత సంతతికి చెందిన ఈ 44 ఏళ్ల నాయకుడు మల్లగుల్లాలు పడుతున్నారు. దీనికితోడు, ప్రతిపక్ష లేబర్ పార్టీ నుంచి ఎదురవుతున్న సవాళ్లు ఆయనను ఇరుకున పెడుతున్నాయి. జులై 4న సార్వత్రిక ఎన్నికలను ప్రకటించిన తర్వాత, సునాక్ మొదటి శనివారం తన సన్నిహతులు, సలహాదారులతో ఎక్కువ సమయాన్ని గడిపారు. భవిష్యత్ ప్రణాళికలపై వారు చర్చించినట్టు సమాచారం. ప్రచారం మొదలైన మొదటి వారంతంలోనే ఆయన ఈ విధంగా బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉండడం ఒక అసాధారణమైన పరిణామమని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడానికి విముఖత వ్యక్తం చేసిన వారి జాబితాలో కేబినెట్ మంత్రులు మైఖేల్ గోవ్, ఆండ్రియా లీడ్‌సమ్ వంటి ప్రముఖులు కూడా ఉన్నారు. కొత్త తరం నాయకులకు అవకాశం ఇవ్వడం కోసుమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు, రాజీనామా చేసిన 78 మందిలో అత్యధికులు చెప్తున్నప్పటికీ, సునాక్ తీసుకుంటున్న నిర్ణయాలు, ఆయన అనుసరిస్తున్న విధానాలను వీరు వ్యతిరేకిస్తున్నారన్న వాదన బలంగా ఉంది. గార్డియన్ పత్రిక కథనాన్ని అనుసరించి, సునాక్ ఉద్దేశపూర్వకంగానే వారంతపు సెలువు తీసుకొని, తన సన్నిహతులతో కలిసి సుదీర్ఘ చర్చల్లో నిమగ్నమయ్యారు. కాగా, సునాక్ వారంతపు అజ్ఞాతాన్ని ప్రతిపక్ష లేబర్ పార్టీ ఎంపి స్టెల్లా క్రీసీ సోషల్ మీడియాలో ప్రస్తావించారు. ప్రధాని తన పదవిని కోల్పోయే రోజు దగ్గరపడుతున్నదని ఆమె వ్యాఖ్యానించారు. లేబర్ పార్టీకే చెందిన కైర్ స్టార్మర్ కూడా సునాక్‌పై విమర్శనాస్త్రాలు ఉసంధిస్తున్నారు. ప్రచారంలో తీరికలేకుండా ఉన్న ఆయన గార్డియన్‌తో మాట్లాడుతూ, ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో భారీ మార్పులు తప్పవని వ్యాఖ్యానించారు. లేబర్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మొత్తం మీద అధికారాన్ని నిలబెట్టుకోవాలంటే కన్జర్వేటివ్‌కు, ఆ పార్టీ చీఫ్ సునాక్‌కు గట్టి సవాళ్లను ఎదుర్కోక తప్పదు.

## మద్దతు ధర కల్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. దేశంలోని పట్టభద్రులు, డిప్లమా చేసిన వారందరికీ ఈ హక్కు ఇవ్వబోతున్నాతమన్నారు. దేశంలోని పబ్లిక్ ప్రైవేటు సెక్టార్లలో సుమారు 30 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, ఆగస్టు 15 లోపు ఈ ఉద్యోగాలను ఇండియా కూటమి ప్రభుత్వం భర్తీ చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ యూనివర్సిటీలు, కళాశాలలు, పాఠశాలు, ఆసుపత్రుల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని అన్నారు. ఒక ఏడాది కాలంలోనే నిరుద్యోగులకు పక్కగా తొలి ఉద్యోగం లభిస్తుందని హామి ఇస్తున్నామన్నారు. కోట్లాది మంది నిరుద్యోగులకు ఏడాదికి లక్ష రూపాయల నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. నెలకు రూ .8500 వేస్తామని, ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలకు లభిస్తున్న రోజువారి కూలీలు రూ. 250 నుంచి రూ. 400 కు పెంచుతామని అలాగే ఆశ అంగన్ వాడీ మహిళల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వివరించారు. గత పది సంవత్సరాల కాలంలో మోదీ 25 మంది ( ఆదానీ, అంబానీ తదితర)కి సంబంధించి రూ. 16 లక్షల కోట్ల అప్పులు మాఫీ చేశారని భట్టి విక్రమార్క ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం 25 మందిని కుబేరులని చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాదిమంది దేశ ప్రజల్ని లక్షాధికారులని చేస్తుందని భరోసా ఇచ్చారు. బిజెపి నేతలు మోదీ, అమిత్ షా ఈ ఎన్నికల ఫలితాలపై ఇప్పటికే ఆందోళన చెందుతున్నారని, అభివృద్ధిని చూసి ఓటు వేయమని మోదీ అడగడం లేనే లేదన్నారు. ప్రధాని ప్రసంగాల్లో అభివృద్ధి విషయాలు కాకుండా అయోధ్య రామమందిరం పైనే మాట్లాడుతున్నారని, దీంతో ముస్లిం మైనారిటీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన క్రమంలో లోకసభ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు సానుకూలంగా వస్తేనని బిజెపి భయపడుతోందన్నారు. అందుకే కాంగ్రెస్ నేతల్ని టార్గెట్ చేసి మోదీ విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల్లో ఎస్సి, ఎస్‌టిలు ఎందరు ఉన్నారో బిజెపి నేతలు చెప్పడం లేదని, ఇండియా కూటమి అధికారంలోకి రాగానే రిజర్వేషన్ ప్రకారం పోస్టులు ఇస్తామని, అటు మహిళలకు 50 శాతం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తాం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

## తగ్గిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఓటర్ల సంఖ్య 7.2 కోట్లు పెరిగినప్పటికీ, పోలింగ్ మాత్రం తగ్గింది. దేశంలో అర్హత కలిగిన మొత్తం ఓటర్ల సంఖ్య 2019లో 89.6 కోట్లుకాగా, ఇప్పుడు 96.88 కోట్లు. ఓటింగ్ శాతం తగ్గడానికి అనేక కారణాలు ఉన్నాయన్నది బహిరంగ రహస్యం. బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడినా, విమర్శించినా దాడులు, కేసులు తప్పవన్న భావన సామాన్య ప్రజల్లో కూడా ఉంది. చాలా ప్రాంతాల్లో ఓటర్లను భయపెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో లక్షలాది మంది పేర్లు ఓటర్ల జాబితా నుంచి గల్లంతయ్యాయి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఇవిఎం) పనితీరుపై అనుమానాలు లేకపోలేదు. ఈ అంశాలపై ప్రతిపక్ష పార్టీలు చాలా కాలంగా చెప్తనే ఉన్నాయి. ఓటింగ్ శాతాన్ని వివిప్యాట్ ద్వారా ధ్రువీకరించాలని విపక్షాలు కోరుతున్నప్పటికీ, భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ) స్పందించలేదు. సుప్రీం కోర్టులో ఈ అంశంపై కేసు విచారణలో ఉంది. పోలింగ్ శాతం తక్కువగా ఉండడానికి , ఓటు హక్కుపై అధిక శాతం మంది నిరాసక్తత ప్రదర్శించడం కూడా ఒక కారణం. నిరక్షరాస్యత, పరిమితమైన అక్షరాస్యత ఎక్కువగా ఉన్న గ్రామీణ ప్రాంతాల కంటే, నగరాలు, పట్టణాల్లోనే ఓటు హక్కును వినియోగించుకోకపోవడం అనే గుణం ఎక్కువ. ప్రభుత్వాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు కలసికట్టుగా ఓటు ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తే పరిస్థితి కొంత మెరుగుపడవచ్చు. ఓటు అనేది విస్మరించకూడని ప్రత్యేక హక్కుగా ప్రజలు తెలుసుకోవాలి. ఈ హక్కును సాధించడానికి మన పూర్వీకులు ఎన్ని పోరాటాలు... ఎన్నెన్ని త్యాగాలు చేశారో తెలుసుకుంటే, ఓటు విలువ ఏమిటో తెలుస్తుంది. ప్రజాస్వామ్యం పరఢవిల్లాలంటే ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. సరైన వారిని ఎన్నుకుంటేనే దేశం ప్రగతి పథంలో నడుస్తుంది. చట్ట సభల్లో ప్రజల గొంతు వినిపిస్తుంది. ఈ అవగాహన లేకపోవడం ఒకవైపు... నిర్లక్ష్యం, బద్ధకం మరోవైపు పోలింగ్ శాతాన్ని తగ్గిస్తున్నాయి. ఈ వైకరి మారకుంటే ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది.

## తీవ్ర తుపానుగా రెమాల్

(మొదటి పేజీ తరువాయి)

ఖేపుపరా మధ్య బంగ్లాదేశ్‌ను ఆనుకుని ఉన్న పశ్చిమ బెంగాల్ తీరం వద్ద తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో 110120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. తుపాను నేపథ్యంలో ఏపి, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, త్రిపుర, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, అసోం, మేఘాలయ, అండమాన్ నికోబర్ దీవుల ప్రభుత్వా లను భారత వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. తుపాను ప్రభావంతో మంగళవారం వరకు ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఈశాన్యరాష్ట్రాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలుకురిసే అవకాశం ఉందని వెల్లడించింది. తెలంగాణ రాష్ట్రంపై తుపాను ప్రభావం లేకపోనప్పటికీ, రాజస్థాన్, విదర్భ, తెలంగాణ మీదుగా బంగాళాఖాతం వరకు విస్తరించిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగాఉండితగినజాగ్రత్తలు తీసుకోవా లని వాతావరణశాఖఅధికారులుసూచించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయన్నారు. ఇదేసమయంలోగంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతోఈదురుగాలులు వీస్తాయన్నారు.

### రాష్ట్రంలో విచిత్ర వాతావరణం

ఓవైపు ఎండ, మరోవైపు వర్షంతో రాష్ట్రంలో విచిత్ర వాతావరణం నెలకొంది. జిల్లాలో శనివారం నిప్పుల కొలిమిలా ఎండ కొట్టింది. రాష్ట్రంలో నిర్మల్, కుభీర్ మండల కేంద్రంలో అత్యధికంగా 45.6 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. నిర్మల్ గ్రామీణ జిల్లా ముజిగిలో 45.2, తానూరు మండల కేంద్రంలో 44.8 నమోదు కాగా, కడెం పెద్దూరులో 44.7, బాసరలో 44.3 డిగ్రీల ఎండ కొట్టింది. కామారెడ్డి జిల్లా వర్ని మండలం జాకోరాలో 44.8, ఆదిలాబాద్ జిల్లా బేల మండల కేంద్రంలో 44.7, జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్లో 44.9, మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం కొండాపూర్లో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

### పలు చోట్ల తేలికపాటి వర్షాలు..

ఈ నెల 24 నుంచి 25 ఉదయం వరకు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో 4.8 సెం.మీ, మహబూబ్‌నగర్ జిల్లా చిన్న చింతకుంట మండల కేంద్రంలో 4.6, నాగర్కర్నూల్ జిల్లా బల్మూరు మండలం కొండనాగులలో 2 సెంటీ మీటర్ల వర్షం పడింది. వనపర్తి, నారాయణపేట, సిద్దిపేట, కుమురం భీం ఆసిఫాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో పలు చోట్ల తేలికపాటి వర్షాలు కురిశాయి. మరోవైపు రాష్ట్రంలో రాగల మూడు రోజులు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఈ ఆదివారం నుంచి పగటి పూట ఉష్ణోగ్రతలు క్రమేపి రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా నమోదవుతాయని చెప్పారు. కింది స్థాయి గాలులు పడమర, వాయువ్య దిశల నుంచి వీస్తున్నాయన్నారు. నైరుతి రుతుపవనాలు నైరుతి, ఈశాన్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించాయన్నారు. కొన్నిచోట్ల తేలికపాటి జల్లులు కురిసే సూచనలు ఉన్నాయన్నారు.

## రైతుల మాటేంటి?

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని అన్నారు. సిమ్లా (ఎస్‌సి) పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి వినోద్ సుల్తాన్‌పురికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం చేస్తున్న రాహుల్, ఈ కొండ రాష్ట్రానికి సాయం చేయని మోదీ, ఇక్కడ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కూల్చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గత ఏడాది రాష్ట్రంలో సంభవించిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదల కారణంగా రైతులు భారీగా నష్టపోయారని పేర్కొన్నారు. వారిని ఆదుకోవడానికి 9,000 కోట్ల రూపాయలు ఇవ్వలేకపోయిన మోదీ సర్కారు, కార్పొరేట్ పెద్దలకు లక్షల కోట్ల రూపాయలు ఉదారంగా ఇచ్చేస్తున్నారని ధ్వజమెత్తారు. హిమాచల్ ప్రదేశ్‌కు కేంద్రం ఇచ్చిన వరద సాయాన్ని సక్రమంగా పంపిణీ చేయలేదని, ఎన్నో అవకతవకలు జరిగాయని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను రాహుల్ తప్పుపట్టారు. రైతులకు ఏం సాయం చేశారో చెప్పాలని నిలదీశారు. యాపిల్ ధరలను నియంత్రించేందుకు మోదీ ఒక వ్యక్తికే అన్ని రకాల నిల్వ సౌకర్యాలను అప్పగించారంటూ, కోల్డ్ స్టోరేజీల కాంట్రాక్టును ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతం అదానీకి కట్టబెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. మోదీ ప్రమాణ స్వీకారం చేసినప్పుడల్లా అదనీ యాజమాన్యంలోని కంపెనీల షేర్లు పెరుగుతాయని అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో కేవలం కొద్ది మంది కలలు మాత్రమే నెరవేరాయని, దేశ ప్రజలు మౌన ప్రేక్షకులుగా మిగిలిపోయారని రాహుల్ అన్నారు. 'కొన్ని పనులు చేయడానికే దేవుడు నన్ను సృష్టించాడు' అని మోదీ చేసిన వ్యాఖ్యలపైన కూడా రాహుల్ స్పందించారు. 'బహుశా అదానీకి సాయం చేయాలని దేవుడు కొరుకొని ఉండవచ్చు' అంటూ ఎద్దేవా చేశారు. తనను తాను గొప్పగా అభివర్ణించుకునే వ్యాధి లేదా గుణం ఉదయం లేదా సాయంత్రం వస్తుందా లేక రోజంతా ఉంటుందా? అని మోదీపై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కేంద్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే, కనీస మద్దతు ధర, వ్యవసాయ రుణాల మాఫీ వంటి చర్యలు చేపడతామని అన్నారు. పేద కుటుంబాలను దారిద్ర్య రేఖ ఎగువకు తీసుకువచ్చే వరకూ ప్రతి కుటుంబానికీ ఏటా లక్ష రూపాయలు అందచేస్తామని తెలిపారు. దేశంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, ప్రస్తుతం ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేస్తామని రాహుల్ చెప్పారు. బిజెపి నాయకులు రాజ్యాంగంపై దాడి చేస్తుంటే, తాము రాజ్యాంగ రక్షణ కోసం ప్రయత్నిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువతకు 'పెహ్లీ నౌకరీ.. పక్కీ అధికార్' (మొదటి ఉద్యోగం.. స్పష్టమైన అధికారం) కార్యక్రమం కింద ఉద్యోగాలు ఇస్తామన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బిజెపి కుట్ర పన్నుతున్నదని రాహుల్ ఆరోపించారు. ప్రజలకు, అమ్ముడిపోయిన నాయకులకు మధ్య జరుగుతున్న పోరుగా హిమాచల్ ప్రదేశ్‌లోని ఎన్నికలను ఆయన అభివర్ణించారు. అవకాశవాద నాయకులను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఈదురుగాలులు బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

తాడూరు శివారులో సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది.ఈ క్రమంలో వ్యవసాయ పొలంలో నిర్మాణంలో ఉన్న రేకుల షెడ్డు కిందకు అక్కడే పని చేస్తున్న తొమ్మిది మంది వెళ్లారు. గాలి బలంగా వీయడంతో షెడ్డుపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి. ఒక్కసారిగా నిర్మాణంలో ఉన్న గోడ కూలిపోయింది. దీంతో గోడ పక్కనే ఉన్న యజమాని మల్లేశ్, అతని పదేళ్ల కుమార్తె సహా అక్కడ పని చేసే మరో ఇద్దరు కూలీలు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో నలుగురికి గాయాలు కాగా, ఒకరు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు తెలకపల్లి మండలం కేంద్రంలో లింగాల రోడ్డులో పిడుగుపాటుకు గురై 13 ఏళ్ల బాలుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరోవైపు బిజినెపల్లి మండలం నందివడ్డేమాన్ గ్రామంలో కూడా పిడుగుపాటుకు మరో వ్యక్తి చనిపోయారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మంతటి చౌరస్తాలో కారులో కూర్చున్న వేణుగోపాల్‌పై పక్కనే ఉన్న రేకుల షెడ్డు కూలి ఆయన అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.

**మేడ్చల్‌లో చెట్టుకూలి ఇద్దరు మృతి**

మరోవైపు మేడ్చల్ జిల్లా కీసర మండలంలో గాలి దుమారంతో కూడిన వర్షాల కారణంగా రోడ్డు పక్కన ఉన్న చెట్లు విరిగిపోయాయి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. తిమ్మాయిపల్లి గ్రామ సమీపంలోని కీసర నుంచి షామీర్ పేట వైపు వెళ్లే రోడ్డు పక్కన ఇద్దరు ద్విచక్రవాహనంపై వెళుతున్నారు. వారిపై చెట్టు పడింది. దీంతో వారిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే ఆ వ్యక్తిని ఇసీఐఎల్‌లోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. వారిద్దరూ యాదాద్రి జిల్లా బొమ్మల రామారం మండలానికి చెందిన నాగిరెడ్డి రామ్‌రెడ్డి, ధనుంజయగా గుర్తించారు.

## అత్యంత దుర్మార్గం

(మొదటి పేజీ తరువాయి)

దాడులకు తెగబడడం దారుణమన్నారు. ఈ దాడులతో పాలస్తీనాలో భయాంకరంగా విధ్వంసం సృష్టిస్తున్నారని, తద్వారా 30 లక్షల మందికి పైగా ఆకలి ఆలమటిస్తున్నారని, గాయాల పాలైన వారు కనీసం వైద్యనికి నోచుకునే పరిస్థితి లేదని, వందలాంది మంది మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలు భయానక పరిస్థితుల్లో బిక్కు బిక్కుమంటూ జీవనం వెల్లదిస్తున్నారన్నారు. ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ దాడులను ఆపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఆదాడులను ఆపాడంతో పాటు, శాంతిని నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా తమ వంతు ప్రయత్నం చేయాలన్నారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఏ మతమైనా మానవళి కలిసి మెలిసి మానవత్వంతో జీవించాలని చెబుతుందన్నారు. కొన్ని స్వార్థపర శక్తులు ప్రపంచాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవాలని దురుద్దేశంతో దాడులకు తెగపడుతున్నారని దుయ్యబట్టారు.

కాంగ్రెస్ నాయకులు ఉస్మాన్ అలీ హాజరి, అవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎ.అబ్బాస్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత దుర్మార్గమైన దేశం ఇజ్రాయిల్ అని, నాడు ఆశ్రయం కల్పించిన పాలస్తీనాను హస్తగతం చేసుకునేందుకు దాడులకు తెగబడడం అత్యంత దారుణమని మండిపడ్డారు.

ఖైరుద్దీన్ సూఫీ మాట్లాడుతూ కేవలం సిపిఐ మాత్రమే పాలస్తీనా ప్రజలకు అండగా నిలుస్తుందని, అక్కడ జరుగుతున్న దారుణ మారణ హోమాన్ని నిరసిస్తూ పలు నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కనీసం సంఘీబావం కూడా ప్రకటించలేదని విమర్శించారు.

## మొన్న పిన్నెల్లి.. నిన్న జగ్‌దేవ్

**భువనేశ్వర్ (ఒడిశా):** పోలింగ్ బూత్‌లలోకి చొరబడడం, హడావుడి చేయడం రాజకీయ నాయకులకు కొత్తకాదు.అయితే,ఇవిఎంలు ధ్వసం చేయడం, అధికారులపై దాడులకు దిగడం మాత్రం చాలా అరుదు. ఆంధ్రప్రదేశ్ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఓ పోలింగ్ బూత్‌లో ఇవిఎంను నెలకేసి కొట్టిన ఘనను చూసి స్ఫూర్తిని పొందాడో లేక సహజ గుణమో తెలియదుగానీ, ప్రస్తుతం ఒడిశా అసెంబ్లీకి ఖుర్దా నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా బరిలోకి దిగిన చిలికా సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రశాంత్ జగ్‌దేశ్ కూడా అదే తరహాలో ఇవిఎంను ధ్వంసం చేశాడు. పోలింగ్ అధికారులపై దాడి చేశాడు. ఆపై, తనను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారంటూ ధర్నాకు దిగాడు. మాచర్ల నియోజకవర్గం, పాల్వాయి గేట్ పోలింగ్ బూత్‌లో పిన్నెల్లి నానా హడావుడి చేసిన విషయం తెలిసిందే. ఇవిఎంను ధ్వంసం చేసి, పరారైన విషయం తెలిసిందే. జూన్ ఐదో తేదీ వరకూ అతనిపై చర్యలు తీసుకోవద్దంటూ ఎపి హైకోర్టు ఆదేశాలు జారీచేయడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన మరవక ముందే జగ్‌దేవ్ ఉదంతం చోటు చేసుకుంది. బూత్ అధికారులతో వాగ్వాదానికి దిగిన అతను, ఆగ్రహంతో ఇవిఎంను నెలకు బలంగా కొట్టాడు. అతనిపై కేసు పెట్టిన పోలీసులు దర్యాప్తు మొదలు పెట్టారు.

## రోజుకో సమస్య

(మొదటి పేజీ తరువాయి)

కుంగుబాటుకు గురవ్వడంతో అనేక సమస్యలేర్పడుతున్నాయి. దీంతో బ్యారేజీ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. నిపుణుల సూచనల మేరకు నిర్వహిస్తున్న పనుల్లో భాగంగా గేట్లను ఎత్తే క్రమంలో ఏడవ బ్లాకులోని 16వ గేటు మోరాయించడంతో ఇబ్బందులేర్పడ్డాయి. రోజు రోజుకు పిల్లర్లు మరింత కుంగుబాటుకు గురై బొరియలు ఏర్పడడంతో సిమెంటు బస్తాల్లో ఇసుక నింపి బొరియలను పూడ్చారు. ఏడవ బ్లాకులో గల 17, 18, 19, 20, 21 గేట్లను పూర్తిగా తొలగించాలని ఎన్‌డిఎస్‌ఎ నిపుణుల కమిటీ సూచనల మేరకు వెల్డింగ్ ద్వారా గేట్లను తొలగిస్తున్నారు. గేట్ల దిగువ భాగానా సిసి బ్లాకుల పనులు నిర్వహిస్తూ 7వ బ్లాకులో నీటి ప్రవాహం రాకుండా కాఫర్ డ్యాం నిర్మించి నీటి ప్రవాహాన్ని మళ్లిస్తున్నారు. బ్యారేజీ వద్ద షీట్స్ ఫైల్‌కు సంబంధించి పనులు చకచకా కొనసాగిస్తున్నారు. బొరియలు ఎంత మేరకు ఏర్పడ్డాయో తెలుసుకోవడానికి బోర్‌వెల్ ద్వారా పరిశీలిస్తున్నారు.జియో ఫిజికల్, జియో టెక్నికల్ పరిక్షలఅనంతరంపూర్తిమరమ్మతులు చేపట్టాలని అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. మొదటి దశ కన్నెపల్లి పంప్‌హౌజ్ ద్వారా నీటిని ఎత్తి పోయాల్సి ఉంది. మేడిగడ్డ బ్యారేజీలో నీటిని నిల్వ చేసే అవకాశం లేనందున ఎన్‌డిఆర్ఎస్‌ఎ నిపుణుల కమిటీ సూచనల మేరకు నీటిని ఎత్తి పోయడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా జియో ట్యూబులను ఏర్పాటు చేస్తున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వంపై విష ప్రచారం

బిఆర్ఎస్, బిజెపిపై
మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఫైర్
బిజెపి శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి
అవగాహన రాహిత్యంతో
మాట్లాడుతున్నారని విమర్శ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిఆర్ఎస్, బిజెపి కలిసి రాష్ట్ర ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని నీటిపారుదుల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. బిజెపి శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని, కేంద్రం మంత్రి కిషన్ రెడ్డిని ఓవర్ చేయాలని, బిజెపిలో ఓవర్ స్పీడ్‌గా పోవాలని అనుకుంటున్నారని చెప్పారు. మహేశ్వర్ రెడ్డి ఢిల్లీకి డబ్బులను పంపించి, ఫ్లోర్ లీడర్ పదవి తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంఎల్‌సిలు జీవన్‌రెడ్డి,మహేష్ కుమార్ గౌడ్, ఎంఎల్‌ఎలు లక్ష్మ ణ్ కుమార్, సంజీవ రెడ్డి , మీడియా కమిటీ ఛైర్మన్ రాంమోహన్ రెడ్డితో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. బయట ధాన్యం గురించి మాట్లాడి లోపల భూముల విషయం మాట్లాడే సంస్కారం తమది కాదన్నారు. మిల్లర్ల దగ్గర డబ్బులు తీసుకోవడం కాదు కదా, కనీసం వాళ్లని తాను కలవలేదని ఉత్తమ్ స్పష్టం చేశారు. తనలాంటి నిజాయితీ పరుడిపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సరైంది కాదన్నారు. సన్నబియ్యం ఒక్క గింజ కూడా కొనలేదని, .రూ. 42 రూపాయలకు కిలో సన్న బియ్యం అమ్మితే ప్రభుత్వం వెంటనే కొంటుందని సూచించారు. కెటిఆర్,మహేశ్వరరెడ్డి తెలిసి తెలియకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బాధ్యత రాహిత్యమైన ఆరోపణలు చేస్తే ఊరుకోబోనని హెచ్చరించారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో నయ పైసా నిజం లేదన్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం సివిల్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ రూ.58వేల కోట్లు అప్పులు చేసిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వం కంటే తామే ముందు గా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించామని, తడిసిన ధా న్యాన్ని ఎంఎస్‌పి ధరకు కొనుగోలు చేయాలని విప్లవాత్మ క నిర్ణయం తీసుకున్నామని ఉత్తమ్ తెలిపారు. డిఫాల్టర్ రైస్ మిల్లర్ల కోసమే బిఆర్ఎస్,బిజెపి మాట్లాడుతోందన్నారు.మిల్లర్లపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని వి మర్శిస్తున్న నేతలే, మిలర్లను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. మిల్లర్లలో తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

**మార్పునకు అడ్డొస్తే సహించం: మంత్రి శ్రీధర్‌బాబు**

బిఆర్ఎస్, బిజెపి రెండూ కలిసినా ఎంపి సీట్లు రావడం లేదనే అక్కసుతోనే రాష్ట్ర ప్రభుత్వంపైన అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్‌బాబు విమర్శించారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో కంటే తమ ప్రభుత్వం అభివృద్ధిలో మార్పు తీసుకొస్తుందని,మార్పునకు అడ్డు వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇలాగే అబద్దాలను ప్రచారం చేస్తే బిఆర్ఎస్ కనుమరుగు అవుతుందన్నారు. 'మీలో' కూడా మార్పు తెచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. ప్రభుత్వానిక మరక పెట్టాలనిచూస్తున్న వారిని చూస్తూ సహించబోమిన, ఆ మరకలనుతొలగిస్తామని హెచ్చరించారు. విద్యుత్‌సరఫరా కోసం కష్టపడుతున్న విద్యుత్ శాఖ సిబ్బంది మనస్థైర్యాన్ని దెబ్బతియాలని ప్రయత్నించడం మంచిది కాదని ఆయన బిఆర్ఎస్ నేతలకు సూచించారు. తమ ప్రభుత్వం అత్యంత ప్రజాస్వామికంగా ఉన్నదని, ప్రజలకు మేలు చేసే విషయంలో సలహాలు ఇవ్వాలని బిఆర్ఎస్ నేతలకు సూచించారు. ప్రజలకు అమలు చేస్తున్న పథకాలను కెసిఆర్,కెటిఆర్,హరీష్ పక్కతోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. గత సంవత్సరం ఎంజిఎం ఆస్పత్రిలో 121 సార్లు కరెంట్ బ్రేక్ డౌన్ అయిందని, ఒక ఎలుకలు పేషంట్ చర్మాన్ని తిన్నదని గుర్తు చేశారు. ప్రతిపక్షాల విమర్శలకు ప్రభుత్వ పనితీరే సమాధానం చెబుతుందన్నారు. ప్రధానమంత్రి కార్యాలయం నుండి తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలను బెదిరించి, వారి వారి రాష్ట్రాలకు తరలించినంత మాత్రా న వెనుకడుగు వేయబోమని, మరిన్ని పరిశ్రమలను తీసుకొస్తామని, పెట్టుబడులను, ఉపాధి అవకాశాలను గత ప్రభుత్వం కంటే ముదు రెట్లు పెంచుతామని శ్రీధర్‌బాబు తెలిపారు.

**ఎక్కువ మాట్లాడితే పెద్ద లీడర్ కారు..వాస్తవాలు మాట్లాడాలి: జీవన్ రెడ్డి**

జీవన్ రెడ్డి మాట్లాడుతూ మహేశ్వర రెడ్డి బిజెపిలో చేరగానే కేంద్రంలోని బిజెపి తప్పులు ఒప్పులుగా మారాయా అని ప్రశ్నించారు. లీడర్ కావాలని కోరికతో నిజాలను దాస్తావా అని మహేశ్వర రెడ్డిని ప్రశ్నించారు. ఎక్కువ మాట్లాడితే పెద్ద లీడర్ కాబోరని, వాస్తవాలు మాట్లాడితే పెద్ద లీడర్ అవుతారని హితువుపలికారు. సివిల్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ ఇంత అప్పుల్లో కూరుకుపోయేందుకు కేంద్రం కారణం కాదా అని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో సుమారు ధాన్యం ధర రూ.1700 మాత్రమే అని, ఇప్పుడు రూ. 2022 అని వివరించారు.

## 'జయ జయహే గీతం' రికార్డింగ్ పూర్తి

జూన్2న కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ
చేతుల మీదుగా ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ హైదరాబాద్** :''జయ జయహే తెలంగాణ గేయం''ను జూన్2న కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ చేతుల మీదగా ఆవిష్కరించనున్నారు. దీనికి సంబంధించిన ప్రక్రియను పూర్తి చేశారు. 'జయ జయహే ' గీతానికి తుది రూపం ఇవ్వనున్నారు. జయ జయహే గీతం రికార్డింగ్ పూర్తయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి హైదరాబాద్, రాయదుర్గంలోని కీరవాణి స్టూడియోకు ఆదివారం వెళ్లారు. ఆయనతో పాటు గేయ రచయిత అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, సిఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, సిఎం సిపిఆర్‌వో బోరెడ్డి అయోధ్యరెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా జయజయహే గీతానికి సంబంధించిన మార్పులు చేర్పులపై సిఎం రేవంత్‌రెడ్డి సమాలోచనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కేవలం మరో వారంరోజులు గడువు మాత్రమే ఉండడంతో వీలైనంత త్వరగా తుదిరూపు ఇవ్వనున్నారు. 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గేయంగా సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు అంకితం చేయనున్నారు. ప్రముఖ సంగీత దర్శకులు కీరవాణి స్వర కల్పనలో ఈ గేయాన్ని తిర్చి దిద్దుతున్నారు. సిఎం రేవంత్ అదేశాల మేరకు ఈ గేయాన్ని అధికారిక కార్యక్రమాల్లో వాడేందుకు నాలుగు చరణాలతో 90 సెకన్ల నిడివితో ఒక వెర్షన్, 14 చరణాలతో 6 నిమిషాల నిడివితో మరో వెర్షన్‌లో సంగీత దర్శకులు కీరవాణి సిద్ధం చేశారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నందమూరి బాలకృష్ణ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రముఖ సినీ నటులు నందమూ రి బాలకృష్ణ ముఖ్యమంత్రి ఎ.రే వంత్‌రెడ్డిని కలిశారు. హైదరాబాద్‌లోని సిఎంరేవంత్ నివాసం లో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసిన బాలకృష్ణ సిఎం తో దాదాపు గంటపాటు సమావేశమైయ్యారు. ఈ బేటీలో ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుత రాజకీయాల గురించి చర్చించుకున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు, ఎన్నికల ఫలితాల గురించి బాలకృష్ణను రేవంత్ అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. అదే విధంగా తెలంగాణ రాజకీయాలతో పాటు సినిమా విషయాలను సైతం ఇద్దరు చర్చించినట్లు సమాచారం.

## శ్రీ చైతన్య కళాశాలను సీజ్ చేయాలి

ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితిడిమాండ్




**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఇంటర్ బోర్డ్ అఫిలియేషన్ పొందకుండా అక్రమంగా, అనధికారికంగా కొనసాగుతున్న కొండాపూర్, మాదాపూర్‌లోని శ్రీ చైతన్య కళాశాలను సీజ్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఎ ఐ వై ఎఫ్ రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శ్రీచైతన్య కళాశాలలో ముందస్తు అడ్మిషన్లు తీసుకుని, తరగతులు నిర్వహిస్తున్న యాజమాన్యం పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తెలిపింది. నిబంధనలకు విరుద్ధంగా జూన్ నెలలో ప్రారంభం కావాల్సిన క్లాస్‌లు మే లోనే యధేచ్చగా నిర్వహిస్తూ, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్న శ్రీ చైతన్య కళాశాలను సీజ్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని,యాజమాన్యం పై క్రిమినల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో కొండాపూర్ లోని శ్రీ చైతన్య కళాశాల వద్ద తరగతులను బహిష్కరించి ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,ఎ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ శ్రీచైతన్య జూనియర్ కళాశాలలు ఇంటర్ బోర్డ్ నిబంధనలు ఉల్లంఘిస్తూ అనధికారికంగా తరగతులను నిర్వహిస్తోందని విమర్శించారు. శ్రీచైతన్య కళాశాల కేవలం మార్కులు, రాంక్యుల పేరుతో విద్యార్థులను ఆట వస్తువులుగా మార్చి, మానసిక పునరుత్తేజానికి అవకాశం ఇవ్వకుండా ప్రశాంతతను దూరం చేస్తున్నదని ధ్వజమెత్తారు. విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలను ఫీజుల రూపంలో వసూలు చేస్తూ, విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కూడా కల్పించడం లేదని ఆరోపించారు. ఈ కళాశాలలో పూర్తి స్థాయి నీటి సౌకర్యం లేక విద్యార్థులు రెండు రోజులకొకసారి స్నానం చేస్తున్నప్పటికీ యాజమాన్యానికి విద్యార్థుల ఆరోగ్యం పట్ల బాధ్యత లేదన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు, ఆయా కళాశాలల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారనే అనుమానాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు. ఇంటర్ బోర్డ్ గుర్తింపు లేకుండా కొనసాగుతున్న జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్, అనీల్,విజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో గుట్కాలు బంద్

ఆదేశాలు జారీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు




**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రజల ప్రాణాలకు హాని కలిగించే పొగాకు గుట్కాలను నిషేధిస్తూ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లపై చేసిన వరుస దాడుల్లో కుళ్లిపోయిన ఆహార పదార్థాలు వెలుగు చూశాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా దాడులు చేసేందుకు ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. అలాగే గుట్కా, పాన్‌మసాలలపై కూడా ప్రజలకు హాని కలిగిస్తున్నాయనే ఉద్దేశ్యం తో క్రమవిక్రయాలపై కూడా ఏడాది పాటు నిషేధం ఉంటుందని అధికారు లు తెలిపారు. నికోటిన్, పొగాకుతో తయారయ్యే గుట్కా, పాన్‌మసాలా త యారీ, అమ్మకంపై నిషేధం ఉంటుందన్నారు. గుట్కా తయారీ, అమ్మకంపై ఏమైనా సమాచారం ఉంటే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని వారు కోరారు.ఈ నిషేధాజ్ఞలు24మే 2025వరకుఅమలులో ఉంటాయన్నారు.

## రెచ్చగొట్టే రాజకీయాలు ఇంకెంత కాలం

- మోదీ, బిజెపి పతనం ప్రారంభం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




**ప్రజాపక్షం/హైదరాబాద్:** మోదీ, బిజెపి పతనం ప్రారంభమైందని, హిందు, ముస్లింలను రెచ్చగొట్టే రాజకీయాలు ఇంకా ఎంతకాలం చేస్తారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు నిలదీశారు. హైదరాబాద్ లోని మగ్ధూం భవన్‌లో ఆదివారం జరిగిన సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గం, కౌన్సిల్ సమావేశానికి కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. బిజెపికి వ్యతిరేక పవనాలు మొదలయ్యాయని, బిజెపి పతనం ఖాయమన్నారు. మతమే రాజకీయ ఎజెండాగా మార్చుకుని, హిందూ, ముస్లింల మధ్య రెచ్చగొట్టే రాజకీయ ప్రకటనలతో బిజెపి ఇంకేంత కాలం రాజకీయాలు చేస్తుందని కూనంనేని సాంబశివ రావు ప్రశ్నించారు. పదేళ్ల బిజెపి పాలనలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలేదని, పన్నులను వసూలు చేయడం తప్ప, చేసింది ఏమీ లేదని కూనంనేని విమర్శించారు. ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటైనా అమలు చేశారా అని నిలదీశారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, గిరిజన, మైనార్టీ యూనివర్సిటీలు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీలు ఏమయ్యాయి ప్రశ్నించారు. నల్ల కుబేరుల జాబితాను విడుదల చేసి, నల్లధనాన్ని దేశానికి తీసుకొస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయన్నారు. బిజెపి పదేళ్ల పాలనలో ప్రజలకు ఏమీ చేయలేదని, అందుకే ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో ద్వేషాన్ని రెచ్చగొట్టి, హిందువుల ఓట్లను కొల్లగొట్టడానికి మాయాల పకీరులాగా వ్యవహారిస్తున్నారని దుయ్యబట్టారు. లోక్‌సభ ఎన్నికలలో బిజెపి,ఎన్‌డిఎ కూటమిని ఓడించేందుకు వామపక్ష పార్టీలు పనిచేశాయన్నారు. ఈ సారి నరేంద్ర మోదీ ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమని కూనంనేని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ముత్యాల యాదిరెడ్డిపై మీద ఓ యాదయ్య,కె రామస్వామి,టి రామకృష్ణ, సామిడి శేఖర్ రెడ్డి , పబ్బతి లక్ష్మ ణ్ ,నీలమ్మ, ప్రభు లింగం తదితరులు పాల్గొన్నారు.

## వేతన సవరణ అలవెన్స్‌లు ఈ నెల వేతనంతో ఇవ్వాలి



టిఎస్ ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలి
టిఎస్ ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణ కాంత్‌ను కోరిన
టిఎస్ ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన
కార్యదర్శి ఎస్.బాబు, ఈ. వెంకన్న

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** టిఎస్ ఆర్‌టిసి కార్మికులు 2017 వేతన సవరణకు సంబంధించిన అలవెన్స్‌లను పెంచి, ఈ నెల వేతనంతో ఇవ్వాలని టిఎస్ ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్(టిఎస్ ఆర్‌టిసి ఇయు) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎస్.బాబు, ఈ. వెంకన్న కోరారు. ఈ మేరకు టిఎస్ ఆర్‌టిసి పరిపాలన విభాగం ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కృష్ణ కాంత్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. టిఎస్ ఆర్‌టిసి పరిపాలన విభాగం ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కృష్ణ కాంత్ తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారని అనంతరం తెలిపారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ఎం.డి. దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీనిచ్చారని బాబు, వెంకన్న చెప్పారు. శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి, అపాయింటెండ్ డేట్‌ను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2013 ఆర్‌పిఎస్ బాండ్ డబ్బులను, మిగిలిన ఉద్యోగులకు వెంటనే చెల్లించాలన్నారు. వివిధ కారణాలతో అన్యాయంగా సస్పెండ్ అయిన, రిమూవ్ అయిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ అలీ, అదనపు ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు, రాఘవులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణమ్మ, రాష్ట్ర కార్యదర్శులు జ్యోతి, రామ్ రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన అంతర్జాతీయ స్మగ్లింగ్ ముఠా

రెండు కోట్ల విలువైన సెల్‌ఫోన్ల పట్టివేత
ఇక్కడ దొంగతనం-విదేశాలకు స్మగ్లింగ్
31 మంది అరెస్టు




**ప్రజాపక్షం/హైదరాబాద్:**హైదరాబాద్ కేంద్రం గా పనిచేస్తున్న అంతర్జాతీయ సెల్‌ఫోన్ స్మగ్లింగ్ ముఠా గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఇక్కడ దొంగతనం చేసిన సెల్‌ఫోన్‌లను విదేశాలకు ఈ ముఠా స్మగ్లింగ్‌చేసి సొమ్ము చేసుకుంటుంది. ఈ ముఠాకు చెందిన 31 మంది నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి రెండు కోట్ల విలువైన 713 ఖరీదైన సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆదివారం టాస్క్‌ఫోర్స్ డిసిపి ఎస్.రష్మీపెరుమల మీడియాకు వెల్లడించారు.హైదరాబాద్ పాతబస్తీకి చెందిన 15 మంది యువకులు పాత నేరస్తులు. గతంలో వీరిపై పదుల సంఖ్యలో దొంగతనాల కేసులు కూడా ఉన్నాయి. గత రెండేళ్ల నుంచి వీరంతా హైదరాబాద్‌లోని పలు రద్దీ ప్రాంతాలలో ఖరీదైన సెల్‌ఫోన్ లను తస్కరిస్తున్నారు. ఇలా వీరు ఫలక్‌నుమా, అఫ్జల్‌గంజ్, వనస్థలిపురం, ఆధిబట్ల, గుడిమల్కాపూర్, బేగంపేట్, జూబ్లీహిల్స్, పంజగుట్ట, ఆసీఫ్‌నగర్, హుమాయున్‌నగర్, గచ్చిబౌలి, సైదాబాద్, లంగర్ హౌజ్, ఛాదర్‌ఘాట్, అంబర్‌పేట, సంతోష్‌నగర్, ఆజిఐ ఎయిర్‌పోర్టు పోలీసు స్టేషన్‌ల పరిధిలో వీరు సెల్‌ఫోన్ల దొంగతనాలకు పాల్పడ్డారు.వీరు దొంగిలించిన ఫోన్‌లను నగరంలోని 11 సెల్‌ఫోన్‌ల అమ్మకం, రిపేరింగ్ షాప్‌ల యజమానులకు విక్రయించారు. ఇలా వచ్చిన సెల్‌ఫోన్‌లను దుకాణ యజమానులు మొబైల్ ఫోన్ల టెక్నిషియన్స్ రహీమ్, అక్బర్‌ఖాన్, నిజాముద్దీన్, సాధిక్‌ల సహకారంతో సెల్‌ఫోన్‌ల ఐఎంఇఐ నెంబర్లను మార్చిన తరువాత వాటిని సుడాన్ దేశానికి చెందిన మూసా హసన్ (26)కు విక్రయించేవారు. ఇతను వీటిని ఆయా దేశాలకు స్మగ్లింగ్ చేసి విక్రయించేవాడు.ఒక హత్య కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసులకు అన్యూహ్యంగా సెల్‌ఫోన్ దొంగలు చిక్కారు. వీరిని విచారించగా దొంగ ఫోన్‌లను ఖరీ దు చేసే వారిని, ఐఎంఇఐ నెంబర్లను మార్చే టెక్నిషియన్లతో పాటు విదేశాలకు చెందిన నిందితుడిని గుర్తించారు.టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి ఎ.శ్రీనివాస్‌రావు నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్లు షేక్ జాకీర్ హుస్సేన్, డి.వెంకట్‌రెడ్డి, ఎ.నాగార్జునలు సుమారు వారు రోజుల పాటు శ్రమించి ఈ ముఠాకు చెందిన 31మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రెండు కోట్ల విలువైన 713ఆపిల్, ఐ ఫోన్, సామ్‌సంగ్, వివో, రెడ్మి, రియల్‌మి, వన్‌ప్లెస్, ఒప్పో, పోకో కంపెనీలకు చెందిన సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. తస్కరించిన సెల్‌ఫోన్‌లను దుకాణ యజమానులు ఎవరు ఖరీదు చేయకూడదని డిసిపి సూచించారు.

## మోదీకి గెలుపు ఆశలు సన్నగిల్లాయి

**ఇండియా కూటమి విజయం తథ్యం: అఖిలేశ్**

**బల్లియా:** కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాదని గ్రహించిన ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మవిశ్వాసం కోల్పోయి తన ప్రసంగాల్లో తడబాటుకు గురవుతున్నారని సమాజ్‌వాదీ పార్టీ అధినేత, యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ అన్నారు. సేలంపూర్ నుంచి పోటీచేస్తున్న పార్టీ అభ్యర్థి రామ్ శంకర్ విద్యార్థి గెలుపును కాంక్షిస్తూ బల్లియాలో ఆదివారం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ... జూన్4 ఓట్ల లెక్కింపు తర్వాత ఇండియా కూటమి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వెలిబుచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. 'ఆత్మవిశ్వాసం నశిస్తే మాట తప్పుతుంది. తన ప్రభుత్వం ఇంటికి వెళుతోందని ఆయన గ్రహించారు' అని మోదీని అఖిలేశ్ విమర్శించారు. పశ్చిమ యూపీలో ప్రారంభమైన విజయోత్సాహం ఏడో దశకు చేరుకుందన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్లపైనే విద్యుత్ శాఖ నజర్

- పలు ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ లైన్ల మరమ్మతులు కూడా
- రాజధాని వెలుపల భారీ ఈదురు గాలులతో కూలుతున్న లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు
- హైదరాబాద్‌లో అప్రమత్తం అవుతున్న దక్షిణ తెలంగాణ డిస్కం



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** సమర్థవంతమైన విద్యుత్ పంపిణీకి ట్రాన్స్‌ఫార్మర్లు కీలకం. ఈ వర్షాకాలం లో ఇవి సరిగ్గా పనిచేయడానికి శ్రద్ధతో కూడిన నిర్వహణ అత్యవసరం. విద్యుత్ కోతలు రాకుండా ఉండాలంటే ఈ ట్రాన్స్‌ఫార్మర్లను రోజువారీ, నెలవారీ, మూడు నెలలు వారీగా చెక్ చేసుకుంటూ ఉంటారు. ట్రాన్స్‌ఫార్మర్లో ఉన్న చమురు నాణ్యతను తరుచూ చెక్ చేసుకోక తప్పని పరిస్థితి. అలా ఆయిల్‌ను చెక్ చేసుకుంటూ కనీసం ఏడాదికి ఒక సారి అయినా మరమ్మతు పనులు చేసి విద్యుత్ కోతలు రాకుండా చూ స్తారు. ఈ క్రమంలో ఇటీవల ఉప ముఖ్యమంత్రి , విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఇటీవల సమీక్ష సమావేశాలు నిర్వహించి వర్షాకాలానికి అనుగుణం గా కరెంటు సరఫరా ఉండాలని, అదే సమయంలో చెట్ల కొమ్ములు విద్యుత్ లైన్లకు తగిలితే తొలగించాలని, మరీ ఎక్కువ సమయం బ్రేక్ డౌన్‌లు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా విద్యుత్ ట్రా న్స్‌ఫార్మర్లు మరమ్మతుల దాకా వస్తే వాటిని తక్షణం రిపే రు చేయించాలని సూచించారు. దీంతో తెలంగాణ ట్రాన్స్‌కో అధికారులు అప్రమత్తం అవుతున్నారు. తమ తమ ఏరియాల వారీగా ట్రాన్స్‌ఫార్మర్ల మ రమ్మతు పనులు చేపడుతున్నారు. రాజధాని హైదరాబాద్‌లో చాలా చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లకు ఉన్న విద్యుత్ వైర్లు పాడైపోయి ఉన్నట్లు విద్యుత్ సిబ్బంది గుర్తించారు. వీటి సమాచారాన్ని సంబంధిత ఉ న్నతాధికారులకు చేరవేసి ఉద యం 9గంటల నుండి మధ్యాహ్నంలోపునే ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు పనులు చేపడుతున్నారు. సికింద్రాబాద్ పరిధిలోని బాలానగర్, గాంధీనగర్ రోడ్డు సమీపంలోని వెంకట్‌రామిరెడ్డి నగర్‌లోనూ అలాగే రోడ్ నెంబర్ 5 నల్లపోచమ్మ టెంపుల్ వద్ద గల నందానగర్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ లైన్లను చెక్ చేసి విద్యుత్ సిబ్బంది ఈ మేరకు ఆదివారం నాడు కొత్త విద్యుత్ వైర్లను అతికించారు. ఒక్క బాలానగర్, బోయిన్ పల్లిలోనే కాదు.. జిహెచ్ఎంసి పరిధిలో ఎక్కడైనా సరే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు కావాల్సిన అన్ని రకాల వస్తువులను అందించేందుకు సిద్ధంగా ఉ న్నామని దక్షిణ తెలంగాణ విద్యుత్ డిస్కం అధికారులు చెబుతున్నారు. విద్యుత్ లైన్లు, వాటికి ఉన్న వైర్లను చెక్ చేసుకోవాలని, చాలా చోట్ల వైర్లు పాడై పోయినట్లు వినియోగదారుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు సూచిస్తున్నారు.

**నేడు ఈ ప్రాంతంలో ఫీడర్ల రిపేరు.. కొమ్మల కొట్టివేత**

విద్యుత్ ఫీడర్ల రిపేర్లు.. చెట్ల కొమ్మల కొట్టివేతపై దక్షిణ తెలంగాణ డిస్కం రోజు వారీ టార్గెట్‌లను పెడుతోంది. ప్రాంతాల వారీగా వాటిని రిపేరు చేయిస్తోంది. అటు అధికారులు కూడా టార్గెట్‌ను నిర్దేశించుకుని మరమ్మతు పనులు చేపడుతున్నారు. విద్యుత్ ఫీడర్లు, చెట్ల కొమ్మల నరికివేత కార్యక్రమాన్ని పలు ప్రాతాల్లో నిర్వహించారు. ఉదా.. ఆదివారం నాడు సికింద్రాబాద్ సిబిడి బోయిన్‌పల్లి పరిధిలోని ప్రాగాటోల్స్‌లో ఆదివారం నాడు చెట్ల కొమ్మలు నరికివేశామని, నేడు సోమవారం నాడు సికింద్రాబాద్ పరిధిలోని ప్రశాంత్ నగర్, బోయిన్ పల్లి, న్యూ బోయిన్ పల్లిలోని పలు ప్రాంతాల్లో మరమ్మతు పనులు చేయనున్నామని విద్యుత్ శాఖ అధికారులు 'ప్రజాపక్షం' కు తెలిపారు.

# సాహితీ విహారి

గ్రంథ సమీక్ష

## ‘ఇవీ మన మూలాలు’

# ఆలోచనలో కొత్తకోణం



సురవరం సుధాకర్ రెడ్డి

సుప్రసిద్ధ జర్నలిస్టు కల్లూరి భాస్కరం ‘ఇవీ మన మూలాలు‘ గొప్ప పరిశోధనాత్మక గ్రంథం. పుస్తకం కవర్ పేజీలో వ్రాసినట్లు జన్యు పరిశోధనాల వెలుగులో మత, భాషా, సాంస్కృతిక, వాఙ్మయ, చారిత్రక సాక్షాల పునర్విచారణ అనేది వాస్తవం. ముందుమాటలో వాడ్రేవుచిన వీరభద్రుడు వ్రాసినట్లుగా ఇలాంటి గ్రంథ రచనకు పూనుకోవడానికి చాలా ధైర్యం కావాలి. ఏం జరుగుతున్నదో బిగ్గరగా చెప్పడమే విప్లవాత్మకమైన పని అని రోజా లగ్జెంబర్గ్ అన్నారు. అలాంటిది వేల లక్షల సంవత్సరాల మానవ జాతి పరిణామక్రమం వలసలు, విభిన్న ప్రాంతాల ప్రజల మధ్య ఘర్షణలు సంబంధాలు, తదితరలపై లోతైన పరిశోధనతో మానవ జాతి యావత్తు, విభిన్నవర్గాల సంపర్కంతో కొనసాగుతున్నదని సోదాహరణంగా వివరించారు. పుస్తకం రాయటానికి ధైర్యం ఎందుకు కావాలంటే మనమొక అసాధారణ పరిస్థితిల్లో జీవిస్తున్నాం. వాస్తవాలను అంగీకరించకుండా, అధికార శక్తులే తమ మతం, తమ భాష, తమ చరిత్రను తమ ఆలోచనలకు అనుగుణంగా వక్రీకరణ చేయటం దానితో అంగీకరించని వారిని దేశద్రోహులని చిత్రీకరించడం, ఏం తినాలో, ఏ రకం దుస్తులు ధరించాలో, ఏం ఆలోచించాలో, ఏం రాయాలో ఎవరిని పూజించాలో, ఆదేశిస్తూ, భావ ప్రకటనా స్వేచ్ఛను అణగదొక్కుతున్న పరిస్థితుల్లో బతుకుతున్నాం. మనుషులకు, రచయితలకు, తత్వశాస్త్రవేత్తలకు, వాస్తవాలు చెప్పేవారికి సంకెళ్లు వేయవచ్చు. కాని భావాలకు సంకెళ్లు వేయలేరు. పదుల వేల సంవత్సరాల్లో మానవజాతి నిరంతరం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి మరింత మెరుగైన జీవితం కోసం వెతుకుతూనే ఉంది. దేశాలు, సరిహద్దులు ఏర్పడక ముందు నుండి, ప్రారంభమై 21వ శతాబ్దంలో కూడా కొనసాగుతున్నది. పాత సామ్రాజ్యాలు, దేశాలు విచ్ఛిన్నమైనాయి. కొత్త మతాలు, దేశాలు ఏర్పడ్డాయి. అనేక భాషలు, సంసకృతులు ఆవిర్భవించాయి. ఖండాలు, దేశాలకు సరిహద్దులు గీసుకున్నారు. 17,18 శతాబ్దాలలో పారిశ్రామిక విప్లవం, సాంస్కృతిక పునరుజ్జీవనం, తుపాకిమందు ఆధునిక ఆయుదాలు, సముద్రాల మీద పెత్తనంతో యూరోపియన్లు మారొక రెండు ఖండాలను అమెరికా ఆస్ట్రేలియా ఖండాలను ఆక్రమించుకున్నారు. ఆఫ్రిక ఖండంలో దక్షణాఫ్రికాను ఆక్రమించుకున్నారు. వందాయాభై దేశాలను వలసలుగా పాలించారు. జాతీయ విముక్తి ఉద్యమంతో వలసలు విచ్ఛిన్నమైనాయి. కాని అపారమైన సంపద తరలించుకపోయారు. ఇప్పుడు పరిస్థితి తిరగబడింది. గత శతాబ్దంలో వలసలుగా ఉన్న దేశాల నుండి యూరోపుకు వలసలు ప్రారంభమై, ప్రతి రోజు పెరుగుతున్నాయి. యూరోపులో, ఆస్ట్రేలియా అమెరికాలో వలసల పట్ల అసహనం, భయం పెరుగుతున్నది. అరబ్బు దేశాల నుండి వచ్చే వలసదారులు ఇరవై శాతం సముద్రంలో కలిసి పోతున్నారు. ఇలాంటి దశలో ఘర్షణలు, సంపర్కాలు అనివార్యం. వలసలకు వ్యతిరేకంగా మితవాద శక్తులు రాజకీయ పార్టీలుగా రూపాంతరం చెంది, ఫాసిస్టు పద్ధతులకు పాల్పడుతున్నాయి. వలసలు పోయే వారికి వారి కుటుంబాలకు అమెరికన్, యూరోపియన్ బాంబుల నుండి రక్షణ కావాలి. ఆహారం కావాలి. అమెరికాకు, జర్మనీకి, ఇజ్రాయిల్క, స్పెయిన్కు, తక్కువ వేతనాలకు పని చేసే కార్మికులు కావాలి. కాని జాత్యంహకారాలు అడ్డం పడుతున్నాయి. ఇదొక అంతులేని వైరుధ్యాల చరిత్ర. కొట్లాది ప్రజల వలసలు సాగుతున్నాయి. ఈ ఇరవై ఏళ్లలో భారతదేశం నుండి 23 లక్షల మంది వలస వెళ్లారు. హరప్పా జనంలో ఇరాన్ జన్యువులు ఉన్నాయని పరిశోధకులు కనుగొన్నారు. శ్రీలంకలో ఇప్పటికీ అడవులలో నివసించే గిరిజనులలో భారతీయుల జన్యువులు ఉన్నాయని, సిసిఎంబి పరిశోధనలు వెల్లడి చేశాయని, ఏప్రిల్ 20వ తేదీన ఆంధ్ర జ్యోతి పత్రికలో వార్త వచ్చింది. గ్రహదేవతలకు సంబంధించి పురాణాల కథలలో దేవుళ్లకు, భారత పురాణాలలో దేవుళ్లకు అనేక పోలీకలు పేర్ల మార్పుతో కనబడుతాయి. భారతదేశం నుండి ప్రజలు గ్రీసుకు యూరోపుకు గతంలో వెళ్లనట్లు ఎలాంటి ఆధారాలు లేవుగాని, ఆ ప్రాంతం నుండి భారతదేశంలోకి రావటమో, లేక ఒక పాయ ఇటు భారత్ వైపుకు మరొక పాయ అటు యూరోపుకు ఉమ్మడి పురాణాలతో వెళ్లివుండే అవకాశాలు వున్నాయి. లోకమాన్య బాలగంగాధర్ తిలక్ భారత దేశానికి ఆర్యుల రాకగురించి రాశాడనివిన్నాను. నాకు ఆయన రచనలు ఏవి చదివే అవకాశం రాలేదు. వాస్తవాలను సక్రమంగా అర్థం చేసుకోవడానికే వాస్తవ చరిత్ర రచన అవసరం. వేల సంవత్సరాల క్రితం ఆర్యులు భారతదేశంలోకి వచ్చారంటే, ఇప్పుడు వాళ్ళు విదేశీయుల క్రింద లెక్కకాదు. యూదులు పాలస్తీనాను వేల సంవత్సరాల తమ మాతృభూమిగా ప్రకటించుకొని ఆక్రమించుకొనే పరిస్థితు లేమి ఇక్కడ లేవు. ఈ వలసల పరివర్తన గురించి సిగ్గుపడాల్సింది లేదు. కాని ఈ పరివర్తనా క్రమం గురించి జన్యువుల మూలం గురించి అంగీకరిస్తే, తర్వాత సృష్టించబడిన మతాలు, కులాలు, ఇతర కృతిమ విభజనలు అర్థం లేనివని అంగీకరించాల్సివస్తుంది. ఉత్తర అమెరికాలోని 26 కోట్ల జనాభాలో నేటివ్ అమెరికన్లు (రెడ్ ఇండియన్స్ పిలవబ




దేవారు) కోటి పది లక్షల మంది మిగిలిన 25 కోట్ల మంది వలసలు వచ్చినవారే. యూరోపు, ఆఫ్రికా, ఆసియా దేశాల ప్రజలు, అంతర్వర్ణ వివాహాల నూతన సంకర జాతి ప్రజలు కలిసి, అమెరికా ఐంది. వాళ్లందుకు సిగ్గుపడటం లేదు. తాము నమ్మిన అంశాలను బలపరచుకోవడానికి, వేల సంవత్సరాల చరిత్రను వక్రీకరించడం అందుకే. భాస్కరం గారి ఈ రచన జన్యు పరిశోధనల వెలుగులో చారిత్రిక సాక్షాల పునర్విచారణ అందుకే అనేక అంశాలను మేధావుల, ప్రజల దృష్టిని తీసుకవస్తున్నది. అసలు పాయింట్ ఇన్ని సంపర్కాలు, సంఘర్షణల తర్వాత మా మతం, కులం, పవిత్రమైనదని, ప్రపంచంలో ఉత్తమమైనదని, మతవిద్వేషాలు ఒకవైపు స్వంత మతంలోని భిన్నకులాల మీద అసాధారణమైన వివక్ష, అర్థరహితమైనవి. ఊహాజనితమైన గతాన్ని పునరుద్ధరించాలనే వివేచన లేని ఆలోచన, ప్రపంచాన్ని మొత్తం ఇస్లామీకరణ చేయాలనుకునే జిహదిస్టుల ప్రయత్నాలు ఒకే రకమైనవి. మానవులందరిలో రక్తం ఎరుపే. నీలి రక్తం లేదు. రక్తం చెడిపోతేనే రంగు మారుతుంది. పుస్తకంలో ఆఖరు అంశం దక్షిణ గో గ్రహణంలో ఆర్యావర్తం ఒక కొత్త కోణం నుండి రాయబడింది. ఉత్తర భారత ఆర్యావర్త శక్తులు, దక్షిణ భారతంలో ఆర్యావర్తం విస్తృతం చేయడానికి జరుగుతున్న ప్రయత్నంగా ఆయన అభిప్రాయ పడ్డారు. ఇది రాజకీయ పార్టీల మధ్య నాయకత్వ ఘర్షణ కంటే సైద్ధాంతిక ఘర్షణల కంటే, ఆర్యావర్త ఆలోచనలు, భాష, సంస్కృతి, మతం, దక్షణ భారతంపైన రుద్దటానికి జరుగుతున్న ప్రయత్నంగా అర్థం చేసుకోవాలి. ఈ వైరుధ్యాల ఎంతకాలం సాగుతాయనే విషయం ఆయన చరిత్రకు వదిలి పెట్టారు. ఈ కొత్త కోణంలో వాస్తవం వుంది. అది యూదుల జాత్యహంకార ధోరణిలోకి పోతున్న ప్రమాదం కనపడుతున్నది. వందల సంవత్సరాలపాటు సాగిన ఈ ప్రయత్నం, మధ్యలో ముస్లిం రాజుల దాడులు, పాలన, బ్రిటీష్ వలసపాలన కారణంగా వచ్చిన 'గ్యాప్'తో వాయిదా పడి ఇప్పుడు మళ్లీ కొనసాగుతున్నదన్న ఆయన వాదన సమంజసమైనదిగానే కనపడుతున్నది. మానవజాతి ఒక్కటే ఐనా, మతాలు, భాషలు, సంస్కృతి, ఆచారాలు, భిన్నమైనవి. పరస్పర సహనం, గౌరవంతోనే దేశాలు ఐక్యంగా నిలబడుతాయి. జన్యువుల మూలాల గురించి గతంలో కొన్ని పుస్తకాలు వచ్చాయి. భారతీయుల మూలాలు అనే పుస్తకం మర్ల విజయకుమార్ (బి.హెచ్.ఇ.ఎల్ సీనియర్ మేనేజర్, రిటైర్డ్) క్షుప్తంగా రచించారు. ‘హ్యూ మానిటీ ఈజ్ ఎమిక్సెడ్ రేస్ పేరుతో డాక్టర్ దేవరాజు మహారాజు పుస్తకం ముద్రణలో ఉంది. కాని కల్లూరి భాస్కరం గారి పుస్తకం చాలా వివరంగా, అనేక రెఫరెన్సులతో చదివేందుకు సరళంగా ఉంది. ఆయన రచనా శైలి ఆకట్టుకుంటుంది. కొత్త కోణం నుండి ఆలోచించి వ్రాసారు. ఇదొక గొప్ప వైజ్ఞానిక రచన. మెదడు ద్వారాలను మూసుకున్న వారికి ఇది ఎక్కదు. జ్ఞాన చక్షువులు తెరుచుకోవాల్సిన నేటి యువత దీనిని చదవాలి. చర్చించాలి.

**సురవరం సుధాకర రెడ్డి, మాజీ ఎం.పి.**
**సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి**

# రచనలు పండించిన అక్షర ‘సేద్యగాడు’ ఫ్రాంకో



లూయిస్ లియోపోల్డో ఫ్రాంకో.. మట్టి వాసనను ఇష్టపడే అతి కొద్ది మంది రయితల్లో ఒకడు. చెమట చుక్కల విలువ తెలిసిన వాడు. పల్లెటూరి వాతావరణం నచ్చిన వాడు. శ్రమజీవి కూడా అక్షర సేద్యగాడు కావచ్చని నిరూపించిన ప్రతిభావంతుడు. అతను బూర్జువా ఆలోచనలను వ్యతిరేకించాడు. సామ్రాజ్యవాద అనుకూల సాహిత్యాన్ని నిరసించాడు. పేరుప్రఖ్యాతులతోపాటు లెక్కలేనంతగా సంపాదించే అవకాశాలను వదులుకున్నాడు. కమ్యూనిజంపై మక్కువ పెంచుకొని, ప్రజా రచయితగా కొనసాగాడు. 1988 జూన్ ఒకటో తేదీన తుది శ్వాస విడిచే వరకూ అతను స్వచ్ఛమైన కమ్యూనిస్టుగానే కొనసాగాడు. జీవితంలో ఫ్రాంకో తీసుకున్న ప్రతి నిర్ణయం వెనుక, అతని ఆలోచనల్లో స్పష్టత ఉంది. రచనల్లో నిబద్ధత ఉంది. 1898 నవంబర్ 15న, లూయిస్ ఆంటోనియో, బాల్బినా అకోస్టా దంపతులకు, అర్జెంటీనా కాటమార్కాలోని బెలెన్‌లో జన్మించిన ఫ్రాంకో బాల్యం ఎక్కువగా బ్యూనస్‌ఎయిర్స్‌కు, విద్యా ప్రపంచానికి దూరంగా, తన స్వదేశీ ప్రావీన్స్ బెలెన్‌లో గడిచింది. చిన్నతనం నుంచే అతనికి పల్లె జీవితం అంటే ఇష్టం. అందుకే, నగర జీవితాన్ని వద్దనుకున్నాడు. ఆర్భాటాలకు దూరంగా ఉండానికే ఇష్టపడ్డాడు. అక్కడ తన తండ్రి పశువుల పెంపకాన్ని కొనసాగించాడు. ఒకవైపు పచ్చిక బైళ్లు.. పొలాలు.. పశువుల మేత.. వ్యవసాయ పనులు. మరోవైపు రచనా వ్యాసాంగం. 17 సంవత్సరాల వయసులో అతనికి ఒడా ఫ్రైమావెరెల్ బహుమతి లభిచింది. దానిని స్వీకరించడానికి కాటమార్కా ప్రావీన్స్ నుంచి టుకుమాన్ వరకూ అతను కంచర గాడిద (మ్యూల్)పై స్వారీ చేశాడు. వాహనాలను కాదని, ఒక యువ రచయిత ఈ విధంగా మ్యూల్‌ను ఎక్కి రావడం బ్యూనస్‌ఎయిర్స్‌లో చర్చనీయాంశమైంది. ఫ్రాంకో గురించి, అతని వైఖరి గురించి ప్రతిష్టాత్మక మ్యాగజైన్ ‘కారస్ వ కేరెటాసలో ప్రచురితమైంది. దీనితో అతని పేరు అర్జెంటీనా మొత్తం మారుమోగింది. విద్యావకాశాలు సరిగ్గా లేని ఒక మారుమూల ప్రాంతానికి చెందిన యువకుడు, ఉద్దేశపూర్వకంగానే ఆ జీవితాన్ని ఎంచుకున్నాడంటూ వచ్చిన కథనం ఎంతో మందిని కదిలించింది. ఫ్రాంకో ఆలోచనలను అర్థం చేసుకొని, అతనికి చేయూతనిచ్చిన తొలి వ్యక్తిగా అప్పట్లో గొప్ప సాహితీవేత్తగా పేరు సంపాదించిన హోరాసియో క్విరోగాకు దక్కుతుంది. ఫ్రాంకోలోని రచయితను గుర్తించి, ప్రతిభను మెచ్చుకొని అతను చేయూతనిచ్చాడు. ప్రోత్సహించాడు. చాలా కొద్దికాలంలోనే ఫ్రాంకో పేరు సాహితీ రంగంలో చాలా మందికి తెలిసింది. అతనికి ఒక ప్రత్యేక గుర్తింపు కూడా లభించింది. ఎంతో మంది కళకారులు, మేధావులు సైతం ఫ్రాంకో సాహిత్యం పట్ల ఆకర్షితులయ్యారు. రాబర్టో అరల్ట్, గాబ్రియేలా, మిస్త్రాల్, జువానా డె ఇబర్బోరు తరితర సర్కిల్స్‌లో ఫ్రాంకో సుపరచితుడయ్యాడు. బ్యూనస్‌ఎయిర్స్‌లోనే డిగ్రీ పూర్తి చేసిన ఫ్రాంకో, ఎంతోకాలం అక్కడ ఉండలేపోయాడు. బూర్జువా ఆలోచనలున్న సాహితీవేత్తలతో కలిసి అడుగులు వేయడం కష్టమన్న నిర్ణయానికి వచ్చాడు. గొప్ప భవిష్యత్తు ఉంటుందని, భారీగా సంపాదించుకోవచ్చని ఎంత మంది, ఎన్ని రకాలుగా నచ్చచెప్పినా వినకుండా, డిగ్రీ పూర్తయిన వెంటనే తన స్వస్థలానికి తిరిగి వెళ్లాడు. బెలెన్‌లో అతి సాధారణ జీవితం గడపడాన్ని ఎంచుకున్నాడు. పొలం పనులు చేయడం... విస్తృతంగా చదవడం.. రాయడం.. ఇదీ ఫ్రాంకో జీవన శైలి. 1930ిలో అతని వ్యక్తిగత జీవితంలో సమస్యలు వచ్చినప్పుడే, యాదృచ్ఛికంగా జనరల్ జోస్ ఎవారిస్టో ఉరిబురు అప్పటి పాలకులకు వ్యతిరేక జెండా ఎగురవేశాడు. ఈ సైనిక తిరుగుబాటు ఫ్రాంకో జీవితంపైనా ప్రభావం చూపింది. ఛాందస భావాలున్న ఫ్రాంకో లుకోన్స్ వంటి నాయకులకు దూరమయ్యాడు. రాజకీయాల్లో అభిరుచిని పెంచుకున్నాడు. తన స్వభావాన్ని రాజకీయాలతో మమేకం చేసి, సాహసోపేతమైన ప్రయాణాన్ని ప్రారంభించాడు. అరాచక పాలనపై ధిక్కార స్వరం వినిపించాడు. 1800 దశకాల నుంచి సుమారు నూట ఇరవై సంవత్సరాలు కొనసాగిన అరాచక పాలనను విమర్శిస్తూ, లెక్కలేనన్ని వ్యాసాలు రాశాడు. అతని ప్రతి రచనా అర్జెంటీనా ప్రజాబాహుళ్యంలోకి చొచ్చుకుపోయింది. సామాజిక న్యాయం ఒక నినాదంగా మారింది. హక్కుల కోసం పోరాటాలు ప్రారంభమయ్యాయి. ఫ్రాంకో రచనలు సమాన్యుడి చుట్టూ తిరుగుతాయి. వారి సమస్యలనే ప్రస్తావిస్తాయి. దోపిడీని సవాలు చేస్తాయి. క్రమంగా అతను రాజకీయ రచయితగా మారాడు. రష్యా విప్లవానికి ఊపిరిలూదిన లియాన్ ట్రోట్స్కీ భావజాలాన్ని అనుసరించాడు. అర్జెంటీనాలో ట్రోట్స్కీ ధోరణలున్న మార్క్సిస్టుగా ముద్రపడ్డాడు. 1982లో మోవిమియంటో అల్ సోషలిస్మో (ఎంఎఎస్) అనే రాజకీయ పార్టీకి సహ వ్యవస్థాపకుడిగా ఉన్నాడు. పెరెల్మాన్, గాల్లో వంటి స్థానిక భావ సారూప్యం ఉన్న వ్యక్తులతో కలిసి, సాహితీ సేవను కొనసాగించాడు. 1950 దశకాల్లో ‘ఎస్ట్రాటెజియా’ మ్యాగజైన్‌కు సహాయసహకారాలు అందించాడు. అతని భావాలు విలక్షణమైవి. అతని పోరాటతత్వం తీవ్రమైనది. అందుకే, అర్జెంటీనా రాజకీయ, సాహితీ రంగాల్లో తనదైన ముద్ర వేశాడు. తన రచనలతో కమ్యూనిస్టు భావజాలాన్ని వ్యాప్తిచేసిన ఫ్రాంకో చిరస్మరణీయుడు. 1931లో బుక్ ఆఫ్ ది ఇయర్ అవార్డుతోపాటు జోకీ క్లబ్, బ్యూనస్ ఎయిర్స్ బహుమతులు కూడా అందుకున్న ఫ్రాంకోకు 1941లో ప్రతిష్టాత్మక ప్రీమియో నేషనల్ డి లిటరేచురా అవార్డు దక్కింది 1984లో గ్రాన్ ప్రీమియో డి హానర్ డి లా సేడ్ రివార్డు దక్కింది. జూన్ ఒకటిన వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం మన విధి.

**సత్యశ్రీ**

# తప్పుగా పలుకుతున్నామా?

మన దేశంలో, ప్రత్యేకించి తెలుగు రాష్ట్రాల్లో మాట్లాడే ఇంగ్లీషుకు, విదేశాల్లో మాట్లాడే ఇంగ్లీషుకు ఉచ్ఛారణలో చాలా తేడా ఉంది. ఇంకు కారణం లేకపోలేదు. ముందుగా బ్రిటిష్ ఇంగ్లీషుకు, అమెరికన్ ఇంగ్లీషుకు వ్యత్యాసం ఉంది. మనం ఎక్కువ బ్రిటిష్ ఇంగ్లీషు మాట్లాడతాం కాబట్టి, అమెరిన్ ఉచ్ఛారణ మాదిరి ఉండదు. పైగా, సంస్కృతంలో మాదిరి ఒత్తులతోసహా తెలుగు పదాలు పలకడం మన అలవాటు. ఇంగ్లీషును కూడా అదే విధంగా మాట్లాడతాం. కానీ, అమెరికాసహా, ఏ దేశంలోనూ ఇంగ్లీషును మన మాదిరి ఒత్తులతో బిగించి మాట్లాడరు. ఇది ఒక సమస్యకాగా, ఇటీవల వచ్చిన కొత్తకొత్త మార్పులను అందిపుచ్చుకోలేకపోవడం మరో సమస్య. ఉదాహరణకు ‘రెస్టారెంట్’. నిజానికి పదాన్ని ‘రెస్ట్రాంట్’గా పలకాలి. ‘షెడ్యూల్’ కూడా అంతే. మనం పలికేటప్పుడేకాదు.. రాసేటప్పుడు కూడా షెడ్యూల్ అనే రాస్తాం. కానీ, అది ‘స్కెడ్యూల్’. మనం ధైర్యం చేసి ‘స్కెడ్యూల్’ అని రాస్తే, అక్షర దోషంగానో, తప్పుగా రాశారనో అనుకుంటారు. అందుకే, షెడ్యూల్‌తో సర్దుకుపోతున్నాం. ‘పోలీస్’ను ‘పలీస్’ అంటే ఎంత మంది ఒప్పుకుంటారు? ఇలాంటి ఎన్నో పదాలను తప్పుగా ఉచ్చరిస్తూ, అదే సరైన విధాన మనుకుంటున్నాం. మార్పు ఒక్కసారిగా రరాదు. కానీ, వచ్చిన తీరుతుంది. నిన్నటి తరంలోని వారికి అలవాటైన ‘మేడం’ ఇప్పుడు ‘మేమ్’గా మారిపోలేదా? అందరూ అదే దారిని అనుసరించడం లేదా? మిగతా పదాలు కూడా అంతే.. క్రమంగా అలవాటవుతాయి. సాధ్యమైనంత వరకూ పదాలకు ఒత్తులు పెట్టకుండా మాట్లాడి చూడండి.. అమెరికా స్టైల్ ఒంటపడుతుంది!




## ఈ వారం కవితలు

### ఉద్యమాల వీరుడు...



పల్లవి
ఉద్యమాల ఉద్దండుడు కామ్రేడు గిరిప్రసాద్
మార్క్సిస్టు తత్వవేత్త క్రమశిక్షణకు మారుపేరు
అవిశ్రాంత యోధుడు ఆదర్శా వీరుడు
కాలమిస్ట,కమ్యూనిస్ట్ జగమెరిగిన జననేత
అమరుడా కామ్రేడా.. అందుకో మా వందనాలు
చరణం
నిజామోని సైన్యాన్నాలు ఊర్ల మీద దాడిచేసి
మాణాలను, ప్రాణాలను దోపేసుకొని పోతుంటే
పల్లె పల్లె జనంలోన చైతన్యం నింపి నావు
నైజాముల వెన్నులోన వణుకు పుట్టించినావు
చరణం
జమీన్ దార్ల చేతిలోని భూమినంత గుంజి నావు
భూమి లేని పేదలకు పంచిపెట్టి నిలిచినావు
ఎమ్మెల్యే గా గెలిచినావు ప్రజా గొంతుకైనావు
పోరాటమే ఊపిరిగా కడవరకు సాగినావు
చరణం
రక్తముడికె వయసులోనే ఉద్యమాల కొచ్చి నావు
సదువుకు సలాం జేసి పోరు జెండ నెత్తినావు
రైతాంగ పోరాటమందు సాయుధుడవై పోరి నావు
అజ్ఞాతం గడిపినావు జైలు అనుభవించినావు
ఉద్యమాల దారిలోన శిఖరమై నిల్చినావు
చరణం
రాజ్యసభలో అడుగిడి సేవలెన్నో జేసినావు
విశాఖ ఉక్కు ఉద్యమానికి ఊతమిచ్చి కదిలి నావు
ఎమ్మెల్యే పదవికే రాజినామా చేసినావు
మచ్చలేని నాయకుడిగా ఇలలోన వెలిగినావు
పోరు గడ్డ నేల మీద చిరునామై వెలిసినావు
నువు జూపిన పోరు బాట మరువలెమెన్నటికి
మీ దారిలో మేమంతా పయనిస్తామెప్పటికి

**గడ్డమీది చంద్రమోహన్ గౌడ్**
9866510399

### నింగితో ఓ సాయంత్రం



మనసుని ఆకాశంతో పోల్చుకుంటూనే ఉంటాను.
నల్లనిరాతిరితో నింగి పోరాడుతూనే ఉంటుంది...
ఒక ఉదయం వచ్చి భానుడు ప్రకాశించేవరకు.
నేనూ పోరాడుతున్నాను కంచెల్లా చుట్టుకున్న..
సమస్యలతో
చీకట్లుకమ్ముకున్న అంతరిక్షం... చందమామ వెలుగులతో..
నక్షత్రాల మెరుపులతో ఎంత అందంగా కనిపిస్తుందో!
నులకమంచంమీద పవలిస్తూ తలకింద చేతులుపెట్టుకొని...
సేదతీరుతుంటే దివిలో ఉరుము ...
పెదవిపై చిరునవ్వులా వచ్చి వెళ్ళిపోతుంది.
గుండెల్లో గూడుకట్టుకున్న కన్నీటి కష్టాలమేఘాల్లా
రోదసిలో మేఘాలు నన్నేచూస్తున్నాయి.
ఎండిపోయిన బీడుభూముల్లా బతుకు.
మేఘాలు గర్జించి వర్షాన్ని కురిపిస్తాయని..
తదేకంగా చూస్తున్నాను నింగికేసి.
మసకబారిన జీవితానికి కొంత ఊరడింపు
కలికినట్లు చందమామ నన్నే చూస్తుంది.
ఎదలో మిణుగురులై కష్టాన్ని చీలుస్తున్నట్లు.
పక్షులగుంపు గూటికి బయలుదేరాయి.
గడించిన రోజుకు బై బై చెపుతూ.
సూర్యుడు పలకరిస్తూ వెళ్తున్నాడు...పిట్టల్ని
ఉదయంమళ్ళీవస్తాను మీలో కొత్తశక్తినినింపుతూ అని
గగనం నాకేదో సందేశం ఇస్తుందని ఆశగా చూస్తున్నాను.
నాకేదో నేర్పుతుందని శ్రద్దగా గమనిస్తున్నాను.
అమాస చీకట్లోనూ ఆకాశానికి చుక్కలు తోడై నిలిచినట్లు..
నాకూ్కడా నా ధైర్యమేదో నా పక్కన ఉన్నట్లు అనిపిస్తుంది.
అందుకే అంబరంతో రోజు ఓ సాయంత్రం ముచ్చటిస్తాను.
రేపటి రోజుకు స్ఫూర్తి పొందటానికి.

**అశోక్ గోనె**
9441317361

### నెగడు!

రాలిన ఆకుల మీద
చిందిన నెత్తుటి చుక్కలు
ప్రశ్నల బాణాలు స్పందిస్తున్నాయి
వీరులరక్తం స్పర్శకు సెలయేరు
కన్నీటిని స్రవిస్తుంది.
కోకిల వసంతగీతాలు మరిచి
ఎలిజీలు ఆలపిస్తుంది
గాలి వెదురు వానాల మీదగా
సంతాప సంకేతాల్ని మోసుకెళుతుంది.
వీరుల రక్తాన్ని జీర్ణించుకున్న
అడవితల్లి.
మళ్ళీ పురుడు పోసుకుంటుంది.
అడవి ఇప్పుడు
నెగడు రాజుకుంటుంది ..!!

**శోభరమేష్**
8978656327

### చరవాణి



చరవాణి ప్రజల బాణి
చిన్న పిల్లల నుండే చేస్తున్నారు బోణి
ఇంటిల్లిపాదికి అదే రాణి
ప్రపంచాన్ని చరవాణిలో దర్శనం
సినిమాలు, దినపత్రికలు, జనరల్ నాలెడ్జ్, క్విజ్, ఏది
కావాలన్న చరవాణే చిరునామా
ప్రజలందరి జీవితాలకి వీలునామా
ప్రపంచం కుగ్రామం
వాట్సాప్, ట్విట్టర్, ఇంటర్నెట్, గూగుల్ సెర్చ్, స్నాప్ షాట్
గంటలు గంటలు బిజీ
ఇంటిల్లిపాదికి చరవాణే అన్నింటికీ పరిష్కారం
చిన్న పిల్లలు ఏడ్చిన పెద్దలకు సమయం గడవక పోయిన, ఇంట్లో నిత్యావసర వస్తువుల
కావల్సి వచ్చిన, యూబర్, ఓలా క్యాబ్ బుక్ చేయడానికి
అత్యావసర మైనది చరవాణి
ఇంట్లో నలుగురు ఉంటే
నలుగురి ప్రపంచం చరవాణి
మాటలు, ముచ్చట్లు లేవు
వారి వారి లోకంలో ఉంటూ
నవ్వుతూ, ఏడ్చుతూ, సంతోషిస్తూ, అరుస్తూ,
పాడుతూ,ఆడుతూ తన్మయత్వం, తాదాత్మ్యం
చరవాణి ప్రపంచంలో తమను తాము కోల్పోయారు
సెల్ఫీల మోజులో నీళ్ళలో పడి, ట్రెయిన్ ప్రమాదం జరిగి, పెద్ద పెద్ద గుంతల్లో,
బావుల్లో పడి ప్రాణాలుఘ కోల్పోయారు
చరవాణి ద్వారా పరిచయాలు
చరవాణి ద్వారా గొడవలు
చరవాణి ద్వారా సెటిల్ మెంట్లు
చరవాణి ద్వారా వివాహ సంబంధాలు
చరవాణి ద్వారా ప్రేమలు, పెళ్ళిళ్ళు
చరవాణి ద్వారా విడాకులు
చరవాణి ద్వారా ఫోన్ పే, గూగుల్ పే ఆర్థిక లావాదేవీలు
చరవాణి ద్వారా ఆన్లైన్ చదువులు
చరవాణి ద్వారా అన్ని దిన, వార, మాస, త్రైమాసిక, అర్ధమార్షిక, వార్షిక పత్రికల పఠనం
చరవాణి ద్వారా పుణ్య క్షేత్రాల సమాచారం
చరవాణి ద్వారా డాక్టర్ ల ఆన్లైన్ అపార్ట్మెంట్, చికిత్స లు
చరవాణి ద్వారా న్యాయ వ్యవహారాలు
చరవాణే లోకం
చరవాణే సమస్తం
చరవాణే సహస్రం
చరవాణే సాహసం
చరవాణే సాహిత్యం,సామాజికం, రాజకీయం
చరవాణి లేనిదే కాలం గడవదు
చరవాణి ఉంటే తీరిక దొరకదు
చరవాణే సర్వస్వం
చరవాణి కే అందరూ అంకితం

**డాక్టర్.ఎస్.విజయ భాస్కర్,**
9290826988

### భూమి పుత్రుడు రైతు



అన్నదాత అందరికీ అన్నం పెట్టే రైతు
ఎండనకా వాననకా శ్రమించే రైతన్న
తను శ్రమించి అందరికీ అన్నం పెట్టే రైతు
తను చేసే పనిని దైవంగా నమ్మె రైతు!!!

బంగారు లాంటి పంటలు పండించే రైతన్న
వ్యవసాయ క్షేత్రమే తన ప్రపంచం
వానలో నానుతూ చలిలో వణుకుతూ నేలను దున్నే రైతు
హలం పట్టి అందరి కోసం శ్రమించే రైతు!!!

రైతు త్యాగానికి ప్రతీకగా నిలుస్తాడు
రైతు నడుము వంచి కష్టించి
పాడిపంటలు పండించే రైతు
రైతు కష్ట ఫలితమే దేశ సౌభాగ్యం!!!

సమాజానికి రైతే వెన్నెముక
జై జవాన్ జై కిసాన్
అన్నదాతలకు అండగా నిలుద్దాం
రైతన్నలను గౌరవిద్దాం రైతులకు విలువనిద్దాం!!!

**దేవులపల్లి రమేశ్**
9963701294

## పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి




**ప్రజాపక్షం/యాదాద్రి :** పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే.జెండగే పోలింగ్ అధికారులకు సూచించారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజక వర్గ ఉప ఎన్నిక పురస్కరించుకొని ఆదివారం ఆయన రాయగిరి విద్యా జ్యోతి హైస్కూల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్రతో కలిసి సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ మెటీరియల్ స్వీకరిస్తున్న పోలింగ్ సిబ్బందితో ఆయన మాట్లాడుతూ మీకు కేటాయించిన పూర్తి పోలింగ్ సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని రేపటి పోలింగ్ కోసం అన్ని సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. రేపు ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ జరుగుతుందని, భువనగిరి డివిజన్ సంబంధించి 22, చౌటుప్పల్ డివిజన్ సంబంధించి 15 కలిపి మొత్తం 37 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహించబడుతుందని, భువనగిరి డివిజన్ సంబంధించి 7,784 మంది స్త్రీలు, 12,421 మంది పురుషులు, చౌటుప్పల్ డివిజన్ సంబంధించి 5458 మంది స్త్రీలు, 8417 మంది పురుషులు కలిసి మొత్తం 34,080 మంది పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకోనున్నారని తెలిపారు.

## ప్రజాస్వామ్యానికి ప్రమాదం



**ప్రజాపక్షం/కోదాడ :** ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.ఆదివారం సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంతో మతోన్మాద బిజెపి,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ప్రజా స్వామ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని లౌకిక ప్రజాస్వామ్యవాదులు ఈ ఎన్నికల్లో అవినీతికి వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకం గా ఓటు వేయాలన్నారు.రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిస్కారానికి ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న చట్టసభల్లో పోరాటానికి పేద ప్రజలకు ఆయుధంగా ఉంటారని అలాంటి వ్యక్తులను చట్టసభలకు పంపాల్సిన బాధ్యత పట్టభద్రుల పైన ఉందన్నారు.మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్,షేక్ జానీ, ఉప్పతల శ్రీనివాస్,మోసిన్,సట్టు అంజమ్మ,జానీ,రహిమాన్ పాల్గొన్నారు.

## సజావుగా ఎన్నికల ప్రక్రియ




జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్

**ప్రజాపక్షం/ సూర్యాపేట కలెక్టరేట్ :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్‌ల పాత్ర ఎంతో కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిలోనిర్వహించిన మైక్రో అబ్జర్వర్‌ల శిక్షణలో జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక, బిఎస్ లతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మైక్రో అబ్జర్వర్లు, ప్రొసిడింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపించాలన్నారు. 11 అంశాలతో కూడిన చెక్ లిస్టును పోలింగ్ రోజున నింపి, పోలింగ్ ముగిసిన తరువాత జనరల్ అబ్జర్వర్ అందజేయాలన్నారు. జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ కొనసాగుతున్నంతసేపు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఒక పోలింగ్ అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. ఏలాంటి సమస్య తలెత్తిన వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలగకుండా పటిష్టమైన పర్యేవక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 27తేదీ సాయంత్రం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు, మాస్టర్ ట్రైనర్ రమేష్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పటిష్టమైన భద్రత ఏర్పాటు



జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా జిల్లాలో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే అన్నారు. ఆదివారం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలపై దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సామాగ్రి తరలించడం, వాటికి రక్షణ కల్పించడం ప్రాథమిక విధి, మార్గంలో అన్ని స్థితిగతులు పరిశీలించాలని సూచించారు. చిన్నపాటి ఇబ్బందులు వస్తే అధికారులకు, స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలింగ్ బూత్‌ను, మొబైల్ రూట్ వాహనాన్ని ఎట్టి పరిస్థితిలో వదిలి వెళ్లవద్దన్నారు. ఓటర్లను క్యూలైన్‌లో ఉంచాలని, పోలీసుల అనుమతి లేకుండా బూత్‌లోకి వెళ్లవద్దని సూచించారు. ఇతరులను పోలింగ్ బూత్‌లో అనుమతించవద్దని, ఓటర్లతో మర్యాదగా మాట్లాడాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు 500 మంది పోలిస్ సిబ్బందిని బందోబస్తుకు విధులు కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల వరకు ఆంక్షలు విందించాలన్నారు. 144సెక్షన్‌ను అమలులో ఉన్నందున ఐదుగురి కంటే ఎక్కువ గుంపులు గుంపులుగా తిరగవద్దని చెప్పారు. ఆయన వెంట అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు, డిఎస్‌పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ వీర రాఘవులు, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ పాండరి, సిఐ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# తొలి ప్రాధాన్యతే కీలకం

### ఎలిమినేషన్ ప్రారంభమైతే ప్రధాన అభ్యర్థులకు ఇబ్బందులే

**ప్రజాపక్షం/ఖమ్మం :** శాసన మండలికి సోమవారం జరుగుతున్న ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు తొలి ప్రాధాన్యత ఓటు అత్యంత కీలకమైంది. శాసన మండలి ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు గెలుపు ప్రకటనకు సంబంధించి చాలా మందికి అవగాహన ఉండే ఉంటుంది. ఖచ్చితంగా 50 శాతానికి పైబడి ఓట్లు సాధించిన వారే విజేతలుగా నిలుస్తారు. ఒకవేళ 50 శాతానికి పైబడి తొలి ప్రాధాన్యత ఓట్లలో రాకపోతే తొలగింపు ప్రక్రియ (ఎలిమినేషన్) రౌండ్ ప్రారంభమవుతుంది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు తర్వాత అతి తక్కువ ఓట్లు లభించిన అభ్యర్థిని ఎలిమినెట్ చేసి ఆ అభ్యర్థికి తొలి ప్రాధాన్యత ఓటేసిన వారు రెండవ ప్రాధాన్యత ఓటును ఎవరికి వేశారనేది పరిశీలిస్తారు. అలా ఎలిమినేషన్ రౌండ్‌లో ఏ అభ్యర్థికైనా 50 శాతానికి పైబడి ఓట్లు వచ్చేంత వరకు లెక్కింపు జరుగుతుంది. ఒకవేళ చివరి వరకు ఎలిమినేషన్ రౌండ్ నిర్వహించిన 50 శాతానికి పైబడి ఓట్లు రాకపోతే అత్యధిక ఓట్లు సాధించిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు.



ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన పోటీ చేసిన తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలుపొందాలి. లేకుంటే ఇబ్బందులు తప్పవని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ దఫా పోటీ చేసిన 52 మందిలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తప్ప మిగిలిన వారు ఎవరు పెద్ద సంఖ్యలో ఓట్లు సాధించే అవకాశం లేదు. బిఆర్ఎస్ ద్వితీయ స్థానంలో నిలవవచ్చునని ఎన్నికల విశ్లేషకులు భావిస్తున్న సందర్భంలో బిజెపికి పడిన ఓట్లలో రెండవ ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్నకు పడే అవకాశం లేదు. వ్యక్తిగతంగా కొందరు అభిమానులు వేసిన బిజెపి అభ్యర్థికి పడిన ఓట్లలో వ్యక్తిగా పడిన ఓట్ల కంటే రాజకీయ పార్టీ అభ్యర్థిగా పడిన ఓట్లే ఎక్కువగా ఉంటాయి. కాబట్టి బిజెపి ఆలోచన కలిగిన ఓటర్లు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో రెండవ ప్రాధాన్యత ఓటును బిఆర్ఎస్‌కు వేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల రాజకీయ పోకడలను పరిశీలిస్తే కాంగ్రెస్ అభ్యర్థి తొలి ప్రాధాన్యత ఓట్లతోనే గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీతో పాటు కాంగ్రెస్ పార్టీని బలపరుస్తున్న సిపిఐ, సిపిఎం, టిజెఎస్ తదితర పార్టీలు విద్యార్థి, యువజన, ఉద్యోగ సంఘాలు ప్రయత్నించాల్సి ఉంది. గత ఎన్నికల్లో కోదండరాం, తీన్మార్ మల్లన్న, జయసారధి తీవ్రమైన ప్రభావాన్ని చూపించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అంతగా ప్రభావం చూపలేదు. బిఆర్ఎస్ తరుపున పోటీ చేసిన పల్లా రాజేశ్వరరెడ్డితో తీన్మార్ మల్లన్న ఢీ అంటే ఢీ అన్నారు. కారణాలు ఏమిటో కాని గతం మాదిరి తీన్మార్ మల్లన్నకు సానుకూల పవనాలు కనిపించడం లేదు. ఇప్పుడు కాంగ్రెస్‌ను బలపరుస్తున్న పార్టీలు మల్లన్న గెలుపును భుజాన వేసుకోవాల్సి ఉంటుంది. మల్లన్న తొలి ప్రాధాన్యత గెలుపు కోసం శ్రమించక పోతే అధికార పార్టీకి కొంత మేర ఇబ్బందులు తప్పక పోవచ్చు.

## పోలింగ్ కేంద్రాలకు చేరిన ఎన్నికల సామాగ్రి

**ప్రజాపక్షం /నల్లగొండ ప్రతినిధి :** నల్లగొండ,ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్, పట్టభద్రుల ఉప ఎన్నిక రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఆదివారం ఆమె నల్లగొండ జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫాన్సెస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎంఎల్‌సి ఎన్నికల సామాగ్రి పంపిణీ ,రిసెప్షన్ కేంద్రంలో బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సిబ్బంది తరలింపు ఏర్పాట్లను తనిఖీ చేశారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నల్లగొండ,వరంగల్,ఖమ్మం శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలకు నల్లగొండ జిల్లాతో పాటు ఎన్నికలు జరిగే 12 జిల్లాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని, నియోజకవర్గ పరిధిలో మొత్తం నాలుగు లక్షల 63839 మంది ఓటర్లు నమోదై ఉన్నారని, వారు వారి ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందని, ముఖ్యంగా ఇతర ఎన్నికలకు ఎమ్మెల్సీ ఎన్నికల కు తేడా ఉందని,ఎంఎల్ సి ఎన్నికలలో ప్రాధాన్యత క్రమంలో ఓటర్లు ఓటు వేయాల్సి ఉంటుందని, ఎంఎల్‌సి




ఎన్నికలలో ఎలా ఓటు వేయాలో క్షుణ్ణంగా తెలుసుకోవాలని తెలిపారు. .ఇందుకు గాను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంఎల్‌సి ఎన్నికలలో ఓటు వేసే విషయంపై ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోస్టర్ తో పాటు, ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగిందని ,ఓటరు వారు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా 1,2,3,4,ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో ఓటు వేయాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్లో పరిధిలో 144 సెక్షన్ విధించడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అన్ని పార్టీలకు, పోటీలో ఉన్న అభ్యర్థులకు వివరాలన్నింటిని ఇదివరకే తెలియజేయడం జరిగిందని, ఎం ఎల్ సి ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అందరు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్స్ లు, ఇతర సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్లే బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అశనపు కలెక్టర్ టి .పూర్ణ చంద్ర ,నల్లగొండ, మిర్యాలగూడ ,చండూరు, దేవరకొండ ఆర్ డి ఓ లు, డిఆర్డిఓ నాగిరెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజకుమార్, తహసిల్దార్లు తదితరులు ఉన్నారు.

## అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** 2024 2025 విద్యా సంవత్సరానికి గాను జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సమస్యలు ఉన్నాయని ప్రధానంగా మూత్రశాలలు,మరుగుదొడ్లు భయానకంగా ఉన్నాయన్నారు.కలుషిత నీటితో విద్యార్థులు అనారోగ్యం భారిన పడే ప్రమాదముందన్నారు.పాఠశాలలకు చుట్టూ చెత్తాచెదారాలతో అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. నీటి సమస్య ప్రధాన సమస్యగా ఉందన్నారు. జూన్ 11వ వరకు వేసవి సెలవులు ఉన్నందున వేసవి సెలవులు పూర్తయ్యే లోపు పూర్తిగా ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తులను పూర్తిచేస్తే రానున్న విద్యాసంవత్సరానికి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో 26,092 ప్రభుత్వబడులు ఉండగా గత ప్రభుత్వం వాటి అభివృద్ధి కోసం మొదటి విడతలో 9153 పాఠశాలలకు రూ.3,497.62, రెండవ విడతలో 9123 పాఠశాలలకు రూ.2516.45 కోట్లను, మూడవ విడతలో 7819 పాఠశాలలకు గాను రూ.1275.45 కోట్లను కేటాయింపులు చేసినట్లు ఆయన గుర్తు చేశారు.

## కిడ్నాప్‌కు గురైన వ్యక్తి హత్య

### మృతదేహాన్ని పెట్రోల్‌తో కాల్చిన దుండగులు



**ప్రజాపక్షం/మోతె :** మూడు రోజుల క్రితం సూర్యాపేట మండలం రాయినిగూడెం వద్ద అదృశ్యమైన వ్యక్తి హత్యకు గురైయ్యాడు. ఆదివారం మండలంలోని రాఘవపురం శివారులో పెట్రోల్ పోసి కాల్చిన మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం కట్టగూర్ మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన నందికొండ వెంకటేశ్వర్లు (27) గ్రామంలో నివాసం ఉంటూ సూర్యాపేటలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈనెల 23న మోటార్ సైకిల్‌పై సూర్యాపేటకు వెళ్తుండగా సూర్యాపేట మండలంలోని రాయినిగూడెం గ్రామం వద్ద కిడ్నాప్‌కు గురయ్యాడు. దీంతో అతని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో వెంకటేశ్వర్లు ఓ హత్య కేసులో నిందితుడిగా ఉండి జైలు జీవితం గడిపి బెయిల్‌పై వచ్చాడు. ప్రత్యార్థి కుటుంబ సభ్యులు టాటా మ్యాజిక్ వాహనంతో వెంబడించి అతడిని కిడ్నాప్ చేసి తాటుతో ఉరివేసి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని మోతె మండలం రాఘవపురం సమీపంలో పెట్రోల్ పోసి తగులపెట్టినట్లు పోలీసుల విచారణ తెలింది.



## పట్టభద్రుల ఉపఎన్నికలో ఓటు ఇలా వేయాలి

### అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3, వంటి అంకెలతో ప్రాధాన్యత ఓటు వేయాలి

**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ వరంగల్,ఖమ్మం శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా ఓటర్లు తాగు జాగ్రలు తీసుకొవాలని జిల్లా కలెక్టర్, పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఓటర్లు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా బ్యాలెట్ పేపర్ తో పాటు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన వాయిలెట్ స్కెచ్ పెన్ ను మాత్రమే ఉపయోగించాలి. ఓటరు ఓటు వేసేందుకు ఎంచుకున్న అభ్యర్థికి ఎదురుగా 1, లేదా 2,లేదా 3, 4 ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో పేర్కొనాలని మొదటి ప్రాధాన్యత ఓటు కింద 1 వ అంకెను, ఒక అభ్యర్థి కి ఎదురుగా ఉన్న స్థలంలో మాత్రమే మార్కు చేయాలి ఎంత మంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, బ్యాలెట్ పేపర్ లో పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3, వంటి అంకెల రూపంలో మాత్రమే ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాలి ఓటర్లు ఓటు వేసేటప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా భారతీయ సంఖ్యలైన 1,2,3, మార్క్ చేయాలి.

### ఓటు వేసేటప్పుడు చేయకూడని అంశాలు

బ్యాలెట్ పేపర్ పై ఇద్దరు అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు 1 వ సంఖ్య ఇవ్వకూడదు, బ్యాలెట్ పేపర్ పై సంతకం చేయడం, లేదా ఇనిషియల్ వేయటం, పేరు, అక్షరాలు వంటివి రాయకూడదని, ఓటరు బ్యాలెట్ పేపర్ పై 1,2,3,4,5 సంఖ్యల రూపంలో మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వాలని, ఓటరు బ్యాలెట్ పేపర్ పై పదాల రూపంలో, వన్, టూ, త్రీ అని ప్రాధాన్యత రాయకూడదు. అలాగే బ్యాలెట్ పేపర్ పై రైట్ మార్క్ టిక్ చేయడం లేదా ఇంటు మార్కు పెట్టడం వంటివి సైతం చేయకూడదు. ఒకే అభ్యర్థికి రెండు ప్రాధాన్యతలు ఇవ్వకూడదు. ఉదాహరణకు ఒకే అభ్యర్థికి 1,2 సంఖ్యలు వేయకూడదు . బ్యాలెట్ పేపర్ పై అభ్యర్థికి కేటాయించిన స్థలంలో మాత్రమే 1,2,3, అంకెలు వేయాలి. అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులకు వర్తించేలా నంబర్ మార్కు చేయకూడదన్నారు.

## అనుమతులు లేకుండా మట్టి తరలింపు

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని అన్ని గ్రామాలలో అనుమతులు లేకుండా అక్రమంగా నల్ల మట్టిని అక్రమార్కులు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమార్కులు సంబంధిత రెవెన్యూ, భూగర్భ శాఖ అధికారులకు మామూళ్లు ఇచ్చి దందాను ఎదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ,ప్రైవేటు స్థలాలల నుండి మట్టిని తరలించాలంటే తప్పని సరిగా అనుమతులు తీసుకొని, పన్నులు చెల్లిస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మట్టిని తరలించాల్సి ఉంటుంది కాని అక్రమార్కులకు ప్రభుత్వ నిబంధనలు పట్టకుండా ఇష్టం వచ్చినట్లుగా మట్టిని తవ్వి తరలిస్తూ కోట్లు సంపాదిస్తూ ప్రభుత్వానికి గండి కొడుతున్నారు. జేసిబిలతో మట్టిని ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా మట్టిని రూ. 5వేల నుండి, రూ. 7వేల వరకు అమ్ముకుంటున్నారు. మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యారు. సంబంధిత అధికారులు, పోలీసు శాఖ వారు స్పందించి మట్టి అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మండలి బరిలో 52 మంది

### పోలింగ్‌లో 52మంది అభ్యర్థులు... 463839 ఓటర్లు.. 605పోలింగ్ కేంద్రాలు

### అత్యధికంగా ఖమ్మంలో 83879... అతీతక్కువ సిద్దిపేటలో 4679 ఓటర్లు

**ప్రజాపక్షం /నల్లగొండ ప్రతినిధి :** నేడు జరగనున్న నల్లగొండ,వరంగల్,ఖమ్మం శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలో ప్రధాన రాజకీయ పార్టీలు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బి ఆర్ ఎస్ నుండి ఏనుగు రాకేష్ రెడ్డి, బిజెపి నుండి ప్రేమేందర్ రెడ్డి లతోపాటు 52మంది స్వసంత అభ్యర్థులు పోటీలో ఉన్నారు. నల్లగొండ,ఖమ్మం,వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 12జిల్లాల్లో ఉపఎన్నికలో 4,63,839మంది ఓటర్లు ఉన్నారు అందులో 2,88,189మంది పురుషులు,1,75,645 )లు 5గురు ట్రాంజెండర్స్ ఉన్నారు. నల్లగొండ జిల్లాలో 80,871మందిలో 51560 పురుషులు 29311మంది ) లు ఓటర్ల కు 97 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలో 51,497 మందిలో ఓటర్లో 34176పురుషులు 17321మంది ) లు ఓటర్ల కు 71 పోలింగ్ కేంద్రాలు, యాద్రది భువనగిరి జిల్లాలో 34080 మందిలో 20838 పురుషులు మంది 13242) లు ఓటర్ల కు 37పోలింగ్ కేంద్రాలు, సిద్దిపేట జిల్లాలో 4679 మందిలో 3122పురుషులు 1557 మంది ) లు ఓటర్ల కు 05పోలింగ్ కేంద్రాలు, జనగాం జిల్లాలో 23419 మందిలో 14915 పురుషులు మంది 8503) లు ఓటర్ల కు 27 పోలింగ్ కేంద్రాలు, హనుమకొండ జిల్లాలో 43729మందిలో 25739పురుషులు మంది 17990 ) లు ఓటర్ల కు 67 పోలింగ్ కేంద్రాలు, వరంగల్ జిల్లాలో 43812 మందిలో 27038 పురుషులు, 16774 ) లు ఓటర్ల కు 59 పోలింగ్ కేంద్రాలు, మహబూబాబాద్ జిల్లాలో 34933 మందిలో 22948 పురుషులు మంది 11985 ) లు ఓటర్ల కు 36 పోలింగ్ కేంద్రాలు, ములుగు జిల్లాలో 10299 మందిలో 6587పురుషులు మంది3712 ) లు ఓటర్ల కు 17 పోలింగ్ కేంద్రాలు, భూపాలపల్లి జిల్లాలో 12535మందిలో 8000 పురుషులు మంది 4535)లు ఓటర్ల కు 16 పోలింగ్ కేంద్రాలు,భద్రాద్రి జిల్లాలో 40106మందిలో 22590 పురుషులు మంది 17516) లు ఓటర్ల కు 55 పోలింగ్ కేంద్రాలు, ఖమ్మం జిల్లాలో 83879 మందిలో 50676 పురుషులు మంది 33199 ) లు ఓటర్ల కు 118 పోలింగ్ కేంద్రాలులను ఏర్పాటు చెశారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని రకాల మౌలిక సదుపాయాలతో పాటు ఏర్పాట్లును పూర్తి చేశారు.

## సాధారణ బోగీల కోసం ఆందోళన ఉధృతం




**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఎక్స్‌ప్రెస్ రైళ్లలో సాధారణ భోగీల సంఖ్య పెంపుదల కోసం ఆందోళన రోజు రోజుకు ఉధృతమవుతుంది. ఇప్పటి వరకు రైల్వే అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడంతో సరిపెట్టిన వారు అవసరమైతే ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నారు. భారతదేశంలో రోడ్డు మార్గం తర్వాత అతి పెద్ద రవాణా వ్యవస్థగా రైల్వేలు ఉన్నాయి. రైల్వేల విస్తరణలో భాగంగా 50 ఏళ్ల నాడు ప్రతి ఎక్స్‌ప్రెస్ రైలుకు రెండు మాత్రమే సాధారణ భోగీలు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రతి రైలుకు ఐదు నుంచి ఆరు సాధారణ భోగీలు ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో ఉన్న డిమాండ్‌ను పాలకులు పెడచెవిన పెడుతున్నారు. భారతదేశ జనాభాలో భారత రైల్వేలు 60 కోట్ల మందిని ప్రతి రోజు తమ తమ గమ్య స్థానాలకు చేరుస్తున్నట్లు ఒక అంచనా. దీనికి అనుగుణంగా పెరిగిన ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని సాధారణ భోగీలను ఏర్పాటు చేయాల్సి ఉంది.

**పోస్టు కార్డు ఉద్యమం :** వివిధ ప్రజా సంఘాలు రైల్వేలో సాధారణ భోగీల పెంపు కోసం ఆందోళన నిర్వహిస్తున్నాయి. ఇటీవల సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రైల్వే అధికారులకు భోగీల పెంపు కోరుతూ వినతి పత్రం సమర్పించారు. డాక్టర్ పరికపల్ల అశోక్ సాధారణ భోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్‌గా భోగీల సాధన కోసం వివిధ రూపాలలో ఆందోళనను చేపడుతున్నారు. ఇప్పుడు కోటి ఉత్తరాలను ప్రధాన మంత్రికి అందించాలని కార్యాచరణ తీసుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగుతున్నారు. ఆదివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఇందుకు సంబంధించిన కరపత్రాలను జర్నలిస్టులతో కలిసి విడుదల చేశారు. ప్రతి ఒక్కరు ప్రతి రైలుకు ఐదు సాధారణ భోగీలు ఉండాలని కోరుతూ ప్రధాన మంత్రికి ఉత్తరాలు రాయాలని పరికపల్ల అశోక్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఐదు లక్షల ఉత్తరాలను ప్రధాన మంత్రికి చేర్చినట్లు ఆయన తెలిపారు.

## నల్లబెల్లం పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** ఆదివారం ఉదయం మండల పరిధిలోని చెన్నారం గేటు వద్ద దేవరకొండ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు నిర్వహించిన తనిఖీలో ఒక డిసిఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 4200కేజిల నల్లబెల్లం, 360కేజీల పట్టిక, ఒక మెబైల్ ఫోన్‌ను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా నల్లబెల్లం తరలిస్తున్న ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ పేర్కొన్నారు. ఈ తనిఖీలలో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ నర్సింహా, వీరబాబు, కానిస్టేబులు మర్ల కృష్ణ, బి. కృష్ణ, ఎన్. కృష్ణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో భారీ బందోబస్తు



ప్రజాపక్షం/వర్ధన్నపేట: నేడు జరగనున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికకు సర్వం సిద్ధం చేశారు. ఆదివారం వర్ధన్నపేట ప్రభుత్వ పోలింగ్ కేంద్రాన్ని వర్ధన్నపేట ఏసిపి నరసయ్య, సీఐ సూర్య ప్రకాష్, ప్రవీణ్ కుమార్‌లు తమ సిబ్బందితో కలిసి కేంద్రాన్ని సందర్శించారు. వారు మాట్లాడుతూ, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక చర్యలకు ఎవరైనా పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ప్రతి పట్టా బద్రుడు ఓటు హక్కును వినియోగించాలని తెలిపారు. వర్ధన్నపేట లో రెండు పోలింగ్ కేంద్రాలు ఉండగా 142 బూతులో 960, రెండవ 143,బూతులో 826 ఉండగా మొత్తం ఓటర్ లు 1786 ఉన్నట్లు తెలిపారు. ఈఈ సందర్భంగా వారి వెంట ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ హోంగార్డ్స్ ఎన్నికల అధికారులు ఉన్నారు.

**వేలేరు :** వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉపఎన్నిక నేటి ఉదయం 8 గం,నుండి సాయంత్రం 4 గం,వరకు జరుగుతుందని ఉపఎన్నికకు రెవెన్యూ అధికారులు పూర్తి ఏర్పాట్లు చేయగా ఆదివారం ఎన్నికల సిబ్బంది ఎన్నికల సామాగ్రితో వేలేరు మండకేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలకు చేరుకోవడం జరిగిందని ఎసై హరిత తెలిపారు ఎన్నికల సమయంలో ఎవ్వరైనా ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కార్యక్రమంలో ఎన్నికల అధికారులు,రెవెన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/వర్ధన్నపేట: హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని ఎస్ వి కృషి రిసార్ట్‌లో ఐనవోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2004 05 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుని తాము చదువుకున్న రోజులను గుర్తుచేసుకున్నారు. చిన్న నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఉల్లాసంగా గడిపారు. వివిధ రంగాల్లో రాణిస్తూ సుదూర ప్రాంతాల ప్రాంతాల నుంచి అప్పటి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సమావేశ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని చిన్ననాటి జ్ఞాపకాలను ఉపాధ్యాయులతో కలిసి పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో నకిరకంటి రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 144వ సెక్షన్ అమలు

ప్రజాపక్షం/జనగామ టౌన్ : ఈ నెల 27వ తేదీన (నేడు) జరిగే వరంగల్‌నల్గొండఖమ్మం ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా జనగామ జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా పోలీసులు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించేందుకు సోమవారం ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 70 కుటుంబాలకు వైద్య సేవలు



ప్రజాపక్షం/హనుమకొండ: రోటరీ క్లబ్ ఆఫ్ హనుమకొండ ఆధ్వర్యంలో ఉచిత క్యాంప్ నిర్వహించారు. ఆదివారం హంటర్ రోడ్డు లోపల భద్రకాళీ బందు దగ్గర కడాయి డ్రైవ్ ఇన్‌లో రోటరీ ఫ్యామిలీ సభ్యులందరికీ ఉచిత హెల్త్ చెకప్ చేసారు. క్లబ్ ప్రెసిడెంట్ అన్నం రవీంద్రనాథ్, సెక్రటరీ శిరీష్ కుమార్, ట్రెజరర్ గంగోజుల నరేష్ ఆధ్వర్యంలో క్యాంపు ఏర్పాటు చేసారు. ఫ్రీ హెల్త్ క్యాంపులో సుమారు 70రోటరీ కుటుంబాలు పాల్గొన్నారు. శరత్ మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ టీమ్ వైద్యులు డాక్టర్ శరత్ కుమార్, శ్రీచక్ర హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వేముల ప్రసాద్ రావు, డాక్టర్ ప్రసాద్, మెడ్ హెల్త్ అండ్ ఐవిఎఫ్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మానస, డాక్టర్ శ్రీపాల్, డాక్టర్ రాజేశ్వర చారీ ఫిజిషియన్, డాక్టర్ రిదిమ ఇతర రోటరీ డాక్టర్లు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు చేసారు. మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ స్పాన్సర్ బి. నరసింహారెడ్డి అందించారు. డాక్టర్ వేముల ప్రసాద్ రావు, డాక్టర్ దివ్వ మాట్లాడుతూ డయాబెటిస్, జనరల్ ఫిజిషియన్ గురించి రోటరీ సభ్యులకు వివరించారు.రోటరీ సభ్యులు సూర్య సతీష్, విజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, మైపాల్ రెడ్డి తదితరసభ్యులు పాల్గొన్నారు.

## మరో గ్రంథాలయ ఉద్యమానికి సహకారం



ప్రజాపక్షం/ నర్సంపేట : లీడ్ లైబ్రరి ఆధ్వర్యంలో మరో గ్రంథాలయ ఉద్యమ కర్తలు కాసుల రవి కుమార్, మంచికంటి తెలంగాణ వ్యాప్తంగా గ్రంథాలయఉద్యమ యాత్రకు శ్రీకారం చుట్టారు. తెలంగాణలోని స్వచ్ఛంద గ్రంథాలయాలను సందర్శిస్తూ, విజ్ఞాన బండాగారాలను ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, గ్రామ గ్రామాన ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఈయాత్రను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రంథాలయ ఉద్యమ యాత్రను సిద్దార్థ విద్యాసంస్థల అధినేత కందిగోపాల్‌రెడ్డి, ప్రయుఖ వైద్యులు జయుడు, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావులు ఆదివారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మరో గ్రంథాల ఉద్యమానికి పౌరులందరూ తమ సహకారాన్ని అందించాలని న్నారు. జీజుల సాగర్, ఉపాధ్యాయులు రఘుపతి, లీడ్‌గ్రంథాలయ నిర్వాహకులు శోభరాణి, సాంబయ్య, శివ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాపక్షం/హసన్‌పర్తి: మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంపాల మురళి ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్‌పర్తి ఫ్యాక్స్ మాజీ ఛైర్మన్ తోకల లక్ష్మారెడ్డి మృతిచెందిన జంపాల మురళి చిత్రపటానికి నివాళులర్పించారు. రూ. 5000 ఆర్థిసాయం అందజేశారు. రాజీవ్‌గాంధీ యూత్ కాంగ్రెస్ నాయకులు తోకల జగన్మోహన్ రెడ్డి, మాజీ గ్రామాధ్యక్షుడు వల్లాల క్రాంతికుమార్, బాషబోయిన ఓదేలు, కాంగ్రెస్ నాయకులు బండారి సురేష్, గిన్నారపు బిక్షపతి, గుజ్జుల నరేందర్, నక్క రాజు, గిన్నారపు రవీందర్, బొక్క హరిబాబు, జంపాల శ్రీనివాస్, జంపాల వెంకటేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబోయ్ అదనపు వసూళ్లు!

### ఒక్కో గ్యాస్ సిలిండర్‌పై రూ.30 నుండి 50వరకు దండుకుంటున్నారు

### పట్టించుకోని అధికారులు



ప్రజాపక్షం/ఆత్మకూరు : ఒకవైపు వంట గ్యాస్ సిలిండర్ ధరలు పేద వారికి అందుబాటులో లేకుండా ఉండగా మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా గ్యాస్ ఏజెన్సీల సరఫరా బాయ్స్ అదనంగా రూ.30 నుండి 50 వరకు వసూలు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.మండలంలోని గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు సరఫరా బాయ్స్ ద్వారా ఈ మొత్తాన్ని అదనంగా వసూలు చేయిస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. గ్యాస్ ఏజెన్సీల డెలివరి బాయ్స్‌కు ప్రభుత్వ ఏజెన్సీ కమీషన్, డెలివరి చార్జీలు ప్రభుత్వం అందిస్తున్నది. అయినా ప్రతి ఏజెన్సీ మాత్రం సిలిండర్ ధరకు అదనంగా రవాణా చర్జీల పేరుతో అదనంగా రూ.30 నుండి 50 వరకు వసూలు చేస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ఏజెన్సీల నిర్వాహకులు దూరంతో సంబంధం లేకుండా అన్ని ప్రాంతాలలో ఈ వసూళ్లకు పాల్పడుతున్నారని చెబుతున్నారు. అయినప్పటికీ సివిల్ సప్లై అధికారులు మాత్రం దీనిపు పట్టింపు లేకుండా ఉన్నారని ఆరోపిస్తున్నారు. ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్, బిపీసీఎల్, హెచ్‌పిసిఎల్ కంపెనీలకు చెందిన నిర్వాహకులు ప్రజల నివాసాలకు దూరంగా గౌడౌన్‌లు ఏర్పాటు చేసుకుని సిలిండర్‌లను సరఫరా చేయాలి. అలాగే 5 కిలోమీటర్ల దూరం వరకు ఎలాంటి రుసుం తీసుకోకుండా సరఫరా చేయాలిగోదాం వద్దకే వెళ్లి వినియోగదారులు సిలిండర్ తీసుకుంటే రూ.12 లబ్దిదారునికి తగ్గించి ఇవ్వాలి. అలాగే 16 కిలోమీటర్ల వరకు అదనంగ రూ.10, 30 కిలోమీటర్ల వరకు అదనంగా రూ.15 మాత్రమే వసూలు చేయాలి. కానీ నిర్వాహకులు మాత్రం అధిక వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయమై జిల్లా సివిల్ సప్లై అధికారులు స్పందించి డెలివరీ బాయ్స్ దందాను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఆరు గ్యారంటీలే గెలిపిస్తాయ్

### మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ పాషా

ప్రజాపక్షం/కౌడిపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి నీలం మధు రెండు లక్షల మెజార్టీతో గెలుస్తారాని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ పాష తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం రోజు కౌడిపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి పూర్తిగా అమలు చేశారని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి రాష్ట్రంలో అధికారంలో తెచ్చారని రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త గ్రామంలలో మెదక్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు బీసీ బిడ్డ ను గెలుపునకు పనిచేశారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రెండు లక్షల పైగా మెజారిటీతో నీలం మధు గెలుపొందడం ఖాయమని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో మండలంలోని ప్రతి కార్యకర్త గ్రామాలలో మెజారిటీ కోసం కష్టపడి పనిచేయడం జరిగిందని కౌడిపల్లి మండలం నుంచి మంచి మెజార్టీని అందిస్తామని, మెదక్ జిల్లా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారన్నారు. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.

## 'జనగామ'కు చాకలి ఐలమ్మ పేరు కోసం..



ప్రజాపక్షం/లింగాలఘణపురం: చారిత్రక నేపథ్యం ఉన్న జనగామ జిల్లాకు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని తెలంగాన రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మధార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని నవాబుపేట్ తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడుతూ సాయుధ రైతాంగ పోరాటానికి ప్రాణాలు ఎదురొడ్డి పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. చారిత్రక నేపథ్యమున్న జనగామ ప్రాంతానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ప్రభుత్వం పరిశీలించి ఐలమ్మ పేరును ప్రకటించాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఐలాపురం బిక్షపతి, ఉపాధ్యక్షులుగా పొదల సోమరాజు, కార్యదర్శిగా పొదల బిక్షపతి, సహాయ కార్యదర్శిగా ఐలపురం సోమయ్య, కమిటీ సభ్యులుగా పొదల రాజమణి, ఐలపురం రేష్మ, లోకుంట్లపద్మ,ఐలాపురంసోమయ్య, పొలాస రామ్మూర్తి, జ్యోతి రాములు, ఉదర సారయ్యపాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్



ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజవకర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జిల్లా వ్యాప్తంగా సోమవారం జరుగునుంది. ఈ మేరకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ వెల్లడించారు. జిల్లాలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగు చేపట్టనున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కేడిసిలోఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలోని పట్టభద్రుల ఓటర్లు తమఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిబంధనలు పాటిస్తూ ఓటు వేయాలని సూచించారు.

**మహబూబాబాద్‌లో 36 కేంద్రాల ఏర్పాటు**

**మహబూబాబాద్ :** జిల్లాలోని 18 మండల కేంద్రాల్లో 36 పోలింగు కేంద్రాలకు, జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ ఫాతిమా హైస్కూల్‌లో, డివిజన్ కేంద్రమైన తొర్రూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి అన్ని పోలింగు కేంద్రాలకు పోలింగు సామాగ్రి పంపిణీ చేశామని తెలిపారు. 8 రూట్లలో ఎనిమిది మంది సెక్టోరియల్ అధికారులను నియమించామని వివరించారు. 39 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఏపీవోలు, ఓపిఓలు 137 మంది పోలింగ్ అధికారులకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ఓటింగు సామాగ్రితో తరలించినట్లు కలెక్టర్ వివరించారు. మొత్తం 34,933 మంది ఓటర్లు ఉండగా అందులో 22,948 పురుషులు, 11,985 మంది మహిళలు ఉన్నారని పేర్కొన్నారు.

## జనగామ జిల్లాలో 27 పోలింగ్ కేంద్రాలు..

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. సోమవారం పోలింగ్ జరగనుంది. కాగా పోలింగ్ సామాగ్రిని ఆదివారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు తరలించారు. జనగామ జిల్లాలో 23వేల 419 మంది ఓటర్లు ఉండగా 27 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎన్నికల సామాగ్రి పంపిణీని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దగ్గరుండి పరిశీలించారు. జిల్లా కేంద్రంలో అత్యధికంగా పోలింగ్ కంద్రాలు ఉండగా మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేశారు. జనగామ రెవెన్యూ డివిజన్ పరిధిలో 17 పోలింగ్ కేంద్రాలు, స్టేషన్‌ఘనపూర్ డివిజన్ పరిధిలో 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 23వేల 419 ఓటర్లలో పురుష ఓటర్లు 14వేల 915 మంది ఉండగా మహిళ ఓటర్లు 8వేల 503 మంది ఉన్నారు.



**ఓటు వేసేందుకు 12 రకాల గుర్తింపు కార్డులు**

పట్టభద్రులు ఓటు వేసేందుకు 12 రకాల గుర్తింపు కార్డులకు అనుమతి ఉంది. ఆధార్‌కార్డు, ఎంజిఎన్ఆర్ఇజిఎ జాబ్ కార్డు, బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ వారు జారచేసే కార్డు, పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసే కార్డు, ఆరోగ్య భీమా కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్పీఆర్ కింద జారీ చేసే కార్డు, పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పోటోతో జారీ చేసే కార్డు, ప్రత్యేక వైకల్యం కార్డు లాంటి వాటితో ఓటు హక్కు వేసే అవకాశాలు ఉంటాయి.

**ఎన్నికలకు పూర్తి స్థాయి ఏర్పాట్లు : కలెక్టర్**

పట్టభద్రుల ఎన్నికలకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ తెలిపారు. ఎన్నికల సమాగ్రిని పూర్తిగా పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. చెక్ లిస్ట్ ఆదారంగా ఎన్నికల నిర్వాహణకు అవసరమైన సామాగ్రిని అత్యంత జాగ్రత్తగా పరిశీలించుకొని తీసుకెళ్లాలన్నారు. వాహనాల్లో పోలింగ్ సమాగ్రి తరలింపు ప్రక్రియను తనిఖీ చేశారు.

## ప్రభుత్వ ధరకే విక్రయం



ప్రజాపక్షం/శివ్వంపేట: గత కొన్ని సంవత్సరాలనుండి తాము పండించిన పంటలను చెంది గ్రామానికి చెందిన అంజిరెడ్డికే విక్రయిస్తున్నామని శివ్వంపేట, గూడూరు రైతులు ఆదివారం విలేఖరులతో తెలిపారు. రైతులు మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధరకే నగదు రూపాయలకు అంజిరెడ్డికివిక్రయించామన్నారు. అత్యవసర సమయాలలోఆదుకుంటాడనేఉద్దేశ్యంతోనే అంజిరెడ్డికి విక్రయిస్తామని తెలిపారు. రైతులు దేవసబోయిన మల్లేశ, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బ్యాగరి రాములు, గూడెపు నాగరాజు,బిక్షపతి, గూడెపు కిషన్, ఆంజనేయులు, కుమ్మరి రవి, గొల్ల నాగరాజు, జీ. నర్సిములు,బోయిని వీరమ్మ, చింతకింది భూమమ్మ, రవి పాల్గొన్నారు.

## 'సిద్దిపేట'లో 4659 మంది పట్టభద్రులు



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : నల్గొండ ఖమ్మువరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల పోలింగ్ కొరకు జిల్లాలోని కొమురవెల్లి, చేర్యాల, దూల్‌మిట్ట, మద్దూర్‌మండల కేంద్రాల్లో ఏర్పా టు చేసిన పోలింగ్ కేంద్రాలకు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ అధికారులు తరలివెళ్లారు. ఆదివారం సిద్దిపేట సమీకృత కలెక్టరేట్ డిస్టిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ అధికారులు, సిబ్బంది. పోలింగ్ సామాగ్రిని తీసుకొని ఆర్టీసి బస్సుల్లో పోలీసు బందోబస్తు మధ్యన తరలివెళ్లారు. ఆరుగురు పోలింగ్ ప్రిసిడింగ్ అధికారులు, ఆరుగురు అసిస్టెంట్ ప్రెసిడింగ్ అధికారులు,ఇతర పోలింగ్ అధికారులు, 12 మంది మైక్రో అబ్జర్వర్లు, వెళ్లారు. చేర్యాల మండల కేంద్రంలో రెండు పోలింగ్ బూత్‌లు, కొమురవెల్లి దూల్ మిట్ట, మద్దూర్ ఒక్కోక్కటిచొప్పున పోలింగ్ కేంద్రాలను ఏర్పా టు చేశారు. ఈనెల 27 సోమవారం ఉదయం 8గంటలకు పోలింగ్ ప్రారంభించి మధ్యాహ్నం 4 గంటలకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. ఈ నాలుగు మండలాల్లో మొత్తం 4659 పట్టభద్రుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన పోలింగ్ సిబ్బందిని అధికారులు ఏర్పాటు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్‌ను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అందించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మీకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు పూర్తి పోలింగ్ సామాగ్రితో చేరుకొన్ని పోలింగ్‌కు అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ ఎవో అబ్దుల్ రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ విధుల్లో సమన్వయం తప్పనిసరి

### వరంగల్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రావిణ్య



ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి: వరంగల్‌ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ విధులను బాధ్యాతాయుతంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రావిణ్య అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ (డిఆర్‌సి) సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి ప్రావిణ్య, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్‌ఓ శ్రీనివాస్‌లతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఏపిఓ, పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు , సెక్టోరల్, జోనల్ అధకిఆరులు పోలింగ్‌లో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ వద్ద 8 కౌంటర్లను ఏర్పాటుచేసి 59 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రి 11 రూట్స్ ద్వారా 22 లోకేషన్‌లలోని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలలో జిల్లాలో 71మంది పిఓలు, 71 మందిఏపిఓలు, 142మంది ఓపిఓలు, 71మంది మైక్రో అబ్జర్వర్లు, 11మంది సెక్టోరల్ అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. 52మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, పేపర్ బ్యాలెట్ ఓటింగ్ విధానంఅర్థమయ్యే రీతిలో ఓటర్లకు తెలియపర్చాలని పేర్కొన్నారు. ఒకరికి ఇచ్చిన ప్రాధాన్యత ఓటు నంబర్ తిరిగి అదే నంబర్ ఇతరులకు ఇవ్వకూడదని, అలా ఇస్తే ఆ ఓటు చెల్లుబాటు కాదన్నారు. సోమవారం ఉదయం 8గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, జడ్పిసిఈఓ రామిరెడ్డి, కలెక్టర్ పరిపాలన అధికారి శ్రీకాంత్, కలెక్టరేట్ తహసీల్దార్ విశ్వనారాయణ, రమేష్, మంజూల, తహసీల్దార్ ఇక్బాల్, విజయసాగర్, రియాజోద్దీన్, సెక్టోరల్ జోనల్‌అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో తనిఖీలు



ప్రజాపక్షం/రఘునాథపల్లి: నేడు జరుగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్ యాదవ్ కోరారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్ యాదవ్, ఎస్ఐ నరేష్‌తో కలిసి తనిఖీ నిర్వహించారు. అనంతరం పోలీస్ భద్రత నడుమ బ్యాలెట్ బాక్సులను, బ్యాలెట్ పత్రాలను పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో తహశిల్దార్ పురం యుగేందర్, పోలీసులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టి నాయకుడు ఐలయ్య ఆదివారం మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టి గ్రామశాఖ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బెల్లి దేవేందర్, కార్యదర్శి అనుముల మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, యూత్ అధ్యక్షుడు బెల్లి రాజు, బోరెడ్డి మధుసూధన్ రెడ్డి, బెల్లి సంపత్, బెల్లి సతీష్ రెడ్డి, సమ్మయ్య, చిక్కుడు ఉప్పలయ్య, గుగ్గిల్ల కళ్యాణ్, ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 'భూపాలపల్లి'లో 16 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : 27వ తేదీన జరగబోయే ఖమ్మంవరంగల్‌నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాసనమండలి పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి నిర్వహించు విధులపై పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేశామని, మెటీరియల్ పరిశీలించుకున్న సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లినట్లు తెలిపారు. సోమవారం జరుగనున్న పట్టభద్రుల ఉప ఎన్నికలలో జిల్లాలో 8 వేల మంది పురుషులు, 4535 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారని ఆయన తెలిపారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో 19 మంది పీఓలు, 19 మంది ఏపీవోలు, 38 మంది ఓపిఓలు, 19 మైక్రో అబ్జర్వర్స్, నలుగురు సెక్టార్ అధికారులు, నలుగురు రూట్ అధికారులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదు వాహనాల్లో పటిష్ఠ పోలీస్ భద్రత మధ్య ఐదు వాహనాల్లో పోలింగ్ మెటీరియల్ పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. బరిలో 52 మంది అభ్యర్థులు ఉన్నారని ఒకరికి ఇచ్చినప్రాధాన్యత ఓటు నంబర్ తిరిగి అదే నంబర్ మళ్ళీ ఇంకొకరికి ఇవ్వకూడదని అలా ఇస్తే ఆ ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 7 మండలాలలో 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణ రావు, డిఆర్డీఓ నరేష్, సిపిఓ శామ్యూల్, మత్స్య శాఖ అధికారి అవినాష్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల వేతనాలు పెంపు

ప్రజాపక్షం/బోథ్ : బీడీ కార్మికులకు మే 25 నుంచి వేతనాలు, కూలీ ధరలు పెంచడం జరిగిందని బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవర్ధన్ పేర్కొన్నారు. పనిచేస్తున్న కార్మికులు ప్యాకర్లకు ప్రస్తుతం ఉన్న వేతనం పై 1700 వందల రూపాయలు పెంచడం జరిగిందని అన్నారు. ఇక 1000 బీడీ లకు గాను నాలుగు వందల రూపాయల 25 పైసలు పెంచడం జరిగిందని తెలిపారు. తెలంగాణ బీడీ మ్యానుప్యాక్చర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర బీడీ కార్మిక సంఘాల ప్రతినిధులతో జరిగిన ఒప్పందంలో ఈ నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

## నేడు కోటిలింగాలలో టెండర్ల బహిరంగ వేలం

ప్రజాపక్షం / వెల్గటూర్ : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కోటి లింగాల ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం దేవస్థాన ప్రాంగణంలో నేడు సోమ వారం ఉదయం పది గంటలకు కొబ్బరికాయలు, పూజ సామాగ్రి అమ్ము కునే హక్కు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కునకు టెండర్లు నిర్వహిం చబడునని, ఇట్టి వేలంలో పాల్గొనే వారు కొబ్బరి కాయలు, పూజ సామాగ్రి అమ్ముకునే హక్కునకు డిపాజిట్ 3,00,000రూ.లు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కునకు డిపాజిట్ 30,000రూ.లు చెల్లించాల్సి ఉంటుం దని ఈవో కాంతా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వాణిజ్య అవసరాల నిమిత్తం మట్టి తరలింపునకు అనుమతి

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : వాణిజ్య అవసరాల నిమిత్తం మూడు చెరు వుల నుండి మట్టి తరలింపుకు అనుమతి మంజూరు చేశామని రామగుండం నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శరత్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండలంలోని మూర్మూరు గ్రామంలో ఉన్న ముర్మూరు చెరువు పూడిక తీత పనులలో భాగంగా మట్టిని వాణిజ్య అవసరాల నిమిత్తం తీసుకొనుటకు ఎస్.హెచ్.ఆర్ బ్రిక్స్, ఏ.ఎస్.ఆర్ బ్రిక్స్ లకు, అదేవిధంగారామగుండం మండలం అల్లూరు గ్రామంలోని అల్లూరి ఊర చెరువు మట్టిని ఎం.ఎస్.బి. బ్రిక్స్ వారికి, పాలకుర్తి మండలంలోని ఈసల తక్కలపల్లి గ్రామంలోని పెద్ద చెరువు (ఈసల చెరువు) మట్టిని వాణిజ్య అవసరాల నిమిత్తం తీసుకొనుటకు శ్రీ దుర్గా దేవి బ్రిక్స్ వారికి అనుమతి మంజూరు చేశామని రామగుండం నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆ ప్రకటనలో పేర్కొ న్నారు.

## కార్యకర్తలకు కష్టం వస్తే అండగా ఉంటా



ప్రజాపక్షం/ జైపూర్ : కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటానని, కార్యకర్తలకు కష్టం వస్తే వారికి అండగా ఉండి ఆదుకుంటానని పెద్దపల్లి పార్లమెంట్ ఎంపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జైపూర్ మండలంలోని వేలాలగ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సిగ్గం సంతోష్ కుటుంబాన్ని కలిసి అభినందించారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల సమయంలో సంతోష్ భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం మండలంలోని అన్ని గ్రామాలను తిరుగుతూ మండలంలో భారతీయ జనతా పార్టీకి ప్రజలలో ఆదరణ తీసుకురావడం జరిగిందన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను కన్న కొడుకు లాగా కడుపులో పెట్టు కొని చూసుకుంటామని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు గొప్ప నాయకులుగా ఎదగవలసిన అవ సరం ఉందని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు దూట రాజ్ కుమార్, ఒబిసి మండల అధ్య క్షుడు తిరుపతి గౌడ్, నేతకాని సంఘం మండల అధ్యక్షుడు మొగిలి, నేతకాని సంఘం మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు జనగామ మంగ తదితరులు పాల్గొ న్నారు.

## సూత్రధారులపై కేసులు పెట్టకుండా సమస్య పక్కదారి : రావుల రాంనాథ్



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్మల్,బైంసాలో గతంలో మున్సిపల్ కమిషనర్ గా పని చేసిన ఇద్దరినీ సస్పెండ్ చేయడం జరి గింది తెలిసిందేనని బిజెపి రాష్ట్ర నాయ కులు రావుల రామనాథ అన్నారు.ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ మున్సిపాలిటీలలో పారిశుద్ధ కార్మికుల పేరుతో 44 మంది ఉద్యోగు లకు ఉద్యోగం కల్పిస్తామని లక్షలాది రూపాయలు వసూలు చేసి అవినీతికి పాల్పడడం జరిగింది.ఈ విషయంలో బిజెపి మొదటగా ఆందోళన చేపట్టి ఈ అవినీతిని బయటకు తీసుకురాగా అప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు కానీ కోర్టు ఈ సమస్యకు బాధ్యుడైన నిర్మల్ జిల్లా కలెక్టర్ ను నెల రోజులు జైలు శిక్ష విధించడం తెలిసిన విష యమే అదేవిధంగా ఇద్దరు కమిషనర్లను సస్పెండ్ చేసి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపు వేసుకోవడం జరుగుతున్నది కానీ దీని వెనుక ఉన్న అసలు సూత్రధారులను అరెస్టు చేయకుండా వారి మీద కేసులు పెట్టకుండా సమ స్యను పక్కదారి పట్టించడం జరుగుతున్నది దీనికి మునిసిపల్ చైర్మన్ గంద్ర ఈశ్వర్ మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి లు బాధ్యులు కానీ కేవలం అధికా రుల మీద చర్యలు తీసుకొని అవినీతి నాయకులను ముట్టుకోకుండా వారిని వదిలి వేయడం వెనుక మతలబ్ ఏమిటి స్వయంగా మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ సొంత పార్టీ కౌన్సిలర్ ముందు తన ఆవేదనను వెలుబుచ్చుతూ నేనొ క్కడినే బాధ్యుడిని కాను మంత్రి కలక్టర్,కమిషనర్ అందరికీ డబ్బులు ఇచ్చాను.కానీ నన్ను ఒక్కడినే బలి చేస్తున్నారని వాపోవడం జరిగింది.కానీ జరిగిన పరిణామాల తర్వాత మున్సిపల్ చైర్మన్ మాజీ మంత్రి ఇద్దరు కాంగ్రెస్ పార్టీలో చేరడం వీళ్లిద్దరిని ఈ అవినీతి నుంచి కాపాడడం జరుగు తున్నది కాంగ్రెస్ పార్టీలో చేరితే కడిగిన ముత్యంలా తయారయ్యారా రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వీళ్లిద్దరి మీద కూడా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది అదేవిధంగా నిరుద్యోగుల వద్ద వసూలు చేసిన డబ్బులు వాపసిపించి వాళ్ళందరికీ న్యాయం చేయాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది అవినీతి నాయకులందరూ కాంగ్రెస్ పార్టీలో చేరి నిజాయతీపరులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు.కుంభకోణాల పార్టీ కాంగ్రెస్ తప్పుడు విధానాలు మానుకుంటే రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని కాంగ్రెస్ ను హెచ్చరించడం జరుగుతుందన్నారు.

## 28 నుండి ఓపెన్ డిగ్రీ పరీక్షలు

ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూని వర్సిటీ సెమిస్టర్1 పరీక్షలు ఈ నెల 28 నుండి ప్రారంభమవుతాయని కళా శాల కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. పరీక్షలు వ్రాసే విద్యార్థులు హాల్ టికెట్ ఆన్ లైన్ లో డౌన్ లోడ్ చేసు కోవచ్చని తెలిపారు. పరీక్షకు వచ్చేటపుడు హాల్ టికెట్ తో పాటు ఏదైన గుర్తింపు కార్డ్ తప్పకుండా తీసుకు రావాలని లేని పక్షంలో పరీక్షలు వ్రాయ దానికి అనుమతించబోమని అన్నారు.

# ఆర్థిక స్వావలంబన.. స్వయం అభివృద్ధికి శ్రీకారం

### ట్రాన్స్ జెండర్స్ ఉపాధికి బాటలు
### త్వరలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు చర్యలు



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : రాష్ట్రంలోనే ప్ర థమంగా ట్రాన్స్ జెండర్ల ఆర్థిక స్వావలంబన, స్వయం అభివృద్ధికి ప్రభుత్వం జనవరిలో ప్రతిపాదనలకు శ్రీకా రం చుట్టింది. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు.. ఆత్మవి శ్వాసంతో ముందుకు వెళ్లేందుకు మార్గం సుగమం అ యింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పెట్రోల్ పంప్ త్వరలో ఏర్పాటు కానుంది. జిల్లాలోని ట్రాన్స్ జెండర్లకు మంచి అవకాశాలు అందించేందుకు పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించడం జరిగింది. అనంతరం ఫిబ్రవరి మాసంలో నిర్వహించిన జిల్లా అభి వృద్ధి సమీక్ష సమావేశంలో ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టితో వేగవంతంగా పూర్తి చేయాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. వీహబ్‌తో ఒప్పందం. ట్రాన్స్ జెండర్లకు సమాన అవకాశాల చట్టం ప్రకారం రా జన్న సిరిసిల్ల జిల్లా యంత్రాంగం కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు వారి సంక్షేమానికి కృషి చేస్తు న్నది. జిల్లాలో ఇప్పటివరకు 25 మంది ట్రాన్స్ జెండ ర్లకు గుర్తింపు కార్డులు జారీ చేశారు. వారి స్వయం ఉపాధి కోసం వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు వీహబ్ తో ఒప్పందం చేసుకోవడం జరుగుతున్నది.

#### పెట్రోల్ పంప్ ఏర్పాటుకు ఎన్ఓసి

ట్రాన్స్ జెండర్లు సమాజంలో మంచి అవకాశాలతో జీవిం చేందుకు.. అలాగే పునరావాసం కోసం దీర్ఘకాలిక లక్ష్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఒక పెట్రోల్ పంపు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. దీనికి సంబంధించిన నో అబ్జెక్షన్ సర్టిఫి కెట్ ఎన్ఓసి ఇవ్వడం జరిగింది. ఇండియన్ ఆయిల్ కంపెనీ వారు ఇక్కడ పెట్రోల్ పంప్‌ను మంజూరు చేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రం రెండో బైపాస్‌లోని వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వి.వింగ్ పార్కులో వీటికి సంబంధించిన నిర్మాణ కార్యక్రమాలు మొదలుపెట్టేం దుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కలెక్టర్ అనురాగ్ జయంతి పర్యవేక్షణలో కార్యక్రమాలు చురుగ్గా కొనసా గుతున్నాయి. ప్రస్తుతం నిర్మాణ దశలో ఈ కార్యక్ర మాలు ఉన్నాయి.

#### రూ.మూడు కోట్ల వ్యయం

పెట్రోల్ పంపు ను దాదాపు రూ.మూడు కోట్ల వ్యయంతో నిర్మించబోతున్నారు. దీని నిర్మాణంతో ఈ పంప్ లో 15 మంది ట్రాన్స్ జెండర్ల కు ప్రత్యక్ష ఉపాధి లభించనుండగా, మరో పదిమందికి పరోక్షంగా ఉపాధి లభించే అవకాశాలు ఉన్నాయి. ఇందులో భాగంగా జిల్లాలోని ట్రాన్స్ జెండర్ల కు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పూజారి గౌతమి అవగాహన కార్యక్రమాలను ఇటీవల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించారు. పెట్రోల్ పంప్ నిర్వహణ పై ట్రాన్స్ జెండర్ల కు త్వరలో శిక్షణ కార్యక్రమాలు చేపట్టను న్నారు. ఈ మేరకు జిల్లా సంక్షేమ అధికారి నోడల్ ఆఫీ సర్ లక్ష్మీరాజం ప్రణాళిక రూపొందిస్తున్నారు.

#### శాశ్వత ఉపాధికి మార్గం




బీ.మధుషా, సిరిసిల్ల జిల్లా అధికారులు మాకు ఉపాధి కల్పించేందుకు పెట్రోల్ పంప్ ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై ఇటి వల సమావేశం నిర్వహిం చారు. మాకు శాశ్వ తంగా పని దొరుకు తుంది. ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుంది. దీనిని సద్వినియోగం చేసు కుంటాం.

#### ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తాం




ఇండియన్ ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయడంతో మేము ఆర్థికంగా నిలదొక్కు కునేందుకు మంచి అవ కాశం వచ్చిందని సుప్రియ అన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లేందుకు మార్గం ఏర్పడింది. మిగితా ట్రాన్స్ జెండర్ల కు మేము మార్గదర్శకులుగా నిలుస్తాం.

#### చట్టం స్ఫూర్తితో ముందుకు వెళదాం.

**లక్ష్మీరాజం, జిల్లా సంక్షేమ అధికారి నోడల్ ఆఫీసర్**

ట్రాన్స్ జెండర్ ల కోసం భారత ప్రభుత్వం తీసుకొచ్చిన సమాన అవకాశాల చట్టం 2019 ప్రకారం జిల్లా మెజి స్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లాలో పలు వినూత్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. వారి జెండర్ సెన్సిటివిటీని వారు ఆశించిన విధంగా నమోదు చేయ డానికి వారి లింగ మార్పిడి విషయంలో ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం వారికి ఐడి కార్డులు ఇష్యూ చేస్తున్నాము. అలాగే వారికి శాశ్వత ఉపాధి కోసం జనవరి లో ప్రభుత్వం నుంచి వచ్చిన సూచనలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మార్గదర్శకత్వం లో వారిని శిక్షణకు కూడా పంపించడం జరుగుతుంది.

## కడం పోలీస్ స్టేషన్ సందర్శన

ప్రజాపక్షం/కడెం : కడం పోలీస్ స్టేషను ఆయన సందర్శించి,ఠాణాకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి భరోసానివ్వాలని డీఎస్పీ గంగారెడ్డి అన్నారు. పలు రికార్డులను పరిశీ లించారు. అనంతరం ఇటీవల నమోదైన కేసులు, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో రికార్డుల నిర్వహణ, పోలీస్ స్టేషన్ ఆవరణ, గార్డెన్, పోలీస్ స్టేషన్ నిర్వహణ బాగుందని, ఎంపి ఎలెక్షన్‌లో విధులు సక్రమంగా నిర్వహించినందుకు ఎస్.ఐను సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఖానాపూర్ సీఐ సైదారావు, ఎస్సై.ఎం.కృష్ణ సాగర్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రంలో భారీ స్థాయిలో ఉద్యోగుల బదిలీలు?

### తహసీల్దార్ నుండి ఐఎఎస్ దాకా...
### బదిలీల్లో ఇంటిలిజెన్స్ నివేదికలు ప్రామాణికం
### సిద్ధమవుతున్న బదిలీల చిట్టా?
### కోడ్ ముగియగానే ముహూర్తం?

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికలు పూర్తవ్వడంతో ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిస్థాయిలో పరిపాలనపైనే దృష్టి సారించింది. ప్రభుత్వ శాఖల్లో సుదీర్ఘకాలంగా ఒకే చోట పాతుకుపో యిన అధికారులు, ఉద్యోగులకు స్థానచలనం కలిగించ నున్నట్లు తెలుస్తుంది. ఆ స్థానాల్లో సమర్థులైన అధికారు లను నియమించి ప్రజాపాలన ప్రజలకు చేరువ చేసేం దుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఇందుకోసం పాల నయంత్రాంగంలో తహశీల్దార్ మొదలు సీనియర్ ఐఏ ఎస్ అధికారి దాకా అన్ని స్థాయిల్లో భారీ బదిలీలకు కస రత్తు చేస్తున్నట్లు అత్యంత విశ్వశనీయ వర్గాల సమా చారం. జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ పూర్తయి, ఎన్నికల కోడ్ ముగియగానే ప్రభుత్వ యంత్రాంగంలో బదిలీల ఉత్తర్వులు వెలువడతాయని అధికార వర్గాల ద్వారా తెలుస్తుంది. ఇప్పటికే ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం చర్చించినట్లు తెలుస్తుంది. దీంతో పాటు ప్రభుత్వం బదిలీలపై ఇంటిలిజెన్సి నివేదికలు తెప్పించుకున్నట్లు, బదిలీల చిట్టా సిద్ధం అవుతున్నట్లు తెలుస్తుంది.

#### అవినీతిపై ఫోకస్ పెట్టిన సర్కార్

రేవంత్ సర్కార్ అధికారంలోకి రాగానే అవినీతి నిరోధక శాఖ(ఏసిబి)ని బలోపేతం చేసింది. ఆ శాఖలో సమర్థులై న అధికారులతో పాటు కోర్టుల్లో కేసులు బలంగా నిలబ డి, నిందితులకు శిక్షపడేలా పకడ్బందీ చార్జ్‌షీట్లు రుపొం దించే సిబ్బంది, నిందితులు బెయిల్ పిటిషన్‌తో కోర్టులను ఆశ్రయిస్తే, శక్తివంతమైన కౌంటర్ వేసే సామర్థ్యమున్న సిబ్బందిని ఎసిబికి తీసుకొచ్చింది. దీంతో కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చింది మొదలు అవినీతి అధికారులపై దా డులు పెరిగాయి. ఆదాయానికి మించి ఆస్తులున్న అధికా రుల అరెస్టులు కూడా పెరుగుతున్నాయి. కొన్ని శాఖల్లో ఉన్న అధికారులు మొదలు మధ్య స్థాయి అధికారులను బదిలీ చేయాలని రేవంత్ రెడ్డి సర్కారు నిశ్చయించినట్లు తెలుస్తుంది. గత ప్రభుత్వ హాయాంలో పలుమార్లు బదిలీ లు జరిగినా ఒకే చోట తిష్టవేసిన వారిపై సర్కారు ఇప్పుడు దృష్టిసారించింది. కొత్త జిల్లాల విభజన సమయంలోనూ ఆర్డర్ టు సర్వ్ కింద సర్దుబాట్లు జరిగినా కొందరు ఒకే చోట ఉండిపోయారని గుర్తించింది. నిబంధనల ప్రకారం రెండేళ్లకు మించి ఒకే చోట పని చేసేవారిని బదిలీ చేయాలి. ఈ క్రమంలో ఆర్థిక, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, పురపాలక, పట్టణాభివృద్ధి, వ్యవసాయం, విద్యుత్, పంచాయతీ రాజ్, రోడ్లు భవనాలు, రవాణాతో పాటు ఇలా అన్ని శాఖల్లో బదిలీలు చేపట్టేందుకు సర్కారు సిద్ధం అయినట్లు తెలుస్తుంది. పెద్ద సంఖ్యలో ఐపిఎస్‌లను బదిలీ చేయనున్నట్లు సమాచారం. పోలీస్ శాఖలో ఇన్స్పె క్టర్లు మొదలు ఎస్పీల దాకా, రెవెన్యూ శాఖలో తహశీ ల్దార్, ఆర్‌డివో, డిఆర్‌వో, కలెక్టర్‌ల వరకు బదిలీలు ఉండ నున్నట్లు తెలుస్తుంది. పంచాయతీ రాజ్ శాఖలో ఎక్స్‌టె న్షన్ అధికారులతో పాటు డివిజనల్ పంచాయతీ ఆఫీ సర్లు, జిల్లా పంచాయతీ ఆఫీసర్లు(డిపివో) జిల్లా పరిషత్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్లకు స్థాన చలనం తప్పదని తెలు స్తుంది. అలాగే స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలో కొంత మంది సబ్ రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లు, డిఐజిలను బదిలీ చేయనున్నట్లు సమాచారం. ఈ శాఖలో 2023 ఆగస్టులో భారీ స్థాయిలో బదిలీలు జరిగాయి. కొంత మంది సబ్ రిజిస్ట్రార్లు, కింది స్థాయిలో అధికారుల బదిలీలు జరగక పోవడంతో వీరి వల్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు చెడ్డ పేరు వస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటివారిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని సమాచారం. వీటితో పాటు ఇంటెలిజెన్స్ నివేదికలు, ఉద్యోగ సంఘాల నేతలతో అంతర్గత చర్చలు జరిగిన సమయంలో సేకరించిన వివ రాలను తాజా బదిలీల్లో పరిగణనలోకి తీసుకునే అవకా శాలు ఉన్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తుంది.

# నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై పోలీసులు కొరడా

### ఎస్పి అఖిల్ మహాజన్

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : జిల్లాలో ప్రభు త్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మోసా లకు పాల్పడుతున్న నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై శనివారం రోజున సాయంత్రం సిరిసిల్ల ఎస్పి అఖిల్ మహాజన్ ఆధ్వ ర్యంలో జిల్లా వ్యాప్తంగా టీమ్ లగా ఏర్పడి ఆకస్మిక తని ఖీలు నిర్వహించగా తంగాలపల్లి మండలం సారాంపెల్లి గ్రామానికి చెందిన 1 మహమ్మద్ మహబూబ్ తండ్రి హుస్సేన్ వయస్సు 53 రుద్రంగి మాండలం కేంద్రానికి చెందిన బొండు అంజయ్య, తండ్రి పోషయ్య వయస్సు 55 గంబిరావుపేట్ మండలం నర్మల గ్రామానికి చెందిన ఓరగంటి రాములు, తండ్రి సాయిలు వయస్సు (39)పై 03 కేసులు నమోదు చేయడం జరిగిందని, నకిలీ వీసాలు ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం వెళ్ళే వారిని మోసం చేస్తే పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగు తుందని ఈసందర్భంగా జిల్లా ఎస్పి హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఎస్పి మాట్లాడారు. జిల్లాలో నకిలీ గల్ఫ్



ఏజెంట్స్ విజిట్ వీసాలపై జిల్లాలో ఉన్న నిరుద్యోగులని టార్గెట్ చేసి వారి నుండి అధిక మొత్తంలో డబ్బులు తీసు కొని మాయ మాటలు చెప్పి ఇక్కడి నుండి గల్ఫ్ దేశాలకి పంపిస్తారు. అక్కడికి అప్పులు చేసి వెళ్లిన తరువాత కంపనీ వీసా కాదని తెలిసి దేశం కానీ దేశంలో ఎం చేయాలో తెలి యక అష్ట కష్టాలు పడి స్వదేశానికి తిరుగు ప్రయాణం అవడం లేదా అక్కడే ఏదో చిన్న చితక కూలి పని చేసుకో వడం వంటివి జరుగుతునాయని, అయితే ఎవరైతే ఏజె న్సీల లేదా ఏజెంట్ల చేతిలో మోసపోయారో వారు నేరుగా పోలిసులకు ఫిర్యాదు చేస్తే ఆ ఫిర్యాదుపై తగిన రీతిలో విచారణ జరిపి నేరం రుజువు అయితే సదరు ఏజెంట్ పై కేసు నమోదు చేయడం జరుగుతుందని, జిల్లాలో గత సంవత్సరం 43 కేసులు, ఈ సంవత్సరం 19 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిం దని తెలిపారు. విదేశాల్లో ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం వెల్లేవారు నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవ ద్దని,జిల్లాలో ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళు వారు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించి, వారి ద్వారానే వీసాలు పొందవలసిందిగా సూచించారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసు కొనుటకు గాను పోలీస్ శాఖ వారిని సంప్రదించవచ్చని సూచించారు. జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోస పోయిన, విదేశాలకు పంపిస్తా అని డబ్బులు తీసుకొని , పాస్పోర్ట్ తూసుకోని పంపకుండా మోసం చేసిన, నకిలీ గల్ఫ్ ఏజెంట్ల కి సంబంధించిన సమాచారం ఉంటే సమా చారం అందించాలని ఎస్ పి కోరారు.

## సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు నమ్మవద్దు

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : జిల్లాలో వివిధ సోషల్ మీడియా మాధ్యమాల్లో తన పేరిట వచ్చే తప్పుడు కథనాలను, 94755455869 గల ఫోన్ నెంబర్ నుండి వచ్చే మోసపూరిత వాట్సాప్ మేసేజ్ లను జిల్లా అధికా రులు, సిబ్బంది, ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ అను రాగ్ జయంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. జిల్లా కలెక్టర్ పేరిట మోసపూరిత మేసేజ్ లు, పలు తప్పుడు కథనాలు, వాట్సాప్, ఫేస్ బుక్ మరియు వివిధ సోషల్ మీడియాల్లో ప్రచారం అవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు, ప్రజలు వీటిని ఎవరూ నమ్మవద్దని అలాగే ఈలాంటి మేసేజ్ లు సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# కాగజ్ నగర్‌లో ఆపరేషన్ ‘చబూత్ర’

ప్రజాపక్షం/కాగజ్ నగర్ : కాగజ్ నగర్ లో రా త్రిపూట జులాయిల ఆగడాలను అరికట్టడమే ల క్ష్యంగా పోలీసులు ఆపరేషన్ చబుత్ర చేపట్టారు. శనివారం రాత్రి కాగజ్ నగర్ డిఎస్పి కరుణాకర్ ఆ ధ్వర్యంలో సుమారు 50మంది సిబ్బంది పెట్రో లింగ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మ ద్యం సేవించడం, మద్యం సేవించి వాహనాలు న డపడం, అర్ధరాత్రి జులాయిగా తిరగడం, వీధుల్లో అడ్డాలు వేసే యువకులే లక్ష్యంగా ఈ కార్య క్రమం కొనసాగింది. పట్టణంలోని ఆయా ప్రాం తాల్లో బైక్‌లపై తిరుగుతున్న యువకులను, రాత్రి



పూట ద్విచక్ర వాహనాలతో వేగంగా వెళుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. 30మంది యువకులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేష న్‌కు తరలించారు. అనంతరం వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాగజ్ నగర్ డిఎస్పి కరుణాకర్ మాట్లాడుతూ అకారణంగా ఎలాంటి పని లేకుండా రాత్రి పూట తిరుగుతున్న వారిపై చర్యలు తప్పవని, రాత్రి 10గంటల తర వాత ఎవరైనా యువకులు రోడ్లపై విన్యాసాలు చేస్తూ గుంపులుగా కనబడితే వారిని అరెస్టు చేసి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండి రాత్రి వేళల్లో అకారణంగా బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ టౌన్ సిఐ శంకరయ్య, రూరల్ సిఐ రాంబాబు, ఎస్ఐలు అంజయ్య, రాజు, కొమురయ్య, రామన్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విత్తన దుకాణాల్లో తనిఖీలు



ప్రజాపక్షం/బోథ్ : బో థ్ మండల కేంద్రంలో ని పలు విత్తన దుకా ణాలను ఆదివారం బో థ్ సిఐ రమేష్, ఎస్ఐ బి.రాము విత్తనాలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా షాపులలోని రికార్డులను స్టాకు వివరా లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విత్తన దుకాణాలలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలు విక్రయించాలని అన్నారు. బ్లాకులో విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని అన్నారు. మండల కేంద్రం లోని మదుకర్ సీడ్స్ ఫర్టిలైజర్ విత్తన దుకాణాన్ని తనిఖీ చేశారు.

# భయం భయంగా రోడ్డు ప్రయాణం

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రం లో సంవత్సరానికి దాదాపుగా 19,000 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిలో 6,000 మందికి పైగా ప్రాణాలు కోల్పోతున్నారు, 19,000 మందికి పైగా గాయాల పాలవుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత రోడ్డు నెట్వర్క్ బాగా అభివృద్ధి చెందింది. సింగల్ లేన్ రోడ్లు డబల్ లేన్ రోడ్లు అయ్యాయి. కానీ రోడ్డు ప్రమాదాలు ఎందుకు తగ్గట్లేదు. దీనికి ప్రధాన కారణం మద్యం సేవించి వాహనం నడపటం. రోడ్డు ప్రక్కనే మద్యం షాపులు ఉండటం వల్ల, మద్యం తెచ్చుకో వడం చాల సులువు అవ్వడం వల్ల, వాహనదారుడు మద్యం సేవించి వాహనం నడిపి, తన ప్రాణాలనే కాకుండా ఎదుటి వాహనదారుని ప్రాణాలను కూడా బలి తీసుకుంటున్నాడు.జాతీయ/రాష్ట్ర రహదారికి మద్యం దుకాణం/ బార్ ఎంత దూరం లో ఉండాలి అని సుప్రీమ్ కోర్ట్ 2016 లో ఒక తీర్పును వెలువరించింది. దాన్ని అనుసరించి (1) మద్యం దుకాణం రోడ్డు నుండి కనపడ కూడదు.(2) మద్యం దుకాణం రోడ్డు నుండి కనీసం 500 మీటర్లు దూరంలో ఉండాలి. (3) 20,000 లకు పైగా జనాభా ఉన్న ప్రాంతంలో పైన పేర్కొన్న దూరం 220 మీటర్లకు తగ్గించింది.(4) అప్పటికే ఉన్న మద్యం దుకాణాలకు లైసెన్స్ టైం అయిపోయిన తర్వాత, మళ్ళీ లైసెన్స్ రెన్యువల్ చేయకూడదు. పై తీర్పును అనుస రించి, జాతీయ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ, 2017 ఏప్రిల్ లో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదే శాలు ఇవ్వడం జరిగింది.రోడ్డు ప్రక్కన ఉన్న మద్యం దుకాణాల గురించి 2021 లో, రాజ్య సభలో , జాతీయ రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖను ప్రశ్నించినపుడు, దానికి సమాధానంగా, మద్యం దుకా ణాల ఏర్పాటు, నిర్వహణ,తొలగింపు అన్నవి రాష్ట్ర ప్రభు త్వాల పరిధిలో ఉన్న అంశం, మాకు సంబంధం లేదు అని దాటవేత ధోరణిలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారు జవాబు ఇవ్వడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం, మరీ ముఖ్యంగా ఎక్సయిజ్ డిపార్ట్మెంట్ పై నిబంధలను తుంగలో త్రొక్కి లైసెన్స్ ఎలా ఇస్తున్నది.?ప్రతి సంవ త్సరం జరిగే రోడ్డు ప్రమాదాలలో 50 % ప్రమాదాలు




మద్యం సేవించి వాహనం నడిపటం వల్ల జరుగుతు న్నాయి. అంటే 3,000 ల మంది మృత్యువుకి ప్రత్యక్ష కారణం మద్యపానం తో వాహనం నడపడటమే,ఈ చావు లకు కారణం ఎవరు? బాధ్యత ఎవరిది? ఖచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎక్సయిజ్ శాఖనే,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా మేల్కొని ప్రస్తతం జాతీ య/రాష్ట్ర రహదారులపై ఉన్న మద్యం దుకాణాలని తీసి వేస్తే, మద్యపానం వల్ల జరిగే ప్రమాదాల్ని కనీసం సగా నికి తగ్గించిన వారవుతారు.మనం చేసే ఈ పని వల్ల ఒక్క ప్రాణం నిలబడ్డా ఆ సంతృప్తి చాలు కదా !

## మరమ్మతులు చేపట్టి విద్యుత్ అందించాలి

ప్రజాపక్షం / మల్లాపూర్ : మల్లాపూర్ మండలంలో శనివారం వీచిన భారీ ఈదురుగాలుల భీభత్సానికి ద్వంసమైన విద్యుత్ స్థంభాలను జగిత్యాల విద్యుత్ శాఖ అధికారి సత్యనారాయణ ఆదివారం పరిశీలిం చారు. ఈ మేరకు మల్లాపూర్, రత్నాపూర్, గొర్రెపల్లి, రాందాస్ పేట పరిధిలో జరిగిన నష్టాన్ని పరిశీలించి 11 కెవి పోల్స్ 18, హైటీ పోల్స్ 23 వరకు ధ్వంసం అయ్యాయని నష్టం విలువ 8లక్షల వరకు ఉంటుం దని అంచనా వేశారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మ త్తులు చేపట్టి విద్యుత్ వినియోగంలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట డిఈ తిరుపతి, ఏడిఈ శ్రీనివాస్, ఏఈ వినీత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### రెనోవా సెంచరీ ఆస్పత్రి ఎండి డాక్టర్ శ్రీధర్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రస్తుతం మహిళలు ఎదుర్కొంటున్న వ్యాధులలో అత్యంత భయంకరమైన క్యాన్సర్ అని రెనోవా సెంచరీ ఆస్పత్రి ఎండి డాక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. క్యాన్సర్‌ను మొదటిదశలోనే గుర్తిస్తే నిలువరించేందుకు వీలవుతుందన్నారు. రెనోవా సెంచరీ ఆస్పత్రి ఆధ్వర్యంలో గచ్చిబౌలిలో ఆదివారం 'మామోగ్రామ్,పాప్ స్మియర్ టెస్ట్ ఉచిత వైద్యపరీక్షలను' నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ తమ ఆస్పత్రి సామాజిక బాధ్యతగా అనేక వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని తెలిపారు.

## క్రీడాకారులకు హోప్ ఫౌండేషన్ ప్రోత్సాహం



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** గోవాలో జరిగిన ఇంటర్ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ క్రీడల్లో ప్రతిభ చూపించి పథకాలు సాధించిన క్రీడాకారులకు హోప్ ఫౌండేషన్ చైర్మేన్ కొండ విజయ్ కుమార్ సన్మానించి నగదు ప్రోత్సాహకం అందజేశారు. పిజెఆర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో కొండా విజయ్ మాట్లాడుతూ పిజెఆర్ స్టేడియంలో క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ అందజేస్తు పథకాలు సాధించేలా తయారు చేయడం అభినందనీయమని మార్షల్ ఆర్ట్స్ కోచ్ లక్ష్మ ణ్, సహ కోచ్‌లను అభినందించారు. కార్యక్రమంలో యోగా కోచ్ పుట్ట వినయ్ కుమార్ గౌడ్, రెడ్డి ప్రవీణ్ రెడ్డి, యోగా మహిళా కోచ్ విష్ణుప్రియ పాల్గొన్నారు.

## కాలనీల్లో సమస్యలు పరిష్కరిస్తా

### కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ప్రజాపక్షం/వనస్థలిపురం :** డివిజన్‌లోని గాంధీ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం కాలనీ వాసులు కార్పొరేటర్‌ను కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్ వివరించగా కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించారు. అనంతరం కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, కరెంటు స్తంబాలు, వీధి దీపాలు, త్రీ ఫేస్ కరెంట్ ఉన్న ప్రతి సమస్యను పరిష్కారం అయ్యే ప్రణాళిక సిద్ధం చేసి, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రతి సమస్యలను పరిష్కారించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, నరసింహారెడ్డి, ఆరిఫ్, ట్రెజరరీ లక్ష్మీనారాయణ, అడ్వైజర్ ప్రభాకర్ రావు, రామచంద్రరావు, శశిధర్, ఆగయ్యా, అప్పారావు, రామకృష్ణ, జయంత్, గిరి, రామారావు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవే.. మాధవసేవ




**ప్రజాపక్షం/నార్సింగి :** మానవ సేవే మాధవసేవ అని మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణా రెడ్డి, విఆర్ ఫర్ యు గ్రూప్ అధ్యక్షుడు బి.బాపూజీ అన్నారు. ఆదివారం మణికొండ మున్సిపల్ పరిధిలోని విఆర్ ఫర్‌యు గ్రూప్ మణికొండ ఆధ్వర్యంలో స్వర్ణ దేవాలయం సమీపంలో చల్లని మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విఆర్ ఫర్ యు గ్రూప్ సభ్యులు, స్థానిక నాయకులు బి.ప్రదీప్ రావు, సాంబశివరావు, ఎస్.రామసుబ్బయ్య, ఎస్.నాగేంద్రరావు, రంగా చారి, నాగభూషణం, కన్నయ్య, ప్రభావతి, మంజు అంగర్వాల్, లక్ష్మణ్, కాంతారావు, నాయుడు, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల మాటలు వింటే బంగారు భవిష్యత్ సాధ్యం




**ప్రజాపక్షం/షాబాద్:** గురువుల చెప్పిన మాటాలు వింటే ప్రతి ఒక్కరిది బంగారు భవిష్యత్ సాధ్యం పూర్వ విద్యార్థులు కొనియాడారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987–88 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం షాబాద్ మండల కేంద్రంలోని అన్‌మోల్ గార్డెన్ ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులకు విద్యాబోధన చేసిన గురువులు వీరస్వామి, లింగం యాదగిరిలకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతు 36 సంవత్సరాల క్రితం పాఠశాల స్థితిగతులు, అప్పటి విద్యార్థుల తీరు బాధలు, దుఃఖాలు అనేక విషయాలపై అందరూ కలిసి మాట్లాడుకున్నారు. పూర్వ విద్యార్థులు అందరం కలిసి మనం చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా సహాయ సహకారలు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/యాచారం :** మండల పరిధిలోని నందివనపర్తి పాఠశాలలో 1988–89 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆ సమ్మేళనం తుర్కయంజాల్‌లోని పిబిఆర్ కాన్ఫరేన్స్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న రోజుల్లో చేసుకున్న అల్లరి చిలిపితనాన్ని గుర్తు చేసుకున్నారు. తాము ఇప్పుడు ఏం చేస్తున్నాం తమ పిల్లల బాగోగుల గురించి చర్చించుకున్నారు. చిన్నపుడు చేసిన అల్లరి చిలిపితనాన్ని గుర్తు చేసుకున్నారు. చదువుకున్న రోజుల్లో చేసిన విషయాలను గుర్తు చేసుకున్నారు. అప్పడు పాఠాలు బోధించిన గురువులు గౌరవించుకున్నారు. వారికి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, రంగారెడ్డి, విజయ్‌నాథ్, ప్రవీణ్,అరుంధతి, వేణు,చారి, సద్గుణ,నర్మద్ద, జయసుధ, యాదగిరి, సింహయ్య,, జగదీష్ పాల్గొన్నారు.

## ఎపి టీచర్ అనుమానాస్పద మృతి



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రభుత్వ టీచర్ అనుమానాస్పదంగా మృతిచెందారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధి మియాపూర్‌లోని ఓయో లాడ్జిలో ఈ ఘటన చోటుచేసుకుంది. సంఘటన సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎపిలోని అనంతపురం జిల్లా రాయచోటిలో ప్రభుత్వఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జయప్రకాశ్ నారాయణ కూకట్ పల్లి బాలాజీనగర్‌లో ఉంటూ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నాడు. రాయచోటి వెళ్తున్నానని చెప్పి శనివారం కూకట్‌పల్లి నుంచి బయల్దేరిన జయప్రకాశ్. మియాపూర్ మదీనాగూడలోని ఓయో లాడ్జిలో రూమ్ తీసుకున్నాడు. అనంతరం విషం తీసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. జయప్రకాశ్ నారాయణకు ఇంకా వివాహం కాలేదని, ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు.

# ఉరుములు, మెరుపులు



### మహానగరంలో భారీవర్షం

### భీభత్సం సృష్టించిన ఈదురుగాలులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్‌లో పలుచోట్ల ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఉరుములు, మెరుపులతో భారీవర్షం కురుసింది. ఆదివారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమే పలు ప్రాంతాల్లో భారీవర్షం పడింది. నగరంలోని అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట, ఉప్పల్, నాగోల్, మన్సూరాబాద్, మల్కాజిగిరి, తుర్కయంజాల్ తదితర ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఎల్‌బినగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెంట్, కీసర, ఘట్కేసర్ ప్రాంతాల పరిధిలో ఈదురు గాలులు వీస్తూ ఉరుములతో కూడిన వర్షం పడింది. ఈదురుగాలులతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వనస్థలిపురంలో ఈదురు గాలులకు భారీ చెట్లు నేలకొరిగాయి. హయత్‌నగర్‌లో గాలికి రేకులు, గుడిసెల పైకప్పులు కొట్టుకుపోయాయి. మల్కాజిగిరి, తుర్కయాంజల్‌లో ఈదురుగాలులు వీచాయి. పలుచోట్ల పిడుగులుపడ్డాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి అధికారులు హెచ్చరికలు జారీచేశారు. సమస్యలపై 04021111111, 90001 13667 నెంబర్లలకు సంప్రదించేందుకు సూచించారు.

### నేల కూలిన విద్యుత్ స్తంభాలు..

**హైదరాబాద్ :** రాజధానిలో ఓ మోస్తారుగా వర్షం కురువగా..రాజధాని శివారు పలు జిల్లాల్లో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడి విద్యుత్ రంగానికి తీవ్ర నష్టం తెచ్చిపెట్టింది. విద్యుత్ స్తంభాలు, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కూలి కింద పడ్డాయి. వికారాబాద్ జిల్లాలో గాలి వాన భీభత్సాన్ని కురిపించి పలు విద్యుత్ స్థంభాలను నేల కూల్చింది. ఈ సమయంలో అప్రమత్తం అయిన అధికారులు విద్యుత్ కోతలు విధించి లైన్ల నుండి ఇబ్బందులు కల్గకుండా చూశారు. నాగర్‌కర్నూలు, యాదాద్రి జిల్లాల్లోనూ భారీగా ఈదురు గాలులు వీచి వర్షం కురవడంతో పోలాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌కు ఆనుకుని ఉన్న స్తంభాలు కూలి ట్రాన్‌ఫార్మర్‌పై పడ్డాయి. మహబూబ్‌నగర్ పట్టణంలోని 33/11 కెవి విద్యుత్ స్టేషన్‌లోను ట్రాన్స్‌ఫార్మర్ కనెక్షన్ ఉన్న లైన్లు నేల కూలగా, వనపర్తి పట్టణంలో విద్యుత్ లైన్ల స్తంభాలు నేల కూలడంతో అధికారులు అప్రమత్తం అయి వాటిని పునరుద్ధరించారు.

### రాజధానిలో అప్రమత్తంగా ఉండండి..

### ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్

మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్, గద్వాల్, వనపర్తి, యాదాద్రి, సంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ, మేడ్చల్ జిల్లాలలో ఆదివారం భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి పెద్దపెద్ద చెట్లు, చెట్లకొమ్మ విరిగి విద్యుత్ తీగలపైనా, స్తంభాలపై పడటంతో పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగిందని టిఎస్ ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ తెలిపారు. ఆయా ప్రభావిత జిల్లాల సూపెరింటెండింగ్ ఇంజినీర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని క్షేత్ర కార్యాలయాల్లో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈదురు గాలుల ప్రభావం కారణంగా జరిగిన ఇబ్బందులను పరిశీలించి వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించారు. కాగా ఇప్పటికే చాలావరకు 33 కేవీ, 11 కేవీ ఫీడర్లలో సరఫరా పునరుద్ధరించడం జరిగిందని అధికారులు తనకు తెలియజేశారన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎల్‌టి లైన్ల మరమ్మతు పనులు జరుగుతున్నాయని, వాటిని కూడా వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని అధికారులకు ఆదేశించినట్లు సిఎండి వెల్లడించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతి అధికారి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. సాధారణ ప్రజలు, వినియోగదారులు కింద, నేలమీద పడ్డ లైన్ల, స్తంభాల , ఇతర విద్యుత్ పరికరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా విద్యుత్ అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు విద్యుత్ సిబ్బందికి, కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలన్నారు.

### వనస్థలిపురంలో అనేక చెట్లు నేలమట్టం

**వనస్థలిపురం :** వనస్థలిపురం, బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్లో పలు కాలనీల్లో గాలివానా బీభత్సంతో వనస్థలి కాంప్లెక్స్, గణేష్ టెంపుల్, సాగర్ కాంప్లెక్స్‌లో సుడిగాలితో అనేక చెట్లు, వీధిలైట్లు, సెల్ టవర్స్‌లు నేలమట్టం అయ్యాయి. రోడ్లపై పెద్దపెద్ద చెట్లు నెలకొరవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గాలివానకు చెట్లు, విద్యుత్ స్తంబాలు విరిగిపడడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. అనేక కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జిహెచ్ఎంసి అధికారులు, విద్యుత్ అధికారులు, స్థానిక కార్పొరేటర్లు తక్షణ చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు వాపోతున్నారు. సాగర్ కాంప్లెక్స్‌లో రోడ్డు నెంబరు 1,2లో ఒక ఇంటిపై ఉన్న సెల్ టవర్స్ గాలివానకు విరిగి నెలకొరిగింది. విజయపురి కాలనీలో రోడ్డ నెంబరు 13వద్ద రోడ్డుపై పెద్ద చెట్టు విరిగిపడ్డాయి. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.







**హయత్‌నగర్ :** మన్సూరాబాద్ డివిజన్‌లో ఈదురు గాలులతో కూడిన భారీవర్షం కారణంగా ఇంద్రనగర్ కాలనీ, వివిధ కాలనీలలో పెద్దపెద్ద చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలి ప్రజలు, ప్రయాణికులు గురయ్యారు. స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి కాలనీలలో పర్యటించారు. సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు, విద్యుత్ అధికారులకు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.









## దేవాలయాల అభివృద్ధికి సహకారం

### ఇబ్రహీంపట్నం ఎంఎల్ఎ మల్‌రెడ్డి రంగారెడ్డి



**ప్రజాపక్షం/యాచారం :** దేవాలయాల అభివృద్ధికి సహకారం అందిస్తానని ఇబ్రహీంపట్నం ఎంఎల్ఎ మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. అదివారం మండల పరిధిలోని గున్‌గల్ గ్రామంలో అమ్మవారి ఊరేగింపు పెద్దమ్మ, గంగమ్మల బోనాల ఉత్సవ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఎంఎల్ఎ మల్‌రెడ్డి రంగారెడ్డిని ఆలయ కమిటీ అధ్యక్షులు గిరిమోని బిక్షపతి, అయన కుమారుడు రవీందర్‌తో బాటు ఆలయ కమిటీ సభ్యులు నీరటి రామచంద్రయ్య, గిరమోని అశోక్, గొట్టం కృష్ణ సన్మానించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, రామక్రిష్ణ, కొత్తకుర్మ సత్తయ్య, బిలకంటి శేఖర్‌రెడ్డి, అరవింద్ నాయక్, వరికుప్పల సుధాకర్, గిరమోని దుర్గయ్య, పూజారి రాకేశ్ పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి చేయండి

### ఢిల్లీ నుండి సిఇసి వీడియో కాన్ఫరెన్స్

### పాల్గొన్న తెలంగాణ సిఇఒ వికాస్ రాజ్




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా షెడ్యూల్ ప్రకారం జూన్ 4న ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేయాలని ఎన్నికల సంఘం రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులను ఆదేశించింది. సీనియర్ సిఇసి నితీష్ కుమార్ వ్యాస్ ఆదివారం రాష్ట్రాలలోని అధికారులతో ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నితేష్ కుమార్ వ్యాస్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసే సమయంలో ఏ సమయంలోనైనా ఏదైనా పొరపాటు జరిగినా తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ సిఇఒ వికాస్‌రాజ్ మాట్లాడుతూ కౌంటింగ్‌కు తెలంగాణ రాష్ట్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. కౌంటింగ్ పనుల కోసం రూపొందించిన అధికారులకు మొదటి రౌండ్ శిక్షణ కొనసాగుతోందని, మంగళవారం నాటికి ఇది పూర్తవుతుందని వివరించారు. రెండవది పరిశీలకులు రాగానే చేపడతామన్నారు. ప్రతి కౌంటింగ్ కేంద్రానికి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మూడవ, కార్డన్ కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో ప్రత్యేకంగా ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూసుకుంటున్నామన్నారు. అలాగే కౌంటింగ్ కేంద్రాల వద్ద అంతరాయం లేని విద్యుత్ సరఫరా, అగ్నిమాపక యూనిట్‌ల వ్యవస్థలను కల్పిస్తామన్నార. ప్రతి కౌంటింగ్ కేంద్రాన్ని సిసి టివి కెమెరాల నిఘా ఉంటుందన్నారు. లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్‌లో భాగంగా ఈవీఎంఎస్ ఓట్ల లెక్కింపు కోసం 1,855, పోస్టల్ బ్యాలెట్ల కోసం 276 కౌంటింగ్ టేంటింగ్ ఉంటాయి. ఆర్ఓ, ఎఆర్ఓ సంబంధిత పరిశీలకుల ఆమోదం తర్వాత కౌంటింగ్ కేంద్రం నుండి ప్రతి రౌండ్‌కు డేటా ఎంట్రీ చేస్తారు. ఈసీఐ ద్వారా 47 మంది పరిశీలకులను రాష్ట్రానికి పంపిస్తున్నట్లు వీడియో కాన్ఫరెన్స్ వ్యాస్ తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు సీఈవో డిఎస్ లోకేష్‌కుమార్, జాయింట్ సీఈవో ఎస్. అహ్మద్, డిప్యూటీ సీఈవోలు సత్యవాణి, అబ్దుల్ హమీద్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటికి దారేది?



### ప్రశ్నార్థకంగా వరద ప్రవాహ వ్యవస్థ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మహానగరంలో వరదనీటి ప్రవహానికి దారి లేకుండా పోయింది. మోస్తరు వర్షాలకే రోడ్లు నదులను తలపిస్తున్నాయి. వర్షం పడిదంటే నగరంలో ట్రాఫిక్‌లో చిక్కుకోవడం సర్వసాధారణ విషయంగా మారిపోయింది. వరదనీటి ప్రవహ వ్యవస్థను మెరుగుపర్చకపోవడంతో వర్షం పడిన ప్రతిసారి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నగరం ఇంత అభివృద్ధి చేశామని గొప్పులు చెప్పుకున్న గత పాలకులు నిజాం అభివృద్ధి చేసిన వరదనీటి పారుదల వ్యవస్థపైనే ఆధారపడటం విస్మయం కలిగిస్తోంది. వరదలపై అనేక అధ్యానాలు జరిపారు. 2000 సంవత్సరంలో హైదరాబాద్‌ను భారీ వరదలు ముచ్చేత్తాయి. అప్పుడు కిర్లోస్కర్ కమిటీ ఏర్పాటు చేస్తే, కమిటీ నివేదిక ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అప్పటి సిఎం కెసిఆర్ 2016లో మరో కమిటీ ఏర్పాటు చేశారు. వరదనీటి ప్రవహ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు అప్పట్లోనే సుమారు రూ.12 వేల కోట్ల వ్యయం అవుతోందని స్పష్టం చేసింది. ఈ పనులు చేపట్టేందుకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు రాలేదు. ఇలా ప్రతి సారి కమిటీలు ఏర్పాటు చేయడం నివేదికలు తెప్పించుకోవడంతోనే సరిపోయింది. అయితే 2020లో మరోసారి హైదరాబాద్‌ను వరదలు ముచ్చేత్తాయి. ఈ వరదల్లో నగర శివారు ప్రాంతాలు చాలా వరకు ముంపునకు గురయ్యాయి. వందలాది నగర వాసులు నిరాశ్రులయ్యారు. రూ.10 వేల చొప్పున అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం వరద సాయం అందచేసింది. 2021లో జరిగిన జిహెచ్ఎంసి ఎన్నికల్లో వరదల ప్రభావంతో బిఆర్ఎస్ చేదు ఫలితాలను చవిచూడాల్సి వచ్చింది. దీనితో కళ్లు తెరచిన అప్పటి బిఆర్ఎస్ సర్కార్ వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యక్రమం(ఎస్ఎన్‌డిపి)ని చేపట్టింది. ఇందులో అత్యవసరంగా చేపట్టాల్సిన నాలాల పనులు చేపట్టేందుకు సుమారు రూ. 858 కోట్ల వ్యయంతో జిహెచ్ఎంసిలోని ప్రాంతాలతో పాటు శివారు మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో ఎస్ఎన్‌డిపి ద్వారా పనులు చేపట్టారు. ఎస్ఎన్‌డిపి పనులు జరిగిన ప్రాంతాల్లో కొంత మేరకు ముంపు ప్రమాదం తగ్గింది. రెండవ దశ ఎస్ఎన్‌డిపి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ప్రతిపాదనలకు సంబంధించి నిధుల విడుదలతో పాటు ప్రభుత్వ అనుమతులు రావాల్సి ఉంది. ఈలోపు ఎన్నికలు రావడంతో రెండవ దశ ఎస్ఎన్‌డిపి పనులు అటకేక్కాయి. ప్రస్తుత ప్రభుత్వం అనుమతులిచ్చినా వర్షాకాలం తరువాతే పనులు చేపట్టేందుకు వీలవుతోంది.

**చిన్న వర్షాలకే చెరువులను తలపిస్తున్న రోడ్లు..**

మహానగరంలో కోర్‌సిటీలో చిన్న వర్షానికే రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. వరదనీరు ప్రవహం సరిగ్గా లేకపోవడంతో వర్షం తగ్గిన తరువాత కూడా గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించిపోతోంది. వచ్చిన వరద వచ్చినట్లు డ్రెయిన్‌లు, నాలాల ద్వారా ప్రవహంగా వెళ్లిపోతే సమస్య ఉండదు. కానీ వరద నీటి వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో వరదనీరు రహదారులపైనే నిలిచిపోతోంది. దీనితో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. గతంలో వరద నీరు నిలుస్తున్నట్టు గుర్తించిన ప్రాంతాల్లో పరిష్కార చర్యలు చేపట్టామని ఇంజనీరింగ్ అధికారులు గొప్పలు చెప్పారు. కానీ మెజారిటీ ఏరియాల్లో పరిస్థితి మారకపోగా కొత్త ప్రాంతాల్లోనూ వర్షపు నీరు నిలుస్తోంది. ఇటీవల కురిసిన మూడు వర్షాలకు వరద నీరు నిలిచాయని 158 ఫిర్యాదులు వచ్చాయి. సగటున ఒక్కో రోజు 50కిపైగా ఫిర్యాదులు వచ్చినట్టు సమాచారం. పెద్ద రోడ్డు చిన్న రోడ్డు అని తేడా లేకుండా మోకాళ్ల లోతు నీళ్లు చేరుతున్నాయి. దీంతో ప్రధాన జంక్షన్‌లను నీళ్లు నిలిచే 200కు పైచిలుకు వాటర్ లాగింగ్ పాయింట్స్ ఉన్నట్లు జిహెచ్ఎంసి గుర్తించింది. వాటర్ లాగిన్ పాయింట్స్ గుర్తించిన సమస్య పరిష్కారానికి ప్రయత్నాలు మొదలు పెట్టలేదు. దీంతో రాబోయే వర్షాకాలంలో సైతం నగర ప్రజలకు ఇబ్బందులు తప్పేలా పరిస్థితులు కనిపించడం లేదు.

**గొలుసు తెగిన చెరువులు..**

గతంలో హెచ్ఎండిఏ పరిధిలో సుమారు 2300 చెరువులు ఉండేవని లెక్కలు ఉన్నాయి. కబ్జాలకు గురైనవి పోగా ప్రస్తుతం 185 చెరువులు మాత్రమే ఉన్నాయి. ఇక ఇన్ని చెరువులు కబ్జా అయితే ముంపునకు గురికాకుండా ఏమవుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. బడా బడా కబ్జాదారులు చెరువులు, కుంటులను అక్రమించి, లేఅవుట్‌లు ద్వారా అమాయక ప్రజలకు అంటకట్టండంతో వాళ్లు కట్టుకొని, నివాసం ఉంటున్నారు. తీరా వరదలు వచ్చి, ముంపునకు గురైతేకానీ చెరువులు, కుంటలలో ఇళ్లు కట్టుకున్నామనే విషయం వారికి తెలిసింది. నిజాం కాలంలో గొలుసుకట్టు చెరువులను నిర్మించారు. ఒక చెరువు పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరితే దాని దిగువ చెరువులోకి వరద నీరు వెళ్లేందుకు నాలాలు ఏర్పాటు చేశారు. అయితే ఈ గొలుసు కట్టును(నాలాలు కబ్జాకావడం) తెచ్చేయడంతో నీరు పోయే దారిలేక ముంపునకు గురవుతున్నాయి. నాలాలు ఉన్న చోట నాలాలు ఉన్న ప్రాంతాల్లో ముంపు సమస్య ఉత్పన్నం కావడం లేదు. గ్రేటర్ హైదరాబాద్‌లో 9,103 కిలోమీటర్ల మేర రహదారులు ఉన్నాయి. 1302 కిలోమీటర్ల మేర వరద ప్రవాహ వ్యవస్థ ఉంది. అభివృద్ధి చెందిన నగరాల్లో రహదారులకు ఇరువైపులా వరద నీటి ప్రవాహ వ్యవస్థ ఉంటుంది. హైదరాబాద్ నగరంలో ఆ పరిస్థితి లేదు. ఇప్పటికీ నిజాం కాలంలో అభివృద్ధి చేసిన వర్షపునీటి పారుదల వ్యవస్థపైనే ప్రధానంగా ఆధారపడుతున్నారు. అప్పటి డ్రెయిన్‌లను దారిమళ్లించడంతో పాటు మూసేయడంతో లింకు తెగిపోవడంతో మూసుకపోయాయి. దీనితో వరద నీటి పారుదలకు దారిలేకపోవడంతో ముంపునకు గురికావాల్సి వస్తోంది.

## ఎన్నికల కోడ్ తరువాత ఎకరాకి 15 వేలు



ప్రజాపక్షం/మల్దకల్ : రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరానికి రూ.15 వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామి ఇచ్చింది. ఆరు గ్యారెంటీల్లో ఇది కూడా ఒకటి. ప్రస్తుతం రైతు బంధు కింద ఐదు ఎకరాల్లోపు రైతులకు ఎకరానికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చారు. మిగిలిన వారికి లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జమ చేయనున్నారు. వచ్చే వర్షాకాలం నుంచి రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇవ్వనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంట వేసుకున్న రైతులకే వీటిని ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు.



## చౌడేశ్వరి మాత ఆశీస్సులు అందరికీ ఉండాలి : ఎమ్మెల్యే

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ : చౌడేశ్వరి మాత ఆశీస్సులు అందరికీ ఉండాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు .ఈ రోజు మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని పాలకొండలో నూతనంగా నిర్మించిన శ్రీచౌడేశ్వరి మాత ఆలయంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనాటి సాంకేతిక జీవనంలో మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మిక చింతన మనిషికి ఎంతో అవసరమని ,ప్రశాంతత వాతావరణంలో కొలువైన అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించి ఆశీస్సులు పొందాలని ఆయన ప్రజలకు సూచించారు .దేవాలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ,సిరాజ్ ఖాద్రీ ,లక్ష్మణ్ యాదవ్ ,పటేల్ శ్రీనివాస్ రెడ్డి, శివుడు ,ఆంజనేయులు ,గోపాల్ ,శ్రీను , మల్లేష్ పాల్గొన్నారు .



## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా అడిషనల్ కలెక్టర్

ప్రజాపక్షం/మల్దకల్ : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదివారం శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వరరావు వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి శేషవస్త్రంతో సన్మానించారు.

## ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి

ప్రజాపక్షం/రాజోలి : ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందిన ఘటన తుమ్మలపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం కర్నూల్ జిల్లా కొంతలపాడు గ్రామానికి చెందిన గొల్ల చంద్రశేఖర్ 25 ఆదివారం తూర్పు గార్లపాడు నుండి రాజోలి వైపు వెళ్తుండగా తుమ్మలపల్లి గ్రామ శివారులో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఢీ కొట్టడంతో చంద్రశేఖర్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇవిఎంను ధ్వంసం చేసిన బిజెపి అభ్యర్థి అరెస్ట్

భువనేశ్వర్: ఓటు వేసే సందర్భంలో బిజెపి అభ్యర్థి ఈవీఎంను ధ్వంసం చేశాడు. దీంతో పోలింగ్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో బిజెపి ఎమ్మెల్యే అయిన ఆ అభ్యర్థిపై ప్రిసైడింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఒడిశాలోని ఖుర్దా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చిలికా బిజెపి ఎమ్మెల్యే ప్రశాంత్ జగ్‌దేవ్ ఈసారి ఖుర్దా అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేశారు. బెగునియా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కౌనిపట్నలో ఓటరుగా ఉన్నారు. కాగా, శనివారం ఆరో దశ పోలింగ్ సందర్భంగా ప్రశాంత్ జగ్‌దేవ్ తన భార్యతో కలిసి పోలింగ్ బూత్‌కు వెళ్లారు. ఈవీఎం మొరాయించడంతో ఓటు వేసేందుకు కొంత సమయం వేచి ఉండాల్సి వచ్చింది. ఈ క్రమంలో ప్రిసైడింగ్ అధికారి, ఆయన మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహించిన ప్రశాంత్... టేబుల్‌పై ఉన్న ఈవీఎంను లాగడంతో అది కిందపడి పగిలింది. దీంతో పోలింగ్‌కు విఘాతం కలిగింది. మరోవైపు ఈవీఎంను ధ్వంసం చేసిన బీజేపీ ఎమ్మెల్యే, ఆ పార్టీ అభ్యర్థి ప్రశాంత్ జగ్‌దేవ్‌పై ప్రిసైడింగ్ అధికారి ఫిర్యాదుచేయడంతో ప్రజాప్రాతినిధ్య చట్టంతో పాటు ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రశాంత్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో ఖుర్దా జైలుకు ఆయనను తరలించారు.

## ముందు అరెస్టు.. తర్వాత ఎన్నికల్లోకి..

### మోదీ సర్కార్‌పై కేజ్రీవాల్ ఆరోపణలు

ఛండీగఢ్: దేశ స్వాతంత్ర్యం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నాయని దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. కేంద్రంలోని మోదీ సర్కార్‌ను ఉద్దేశిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. ''దేశ స్వాతంత్ర్య పోరాటంలో పంజాబ్ పాత్ర కీలకం. ఎంతో మంది ప్రాణ త్యాగం చేశారు. ప్రస్తుతం భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ ప్రమాదంలో ఉన్నాయి. వాటిని కాపాడేందుకు పంజాబ్ మరోసారి ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైంది. మన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి'' అని కేజ్రీవాల్ పిలుపునిచ్చారు. ఆప్ కీలక నేతల అరెస్టులను ప్రస్తావిస్తూ.. మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. 'ఆప్ నేతలైన మనీశ్ సిసోదియా, సంజయ్ సింగ్ మరికొందరిని భాజపా అరెస్టు చేయించింది. నన్నూ పథకం ప్రకారమే అరెస్టు చేశారు. సార్వత్రిక ఎన్నికలు ప్రకటించిన రోజుల వ్యవధిలోనే ఇది జరిగింది. కేంద్రంలోని బిజెపి.. ప్రతిపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాల్లో కీలక నేతలను కారాగారంలోకి నెట్టి ఎన్నికల బరిలోకి దిగుతోంది. వారికి ఎలాంటి పోటీ లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తోంది. ప్రధాని మోదీ.. మహారాష్ట్రలోని ఎన్సీపీని రెండుగా చీల్చారు. శివసేనను ముక్కలు చేసి.. పార్టీ గుర్తును లాక్కున్నారు. ఆ తర్వాత ఝార్ఖండ్ మాజీ సిఎం హేమంత్ సోరెన్‌ను కటకటాల పాలు చేశారు'' అని కేజ్రీవాల్ ఆరోపించారు.

# జనం గుమిగూడి.. వీడియోలకు ఎగబడి..!

## ఢిల్లీ ఘటనలో ఫైర్ సిబ్బందికి సవాళ్లెన్నో..



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని ఓ చిన్నారుల ఆస్పత్రిలో మంటలు చెలరేగి ఏడుగురు నవజాత శిశువులు ప్రాణాలు కోల్పోయిన ఘటన అందరినీ కలచివేసింది. అయితే, మంటలు ఆర్పేందుకు వచ్చిన అగ్నిమాపక సిబ్బందికి ఘటనాస్థలంలో అనేక సవాళ్లు ఎదురైనట్లు తెలుస్తోంది. జనమంతా గుమిగూడి.. వీడియోలు తీసేందుకు ఎగబడటంతో సహాయక చర్యలకు విఘాతం కలిగినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా.. నీటి లభ్యత లేకపోవడం, తక్కువ ఎత్తులో విద్యుత్ వైర్లు ఉండటం కూడా ఆటంకం కలిగించినట్లు తెలిపాయి.

**ఆక్సిజన్ సిలిండర్ల పేలుడుతో..**

'వివేక్ విహార్‌లోని పిల్లల ఆస్పత్రిలో శనివారం రాత్రి 11.30 సమయంలో మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న మరో రెండు భవనాలకూ వ్యాపించాయి. మొత్తం 12 మంది నవజాత శిశువులను హాస్పిటల్ వెనుక కిటికీలోంచి బయటకు తీసుకొచ్చాం. వారిలో ఏడుగురు మృతిచెందారు. మరో అయిదుగురు చికిత్స పొందుతున్నారు'' అని అధికారులు తెలిపారు. ఆస్పత్రిలోని ఆక్సిజన్ సిలిండర్ల పేలుడుతో మంటలు మరింత వేగంగా వ్యాపించినట్లు వెల్లడించారు. ఘటనాస్థలంలో నాలుగైదు పేలుళ్ల శబ్దాలు వినిపించాయని, ఆ సిలిండర్లు 50 మీటర్ల దూరం వరకు ఎగిరిపడినట్లు చెప్పారు. ప్రమాద సమయంలో ఘటనాస్థలంలో చాలామంది గుమిగూడినట్లు దిల్లీ అగ్నిమాపక విభాగానికి చెందిన ఓ సీనియర్ అధికారి తెలిపారు. ''వారంతా ప్రమాద దృశ్యాలను చిత్రీకరించడంలో నిమగ్నమయ్యారు. మంటలను ఆర్పేందుకు యత్నిస్తోన్న సిబ్బంది దగ్గరకూ వచ్చి ఆటంకం కలిగించారు. ఇలాంటి సమయంలో ప్రజలను నియంత్రించడమే అతిపెద్ద సవాలు. ఎవరైనా సరే ఇటువంటి పనులు మానుకోవాలి. అదేవిధంగా.. అక్కడ నీటి లభ్యత లేదు. పైగా.. విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో వేలాడుతున్నాయి. భవనానికి అగ్నిమాపక ఎన్‌వోసీ ఉందో లేదో తనిఖీ చేస్తున్నాం'' అని చెప్పారు.

**ఘటనపై విచారణకు ఆదేశాలు..**

ఆస్పత్రిలో చెలరేగిన మంటలు.. పక్కనే ఉన్న ఓ భవనంలోని బొటిక్, ప్రైవేట్ బ్యాంకుకు, మరో భవనంలోని కళ్లద్దాల షోరూమ్, ఓ దుకాణానికీ వ్యాపించాయి. ఒక స్కూటర్, అంబులెన్స్, సమీపంలోని పార్క్‌లో కొంతభాగం మంటల్లో చిక్కుకుపోయాయి. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ''దిల్లీలోని ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదం హృదయ విదారకం. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను'' అని ట్వీట్ చేశారు. దిల్లీ ఆరోగ్యశాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్‌తోపాటు ఎల్జీ వీకే సక్సేనాలు ఈ ప్రమాదంపై విచారణకు ఆదేశించారు.

## అత్యాచారం, హత్య బెదిరింపులు: మలివాల్

న్యూఢిల్లీ : ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ నివాసంలో దాడి అనంతరం తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు 'ఆప్' నేతలు ప్రయత్నిస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేసిన ఆ పార్టీ రాజ్యసభ ఎంపి స్వాతి మలివాల్ తాజాగా తనకు అత్యాచారం, హత్య బెదిరింపులు వస్తున్నాయని తెలిపారు. యూట్యూబర్ ధవ్ రాథీ తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా ఏకపక్షంగా వీడియోలు పోస్ట్ చేశారని, ఆ తరువాత తనకు బెదిరింపులు ఎక్కువయ్యాయని ఆదివారం ఆమె ట్వీట్ చేశారు. 'మా పార్టీ(ఆప్) నాయకులు, వలంటీర్లు నా క్యారెక్టర్‌పై బురదచల్లడం, అవమానించడం, నాపై భావోద్వేగాలను రెచ్చగొట్టడం వంటి ప్రచారం తర్వాత ఇప్పుడు రేప్, హత్య బెదిరింపులు తీవ్రమయ్యాయి' అని స్వాతి మలివాల్ చెప్పారు. పార్టీ నాయకత్వం తాను చేసిన ఫిర్యాదును ఉపసంహరించుకోవాలంటూ బెదిరించే ప్రయత్నాలు చేస్తోందని ఆమె ఆరోపించారు. తనపై దాడి ఘటనను ధవ్ రాథీతో పంచుకోవాలని, తన బాధను చెప్పుకోవాలని ప్రయత్నాలు చేసినప్పటికీ ఆయన తన ఫోన్‌కాల్స్‌కు, మెసేజ్‌లకు స్పందించడం లేదని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వతంత్ర జర్నలిస్టులని చెప్పుకునే రాథీ వంటి వాళ్లు 'ఆప్' ప్రతినిధులుగా వ్యవహరిస్తుండటం సిగ్గుచేటని అన్నారు. 2.5 నిమిషాల వీడియో ఆయన (రాథీ) పలు వాస్తవాలను ప్రస్తావించడంలో విఫలమయ్యారని అన్నారు. ఘటన జరిగినట్టు అంగీకరించిన పార్టీ ఆ తర్వాత యూటర్న్ తీసుకుందని, దాడి కారణంగానే గాయాలైనట్టు ఎంఎల్‌సీ నివేదిక ఇచ్చిందని ఆమె చెప్పారు. వీడియోలో ఎంపిక చేసిన భాగాలనే విడుదల చేశారని, నిందితుడి ఫోన్ ఫార్మెట్ చేశారని తెలిపారు. క్రైం సీన్ (సీఎం హౌస్) నుంచి నిందితుడిని అరెస్టు చేసినప్పుడు, తిరిగి అదే ప్రాంతానికి ఎందుకు తీసుకెళ్లాల్సి వచ్చింది... సాక్ష్యాన్ని టాంపరింగ్ చేయడానికా అని ఆమె ప్రశ్నించారు. తనకు వస్తున్న అత్యాచారం, హత్య బెదిరింపులను దిల్లీ పోలీసులకు నివేదిస్తున్నానని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నానని స్వాతి మలివాల్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## కప్పులు కడిగి టీలు అందిస్తూ పెరిగా: మోదీ

లక్నో: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తన బాల్యాన్ని గుర్తుచేసుకున్నారు. చిన్నతనంలో తాను కప్పులు, ప్లేట్లు కడుగుతూ, టీలు అందిస్తూ పెరిగానని చెప్పారు. మోదీకీ, టీకి మధ్య చాలా లోతైన సంబంధం ఉందన్నారు. ఉత్తరప్రదేశ్ లోని మీర్జాపూర్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడుతూ సమాజ్‌వాదీ పార్టీకి ఓటు వేసి దానిని వథా చేసుకోవద్దన్నారు. సుస్థిరమైన ప్రభుత్వానికే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమి నేతల గురించి అందరికీ తెలుసునని, వారు మతతత్వ, కులతత్వవాదులని విమర్శలు గుప్పించారు. ఎప్పుడు వాళ్ల ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కులం ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. యాదవకులంలో ఎందరో పేరున్న వ్యక్తులున్నప్పటికీ తమ కుటుంబ సభ్యులకే అఖిలేశ్ టికెట్లు ఇస్తుంటారని ఎద్దేవా చేశారు. 'సమాజ్‌వాదీ నేతలు పట్టుబడిన టెర్రరిస్టులను కూడా విడిచిపెట్టేస్తారు. విభేదించిన పోలీస్ అధికారులను సస్పెండ్ చేస్తుంటారు. ఉత్తరప్రదేశ్, పూర్వాంచల్‌ను మాఫియాకు స్వర్గధామం చేస్తుంటారు. సమాజ్‌వాదీ ప్రభుత్వంలో లైఫ్ కావచ్చు, ల్యాండ్ కావచ్చు... ఎప్పుడు లాగేసుకుంటారో ఎవరికీ తెలియదు. మాఫియాను ఓటు బ్యాంకుగా వారు చూస్తుంటారు' అని మోదీ విమర్శలు గుప్పించారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని కూడా ఇండియా కూటమి ఇప్పుడు తమ లక్ష్యంగా చేసుకుందని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల నుంచి రిజర్వేషన్లను ఊడలాక్కోవాలనుకుంటోందని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఉండరాదని రాజ్యాంగం స్పష్టంగా చెబుతోందన్నారు. పోలీస్, పీఏసీలో కూడా ముస్లింలకు 15 శాతం రిజర్వేషన్ ఇస్తామని సమాజ్‌వాదీ పార్టీ ప్రకటించిందని, వారి ఓటు బ్యాంకు కోసమే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను ఊడలాక్కోవాలని అనుకుంటోందని చెప్పారు. పేదలు, దళితులు, వెనుకబడిన తరగతుల వారి కోసం తాము అంకితభావంతో పనిచేస్తామని మోదీ భరోసా ఇచ్చారు.

## నగల దుకాణంపై ఐటి దాడులు

### రూ.26 కోట్ల నగదు, ఆస్తి పత్రాలు స్వాధీనం

నాసిక్: మహారాష్ట్ర నాసిక్‌లోని సురానా జ్యువెల్లర్స్ దుకాణం, యజమాని కార్యాలయంపై ఆదాయపు పన్ను శాఖ దాడులు జరిపింది. ఈ దాడుల్లో లెక్కల్లో చూపని రూ.26 కోట్ల నగదు, రూ.90 కోట్ల విలువైన ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు ఐటీ శాఖ అధికారులు. సురానా జ్యువెలర్స్ యాజమాన్యం పన్ను ఎగవేతకు పాల్పడిందనే కారణంతో మే 23 సాయంత్రం నుంచి దాదాపు 30గంటలుగా ఐటీ శాఖ దాడులు నిర్వహించి భారీగా నగదును జప్తు చేసింది. 23వ తేదీ సాయంత్రం ఐటీ దర్యాప్తు విభాగం డీజీ సతీశ్ శర్మ నేతత్వంలో అధికారులు సురానా జ్యువెల్లర్స్, కార్యాలయంపైన దాడులు జరిపారు. నాసిక్, నాగపూర్, జల్గావ్ బందానికి చెందిన 5055 మంది ఆ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. అదే సమయంలో రాకా కాలనీలో ఉన్న సురానా జ్యువెల్లర్స్ యజమాని బంగ్లాలో కూడా తనిఖీలు చేపట్టారు. అలాగే ప్రైవేట్ లాకర్లు, ఆయనకు వివిధ ప్రాంతాల్లో ఉన్న బ్యాంకు లాకర్లను తనిఖీ చేశారు. మన్మాడ్, నంద్‌గావ్‌లో ఉన్న సురానా జ్యువెల్లర్ యజమాని కుటుంబ సభ్యుల ఇళ్లలో కూడా సోదాలు చేపట్టారు. అయితే, ఆదాయపు పన్ను శాఖ అధికారులకు తొలుత కార్యాలయాలు, ప్రైవేట్ లాకర్లలో కొద్దిపాటి నగదు మాత్రమే దొరికింది. అదే సమయంలో సురానా జ్యువెల్లర్స్ యజమాని బంధువు విలాసవంతమైన బంగ్లాను తనిఖీ చేయగా అక్కడ లాకర్లలో కూడా డబ్బు కనిపించలేదు. ఈ క్రమంలో అధికారులకు అనుమానం వచ్చి బంగ్లాలో ఉన్న ఫర్నీచర్ ను బద్దలు కొట్టగా నగదు గుట్టలు గుట్టలుగా బయటపడింది. వెంటనే ఆ నగదును లెక్కించేందుకు సీబీఎస్ సమీపంలోని స్టేట్ బ్యాంకుకు వెళ్లగా శనివారం సెలవు కావడం వల్ల బ్యాంకు మూసి ఉంది. వెంటనే స్టేట్ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో జ్యువెల్లర్స్ యజమాని బంధువు బంగ్లాలో జప్తు చేసిన నగదును దాదాపు 14గంటలపాటు శ్రమించి లెక్కించారు అధికారులు. అంతకుముందు జప్తు చేసిన నగదును తరలించారు.

## కరోనా కొత్త వేరియంట్ కేసులపై అప్రమత్తం

### నమూనాల సేకరణకు ఆరోగ్యశాఖ కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ: సింగపూర్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో కోవిడ్ కొత్త కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసిన సంగతి విదితమే. కాగా దేశంలో కొత్త వైరస్ కేసులు నమోదైన నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రస్తుతం వారంరోజుల పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ర్యాండమ్‌గా నమూనాలు తీసుకుని సర్వే చేపట్టనున్నారు. మారిన కోవిడ్ స్వరూపం కారణంగా ప్రమాదం, ఆందోళన కలిగించే విషయం కాదని ఆరోగ్యశాఖ మంత్రిత్వశాఖ చెందిన అధికారులతో పాటు నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం జూన్ రెండోవారంలో జరిగే ర్యాండమ్ శాంపిల్ సర్వే నివేదిక ఆధారంగా తర్వాత వ్యూహాన్ని రూపొందించనున్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖలో జరిగిన కీలక సమావేశంలో కోవిడ్ మారిన రూపం ద్వారా ప్రభావితమైన రోగులు, రాష్ట్రాలపై చర్చించారు. సమాచారం మేరకు.. కేపీ.1, కేపీ.2 వేరియంట్లకు సంబంధించి 325 కేసులు వెలుగులోకి వచ్చాయి. ఇందులో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 34 కేపీ1 వేరియంట్ కేసులు నమోదయ్యాయి. అత్యధికంగా బెంగాల్‌లో 23 కేసులు, మహారాష్ట్రలో నాలుగు, గుజరాత్, రాజస్థాన్‌లో ఇద్దరు చొప్పున వైరస్ సోకినట్లు గుర్తించారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం... గోవా, హర్యానా, ఉత్తరాఖండ్‌లో కొత్త వేరియంట్ కేసులు ఒక్కొక్కటి చొప్పున నమోదయ్యాయి. ఇక దేశంలో ఇప్పటి వరకు సుమారు 290 కేపీ.2 వేరియంట్ కేసులు నమోదవగా.. ఇందులో మహారాష్ట్రలోనే 148 కేసులు నమోదయ్యాయి. పశ్చిమ బెంగాల్‌లో 36, రాజస్థాన్‌లో 21, గుజరాత్‌లో 23, ఉత్తరాఖండ్‌లో 16, గోవాలో 12, ఒడిశాలో 17, ఉత్తరప్రదేశ్‌లో 8, కర్ణాటకలో 4, హర్యానాలో 3, మధ్యప్రదేశ్, ఢిల్లీలో ఒక్కొక్కటి చొప్పున కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా కొత్త వేరియంట్లు, సబ్ వేరియంట్లపై నిఘా వేసేందుకు ర్యాండమైజ్ శాంపిల్స్ సర్వే సేకరించాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

# రెమాల్ తుపాన్ గండం...

### 394 విమానాలు, రైళ్లు రద్దు

న్యూఢిల్లీ: రెమాల్ తుపాన్ ఆదివారం రాత్రికి మరింత తీవ్ర రూపం దాల్చనుందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో పశ్చిమ బెంగాల్‌లోని సాగర్ ద్వీపం, బంగ్లాదేశ్‌లోని ఖేపుపరా మధ్య చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. రెమాల్ ఉత్తర బంగాళాఖాతంలో తీవ్ర తుపాన్‌గా మారిందని ఉదయం ఎనిమిది గంటలకు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఖేపుపరాకు దక్షిణఆగ్నేయంగా 290 కి.మీ, దక్షిణాన 270 కి.మీ దూరంలోని సాగర్ ద్వీపం ఆగ్నేయంలో కేంద్రీకతమై ఉందన్నారు. ఇది మరింత బలపడి అర్థరాత్రికి పశ్చిమ బెంగాల్, సాగర్ ద్వీపం, ఖేపుపరా మధ్య బంగ్లాదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. గంటకు 110 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, వాటి వేగం గంటకు 135 కిలోమీటర్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. దీంతో పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశాలోని కోస్తా జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. సోమ, మంగళవారాల్లో ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. తుపాన్ పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీర ప్రాంతాలకు చేరుకున్నప్పుడు 1.5 మీటర్ల ఎత్తులో సముద్రపు అలల వచ్చే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో లోతట్టు ప్రాంతాలకు వరదలు రావచ్చని హెచ్చరించింది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కోల్‌కతా విమానాశ్రయంలో 21 గంటల పాటు పలు విమాన సర్వీసులను నిలిపివేయాలని నిర్ణయించారు. దీంతో దేశీయ, అంతర్జాతీయంగా 394 విమానా సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. చాలారైళ్లను కూడా రద్దు చేశారు. రైలు నంబర్ 22897 (హౌరాదిఘా కందారి ఎక్స్‌ప్రెస్), 08137 (పాన్స్‌కురదిఘా ప్యాసింజర్ స్పెషల్), 08139 (పాన్స్‌కురదిఘా ప్యాసింజర్ స్పెషల్), 22898 (దిఘాహౌరా కందారి ఎక్స్‌ప్రెస్)ను ఆదివారం రద్దు చేశారు. 22889 (దిఘాపూరీ సూపర్‌ఫాస్ట్ వీక్లీ రైలు) దిఘాకు బదులుగా ఖరగ్‌పూర్ నుంచి నడుస్తుంది. 8136 (దిఘాపాన్స్‌కుర ప్యాసింజర్ స్పెషల్), 08138 (దిఘాపాన్స్‌కుర స్పెషల్) సోమవారం నడవదు.



## భక్తులకు ఉచితవైద్య శిబిరం

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : శ్రీశైల పుణ్యక్షేత్రమునకు వచ్చే భక్తుల సౌకర్యార్థం పద్మాశాలిసత్రంనందు డాక్టర్‌చిలువేరు శ్రీనివాసులు తల్లిదండ్రులు కీర్తిశేషులు మల్లప్ప మల్లమ్మ జ్ఞాపకార్థం ఉచితవైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమాన్ని వర్కాల సూర్యనారాయణ ప్రారంభించారు. గత 14 సంవత్సరాలుగా శ్రీశైలంనందు వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సత్రమునకు వచ్చిన యాత్రికులు వైద్యసహాయం పొందారు. ఇందులో భాగంగా యాత్రికులకు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సత్రంసిబ్బంది ఏల్పులకృష్ణ, గోవిందరాజు, గిరిధర్ పాల్గొన్నారు.



## పూర్వవిద్యార్థులు ఒకటైనవేళ

ప్రజాపక్షం/వంగూరు : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఆదివారం 20032004 సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని అప్పటి విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను మరోసారి గుర్తుచేసుకుంటూ అప్పుడు విద్యబోధించిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. 20 సంవత్సరాలతర్వాత ఒకే వేదికపై కలవడంతో వారి ఆనందాలకు అవధులులేవు. చిన్ననాటి మిత్రులంతా వారి వారి వ్యక్తిగత జీవితాలలో స్థిరపడిమళ్లీ కలవడంతో ఆనందాన్ని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఎంఈవో శంకర్‌నాయక్, విశ్రాంత ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, సర్దార్ చెన్న కేశవులు, వెంకట్‌రెడ్డి, శ్రీనివాసులు, అటెండర్ రాజబాబు, లింగమ్మ, బాల రాము, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## శంకర్ నాయక్ కుటుంబానికి రూ. 7 లక్షల చెక్కు అందించిన మాజీ ఎమ్మెల్యే ఆల

ప్రజాపక్షం / కొత్తకోట : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త శంకర్ నాయక్ కుటుంబానికి అండగా నిలిచిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కేసిఆర్ సహకారంతో రైతు భీమా, బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన కుటుంబానికి రూ. 7 లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అందజేశారు. మండల పరిధిలోని ఈదులబావి తండా గ్రామంలో నేరుగా కార్యకర్త శంకర్ నాయక్ ఇంటికి వెళ్లి 2 లక్షల బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు, రైతు భీమా ద్వారా వచ్చిన ఐదు లక్షల చెక్కులను దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అందించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశ పెట్టిన రైతు భీమా ద్వారా 5 లక్షల నగదు నెల రోజుల లోపల అతని భార్య లక్ష్మీ ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా రూ. 2 లక్షలను మంజూరు చేయించి ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును నేరుగా కార్యకర్త ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు భార్య లక్ష్మీ కి అందజేశారు.

## ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే పదవీకాలం పొడిగింపు

న్యూఢిల్లీ : ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే పదవీకాలాన్ని కేంద్రం నెల రోజులు పొడిగించింది. ఆయన పదవీకాలం పొడిగింపునకు కేబినెట్ అపాయింట్‌మెంట్ కమిటీ ఆదివారం ఆమోదం తెలిపింది. జనరల్ మనోజ్ పాండే జూన్ 30 వరకు ఆర్మీ చీఫ్‌గా కొనసాగనున్నారు. వాస్తవానికి ఆయన ఈ నెల 31న పదవీ విరమణ చేయాల్సి ఉంది. గతంలోనూ కేంద్రం పదవీకాలాన్ని కొనసాగించింది. ఆయన ఏప్రిల్ 30, 2022న ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. జనరల్ ఎంఎం నరవణే స్థానంలో ఆర్మీ చీఫ్‌గా నియామకమయ్యారు. అంతకు ముందు ఆయన కార్ప్స్ ఆఫ్ ఇంజినీర్స్ ఆర్మీ చీఫ్ అయిన తొలిసారి అధికారి మనోజ్ పాండే. ఇప్పటి వరకు, ఎక్కువగా పదాతిదళం, ఆర్మ్‌డ్‌అండ్ ఆర్టిలరీ అధికారులు ఆర్మీ చీఫ్‌లుగా పని చేశారు. పాండే తూర్పు ఆర్మీ కమాండర్‌గా కూడా పని చేశారు. ఈశాన్య రాష్ట్రాలైన సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతాల్లో చైనాతో ఉన్న వాస్తవ నియంత్రణ రేఖను (ఎల్ఏసి) ఈ కమాండ్ మోహరించింది. దీని ప్రధాన కార్యాలయం కోల్‌కతాలో ఉంది. లెఫ్టినెంట్ జనరల్ పాండే తూర్పు కమాండ్ అధిపతిగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు అండమాన్ అండ్ నికోబార్ కమాండ్ కమాండర్ ఇన్ చీఫ్‌గా సేవలు అందించారు.

## తల్లిపాలు విక్రయిస్తే కఠిన చర్యలు..

### ఎఫ్ఎస్ఎస్ఏఐ హెచ్చరిక

న్యూఢిల్లీ : తల్లి పాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని 'ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ)' హెచ్చరించింది. ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టం ప్రకారం తల్లి పాలను విక్రయించడానికి అనుమతి లేదని, వాటిని ఉపయోగించి చేస్తోన్న వ్యాపార కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది. తల్లి పాలను ప్రాసెస్ చేసి, విక్రయించేందుకు యత్నించే వ్యాపారులకు లైసెన్సులు జారీ చేయొద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది పాలిచ్చే తల్లుల నుంచి పాలను సేకరించి ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రభుత్వం పాల బ్యాంకులను నిర్వహిస్తోందని ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలిపింది. అవసరంలో ఉన్న చిన్నారులకు వాటిని అందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంటే కొందరు వ్యాపారులు అధిక లాభాల కోసం ఆన్‌లైన్‌లో తల్లి పాలను విక్రయిస్తున్న ఘటనలు ఈ మధ్య అధికంగా వెలుగులోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. పాల బ్యాంకులు సాధారణంగా ఆరోగ్యకరమైన దాతల నుంచి సేకరించిన పాలను ప్రాసెస్ చేస్తాయి. వాటిని నిల్వ చేయడానికి ముందు అధికారులు పోషక పదార్థాలను తనిఖీ చేస్తారు. ఇలా నిల్వ చేసిన పాలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన శిశువులకు ఉచితంగా అందిస్తారు.

## నిమ్స్ వైద్య బృందానికి సిఎం అభినందనలు .

ప్రజాపక్షం/హైదరాబాద్ : గిరిజన యువకుడు సోది నంద చాతిభాగంలో దిగిన బాణాన్ని చాకచక్యంగా, అత్యంత నిపుణతతో తొలగించి నిండు ప్రాణం కాపాడిన నిమ్స్ వైద్య బృందాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అభినందించారు. ఈ మేరకు సిఎం తన ఎక్స్‌ఖాతాలో పోస్ట్ చేశారు. సామాన్య ప్రజల్లో నిమ్స్ దావాఖాన పట్ల ఉన్న నమ్మకాన్ని మరోసారి రుజువు చేశారని, భవిష్యత్ లో నిమ్స్ మరింత విస్తృతంగా వైద్య సేవలను అందించి, పేదల దేవాలయంగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

## మా సమస్యలు పరిష్కరించండి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** గత కొద్ది కాలంగా త మ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ మచ్చబొల్లారం డివిజన్‌లోని లాలాషా బస్తీ ప్రాంత వాసులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకొన్నారు. బస్తీ వాసులైన సికందర్, గౌసుద్దీన్, రషీద్, యాస్మిన్, ఇమ్రాన్, సాదిక్, ఆజం, కాజా పాషాలతో పాటు బిఆర్ఎస్‌కు చెందిన అతిక్ పాషా, జావేద్, అఫ్జల్ తదితరులు ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖరరెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసారు. తమ ప్రాంతంలో ఇనుప విద్యుత్ స్థంభాల స్థానంలో సిమెంటు స్థంభాలను ఏర్పాటు చేయాలని, బోర్‌వెల్‌ల మరమ్మత్తు పనులు పూర్తి చేయించాలని, గుంతల మయంగా మారిన రోడ్ల మరమ్మత్తు చేయించాలని వారు కోరారు. దీంతో పాటు తమ ప్రాంతంలో భూగర్భ జల డ్రైనేజి ఏర్పాటు చేయాలని కోరారు.

## వికారాబాద్‌లో భారీ వర్షం



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ నియోజకవర్గంలోనిధరూర్ మండల పరిధిలోని నాగరం, మైలరం, కుమ్మరిపల్లి, మోమిన్‌కుర్దు ,గురుదొడ్ల , పిసిఎంతాండ ,తదితర గ్రామలోఉరుములు మెరుపులతోకూడిన భారీ వర్షం పండింది. పలు చోట్ల భరీ వృక్షలు నేలమట్టం అయ్యాయి. మోమిన్ కుర్దు గ్రామంలోని చాకలి నర్సిములు రేకుల ఇంటి పై కప్పి గాలివానికి లేచిపోయింది. ఇంట్లో ఉన్న సామన్లు నిత్యవసర వస్తువులు భారీ వార్షంతో పూర్తిగా తడిసి పోయాయి. వారి కుటుంబన్ని ప్రభుత్వం అదుకోవాలని గ్రామ ప్రజలు కొరుతున్నారు.

# వానాకాలం పంటలకు సర్వం సిద్ధం

వారం ముందే అందుబాటులోకి విత్తానాలు, ఎరువులు

ఏర్పాట్లలో నిమగ్నమైన వ్యవసాయశాఖ అధికారులు

పొలం బాట పట్టిన రైతులు





**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో వానాకాలం సంటలకు వ్యవసాయ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లాలో పంటల సాగుకు కావాల్సిన ఎరువులు ,విత్తనాల నిల్వలను అందుబాఓల ఉండెలా చర్యలు తీసుకొన్నారు. జిల్లాలో 5097 లక్షల ఎకరాల్లో సాగుకు అవసరమైన ఎరువులు ,విత్తనాలను కొరత రాకుండా వ్యవసాయ శాఖ అన్నిచర్యాలు తీసుకుంది. వానాకాలం పంటల సాగు చేసేందుకు 75,437 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమని వ్యవసాయశాఖ అధికారులు ధ్రువీకరించారు. అందుకు వికారాబాద్ జిల్లాలో ఉన్న ఎరువులు, విత్తన దుకాణాల్లో వానాకాలం సాగుకు సరిపడ ఎరువులు,విత్తన దుకాణాల్లో వానాకాలం సాగుకు సరిపడ ఎరువులను అందుబాటులో ఉండేందుకు ఏర్పాట్లు మొదటలు పెట్టారు. ఇప్పటికే పలు దుకాణాలలో విత్తనాలు, ఎరువులు చేరుకున్నాయి. యురియా 32,329 టన్నుల్లో, డీఏపి 17,719 టన్నుల్లో , కాంప్లెక్స్ 19,877, ఎంఒపీ 3,658 ,ఎస్‌స్‌పి 1,854 టన్నుల్లో వానాకాలం సగుకు అవసరం అని తెలుస్తుంది.పప్పు దినుసులు ,నూనె గింజలసాగుకు దృష్టి / వికారాబాద్ జిల్లాలో 20 మండలల్లో రైతులు వానాకాలం పం టల సాగుకు సిద్ధమవుతున్నారు. వ్యవసాయపంచాంగం ప్రకారం రోహిణి కార్తె నుండి వానాకాలం పంటల సాగుకు సమయాత్తమతున్నారు. ప్రధానంగా జిల్లాలో పత్తి ,కంది , వరి , పెసర , మొక్కజోన్న ,మినుమలు తదితర పంటలను వేయనున్నారు. పత్తి 2,63,500 విత్తనాలు క్వింటాళ్లలో 5.42.4000, కంది 1,50,000, ఎర్రమిర్చి 180 ,పెసర 13.000, మినుము 5000, జోన్న 2500,సోయ 2500 , వేరుశనగ 500 ,వరి 1,10,000 , అముదం 20 , నువ్వులు 70 , సజ్జలు10 , రాగులు 100, మొత్తం ,5,97,830 ,పప్పు దినుసులు ,నూనె గింజల సాగుపై ప్రత్యేక దృష్టి సారించారు. తేలికపాటి భూముల్లో 50 మిల్లీ మీటర్లు వర్షపాతం ,నల్లరేగడి నేలల్లో 75 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైన తర్వాత విత్తనాలను విత్తుకోవాలని వ్యవసాయ శాస్రవేత్తలు సూచిస్తున్నారు. నైరుతి రుతుపవనాలు ఈ సారి సమయానికి రాష్టానికి తాకుతున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది.వానాకాలం సాగుకువేసవిలోనే రైతులు తమ భూములను ,ఈ వేసవి సీజన్‌లో వారం రోజులకు క్రితం 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదవ్వడంతో భూములు నెర్రలు భారాయి. వారం రోజుల నుండి వాతావరణం చల్లబడింది మరో వైసు జిల్లాలో అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. పలు చోట్ల కురుస్తున్నాయి. వర్షాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఎరువులు , విత్తనలు కొరత రాకుండ, నకిలి విత్తనాలు అమ్మకంపై కఠిన చర్యలు, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ / వికారాబాద్ జిల్లాలో 5097 లక్షల ఎకరాల్లో పంటులు సాగుకు కావాల్సిన ఎరువులు విత్తనాలు కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. వానాకాలం సాగుకు ప్రణాళిక సిద్ధం చేశాం , విత్తనాల ఎంపిక విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి దళారులను పమ్మి నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోవద్ద, స్థానిక వ్యవసాయ అధికరులు సలహాలు సుచనలు పాటించాలి. భరీ వర్షాలు కురిశాకే భుమిలో విత్తనాలు విత్తుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ తెలిపారు.

## కాంగ్రెస్‌లోకి వలసలు: శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్పనకు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన మైనారిటీ యువకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి మైనారిటీ నాయకులకు, మహిళలకు పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే నిరుపేద ప్రజలకు సరైన విధంగా న్యాయం చేకూరుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి వలసలుగా చేరుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందేవిధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోయినుద్దీన్, గౌసొద్దీన్, శ్రీనివాస్, ఏలూరి సత్య, మదుసూదన్ రెడ్డి, వర్మరాజు, రఫత్, నాయబ్, అబ్దుల్ సత్తార్, రుక్ముద్దీన్, జమురుద్దీన్, అహ్మద్, మస్తాన్, షారుక్, జమాలుద్దీన్, గౌస్ పాషా, ఖాదర్ పాషా, సలీమా బేగం, అప్సరా బేగం, పర్వీనా బేగం, సునీల్, వినోద్, వీరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి



**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి ప్రశాంత్ నగర్, జీడిమెట్ల విలేజ్ రాంరాజ్ నగర్‌లో డ్రైనేజీ సమస్య, సుచిత్ర నేషనల్ హైవే నిర్మాణంలో ఉన్న పనుల వల్ల నీరు రివర్స్ రావడం వలన కాలనీ ప్రజలు ఇబ్బందిపడుతున్నామని కాలనీ వాసులు తెలియజేయడంతో ఆదివారం స్థానిక కాలనీ వాసులతో కలిసి పర్యటించి సమస్యల వివరాలను అడిగి తెలుసుకొని వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి అధికారులను వెంటనే సమస్యను పరిష్కరిచాలని కోరిన భరత్ సింహారెడ్డి, తదుపరి అనంతరం వెంకన్న హిల్స్ ఫేస్1/2 లో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జ్ పనులను పరిశీలించి రానున్న వర్షా కాలం దృశ్య కాలనీ వాసులు బ్రిడ్జ్ పనులతో పాటు కస్పేట్ వాల్ ఏర్పాటు చేయాలని కోరగా సంబంధిత అధికారులతోని మాట్లాడి వెంటనే రానున్న వర్షాకాలం దృశ్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనులను వెంటనే పూర్తి చేయాలని, సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## చెట్టు మీదపడి ఇద్దరు యువకుల దుర్మరణం





**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** భారీ ఈదురు గాలులతో కురిసిన వర్షం కారణంగా చెట్టు విరిగి పడి బైకుపై పడటంతో దానిపై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు మృతి చెందిన ఉదంతం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం గ్రామానికి చెందిన నాగిరెడ్డి రాంరెడ్డి(60), ధనుంజయ(44)లు కల్సి ఆదివారం సాయంత్రం తమ గ్రామం నుండి కీసర మీదుగా బైకుపై శామీర్‌పేట వెళుతున్నారు. కీసర సమీపంలోని తిమ్మాయిపల్లి శివార్లలో రోడ్డు పక్కనే ఉన్న భారీ వృక్షం ఈదురు గాలులతో కురిసిన వర్షంతో ఆకస్మికంగా బైకుపై వెళుతున్న వారిపై పడింది. దీంతో తీవ్రంగా గాయాలకు గురైన వారిలో రామిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడ్డ ధనుంజయను చికిత్స నిమిత్తం ఈసిఐఎల్‌లోని శ్రీకర ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించగా కాసేపటికే మృతి చెందాడు. కీసర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పేద ప్రజలకు సైతం వైద్యం అందించాలి : మైనంపల్లి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** వ్యాపార దృక్పథంతో పాటు పేద ప్రజలకు సైతం మానవతావాదంతో అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సూచించారు. వినాయకనగర్ డివిజన్‌లోని దినకర్‌నగర్ రెడ్డి కాంప్లెక్స్‌లో ఆదివారం నూతనంగా నెలకొల్పిన A1 కేర్ ఆస్పత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి కాలంలో ప్రజలకు వైద్య అవసరాలు పెరిగి పోయాయని, ఆస్పత్రుల నిర్వాహకులు తరచు క్యాంపులు నిర్వహిస్తూ తగు సూచనలు ఇస్తూ ముందు జాగ్రత్తలు తీసుకొనేలా అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి నిర్వాహకులు డా.అశోక్ అఖిల, స్థానిక కార్పొరేటర్ వై. ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్‌కు చెందిన సతీష్‌కుమార్, బికె శ్రీనివాస్, సంజయ్, వినోద్ యాదవ్, సంతోష్, చంద్రశేఖర్, ప్రసాద్, సత్యనారాయ ణ, రాందాస్, నవీన్‌గౌడ్, సందీప్, రఘు యాదవ్, ధ రణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌రెడ్డి హత్యను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

మాపై వచ్చిన ఆరోపణలు రుజువు చేస్తే ఉరి శిక్షకైనా సిద్ధం



**ప్రజాపక్షం / చిన్నంబావి :**మండల పరిధిలోని లక్ష్మి పల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి హత్యకు లక్ష్మి పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ మీద వచ్చిన ఆరోపణలను నిరసిస్తూ అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, శ్రీధర్ రెడ్డి హత్యకు మాకు, కాంగ్రెస్ పార్టీకి , మా నాయకుడు జూపల్లి కృష్ణారావుకు ఎలాంటి సంబంధం లేదని, హత్యకు సంబంధించి మీరు చట్ట పరిధిలో జ్యూడిషియల్ ఎంక్వయిరీ అయినా, సిబిఐ ఎంక్వయిరీ అయినా, ఏ ఎంక్వయిరి అయినా పెట్టండి, దానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధం, శ్రీధర్ రెడ్డి , హత్యపై నిజ నిజాలు తేల్చాల్సి ఉంది. ఆ హత్య తెలితేనే ప్రజలకు కూడా ఎవరు తప్పు చేశారన్నది అందరికి తెలుస్తుంది. చేయని తప్పును మాపై రాజకీయ నేపంతో నెడుతూ వారి కుటుంబ సభ్యులతో మాట్లాడిస్తూ ఏదో బురద చల్లితే గ్లోబల్ ప్రచారం చేస్తూ నిజం అయిపోతది అనే భ్రమ లో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని ఆయన అన్నారు. ఇప్పుడున్న కంప్యూటర్ యుగంలో ఒక గుండు సూది పోయిన గుర్తు పట్టే విధంగా, ఒక చీమకు హానీ జరిగిన కనిపెట్టే టెక్నాలజీలో మనం ఉన్నాం. రాజకీయ లాభం కోసం శ్రీధర్ రెడ్డి, హత్యను వాడుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు, నిజ నిజాలు తెలిసిన రోజున మీ ముఖం ఎక్కడ పెట్టుకుంటారని అన్నారు. మాపై బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలు నిరూపిస్తే ఉరిశిక్షకైనా సిద్ధమని వారు అన్నారు. నేరం మాపై రుజువు కానీ పక్షాన అదే శిక్షకు బీఆర్ఎస్ నాయకులు సిద్ధమా అని సవాల్ విసిరారు. చట్టం పై పోలీస్ శాఖపై మాకు నమ్మకం ఉందని నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని, పోలీస్ శాఖ, ఉన్నతాధికారులకు పత్రిక సమావేశం ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని, శ్రీధర్ రెడ్డి హత్యపై మాకు బీఆర్ఎస్ నాయకులపైననే అనుమానంగా ఉందని వారి గ్రూప్ తగాదాలే కారణం కావచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ ముందుగా బీఆర్ఎస్ నాయకులను విచారణ చేయాలని పత్రిక ముఖంగా తెలిపారు. ఈ సమావేశంలో కాగ్రెస్ నాయకులు జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి, కొల్లాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రరెడ్డి, మాజీ జడ్పీటీసీ కృష్ణా ప్రసాద్ యాదవ్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ , మండల నాయకులు బీచుపల్లి యాదవ్ , రంజిత్ కుమార్ , ఎంపీటీఈ మహదేవ్ , బాలు యాదవ్ , వడ్డేమాన్ బిచ్చన్న, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్ష పరులకు అన్నదానం



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో హనుమాన్ దీక్ష ధరించిన స్వాములకు ఆదివారం మహేష్ గురుస్వామి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అంతకు ముందు అక్కడ ఉన్న హనుమాన్ ఆలయంలో స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరబ్రహేంద్రస్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదానం చేసిన మహేష్ గురుస్వామిని హనుమాన్ స్వాములు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం మూడుచింతలపల్లి మండల అద్యక్షుడు కె బాలకృష్ణ, విష్ణుచారి, రాములుచారి, శ్రీనివాస్‌చారి, యోగిచారి, హనుమాన్ మాలధారణ చేసిన స్వాములు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మతల్లి కల్యాణ జాతర మహోత్సవం



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్‌లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి కల్యాణ జాతర మహోత్సవ కార్యక్రమాలను నేటి నుంచి ప్రారంబిస్తామని లక్ష్మాపూర్ గౌడ సంఘం సభ్యులు ఆదివారం తె లిపారు. 27న పుట్ట బంగారం, లంధ వెళ్లుట, సాయంత్రం గంగ వెళ్లుట కార్యక్రమాలు ఉంటాయని చెప్పా రు. 28న గణపతి, నవగ్రహాల పూజ, హోమం. రేణుక ఎల్లమ్మ తల్లి కల్యా ణం, సిహెచ్ శ్రీనివాస్(కేబుల్ ఆపరేటర్) దాతగా మద్యాహ్నం అన్నదా నం, సాయంత్రం బోనాలు, ఘటం తీయబడునని తెలిపారు. 29న ఉదయం 8 గంటలకు వనబోజనాలు నిర్వహిస్తామని చెప్పారు. ఇట్టి కార్యక్రమాలను సమయానుకూలంగా నిర్వహిస్తామని కల్యాణ, జాతర మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని గౌడ సంఘం సభ్యులు తెలిపారు.

## ఈదురు గాలులకు నేలకు ఒరిగిన చెట్లు, విద్యుత్ స్తంభం



**ప్రజాపక్షం/వెల్దండ :**మండలపరిధిలోని కొట్ర, చౌదర్‌పల్లి, వెల్దండ,పోతేపల్లితోపాటు పలు గ్రామాలలో ఆదివారం సాయంత్రం భారీగా ఈదురుగాలులు, వర్షంరావడంతో భారీచెట్లు, విద్యుత్‌స్తంభం నెలకొరిగాయి. ఈదురుగాలులతోకూడిన వర్షంరావడంతో చౌదర్‌పల్లి గ్రామంలో పిడుగుపడి ఒగ్గుబాలకృష్ణకు గాయాలుకాగా అతనిపాడి ఆవు అక్కడికక్కడే మృతిచెందింది. ఈదురుగాలులకు చెట్లువిరిగి అక్కడక్కడ విద్యుత్‌వైర్లపై పడటంతో విద్యుత్‌స్తంభాలు విరిగాయి. అదేవిధంగా కొట్రగ్రామంలో బిటిరోడ్డుపై పలుచోట్ల చెట్లు రోడ్డుపై అడ్డంగా కూలిపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. కల్వకుర్తి హైదరాబాద్ రహదారిపై భారీచెట్లుకూలడంతో గంటలపాటు రాకపోకలకు అంతరాయంకలిగి వాహనదారులు ఇబ్బందులుపడ్డారు. ఈదురుగాలులకు కూలినచెట్లను ఆర్ఎంపి డాక్టర్ కొప్పుమల్లేష్ జెసిబిసహాయంతో చెట్లను అక్కడక్కడ తొలగించారు.

## కొత్త క్రిమినల్ చట్టాలపై శిక్షణ

జిల్లా ఎస్పి కె. రక్షిత మూర్తి



**ప్రజాపక్షం / వనపర్తి ప్రతినిధి :** దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకొనున్న చర్యలలో భాగంగా కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు, భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత , భారతీయ సాక్ష్యా అధినియం, 2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1/24 నుండి అమలులోకిరానున్నాయి. వనపర్తి జిల్లాలోని ఉన్న పోలీసు సిబ్బందికి అందరూ కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వారంరోజుల పాటు శిక్షణ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. జిల్లా ఎస్పీ కె. రక్షిత మూర్తి మాట్లాడుతూ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ఈ మూడు చట్టాలు భారత శిక్ష స్మృతి (ఐపిసి), 1860, క్రిమినల్ ప్రోసిజర్ కోడ్ (సిఆర్‌పిసి), 1973, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ , 1872లను రీప్లేస్ చేయనున్నాయి. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం , వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగింది. ఈ మూడు కొత్త చట్టాలు నేరస్తులకు శిక్షణ వేయడం కంటే బాధితులకు న్యాయం అందించడం పైనే దృష్టి పెడతాయి. సత్వర న్యాయం అందించడం , న్యాయ వ్యవస్థ , న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా అందరికీ న్యాయం అందించడంపై దృష్టి సారించనున్నాయి. ఈ మూడు కొత్త చట్టాలకు డిసెంబర్ 21, 2023న పార్లమెంట్ ఆమోదం లభించింది. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము డిసెంబర్ 25/23న సమ్మతిని ఇవ్వడం జరిగింది. బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం , నేరాల విచారణ, విచారణను సమర్థవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని ఎస్పీ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. కొత్త చట్టాల వర్తింపు , నేరాలు , దానికి సంబంధించిన కేసులతో వ్యవహరిస్తున్నప్పుడు వాటిని ఎలా గ్రహించాలనే దానిపై పోలీసు శాఖకు చెందిన డిఎస్పీ నుంచి కానిస్టేబుల్ అధికకారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎస్ఐ వెంకటస్వామి , ఏఎస్ఐ భాష శిక్షణ ఇవ్వనున్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** శామీర్‌పేట మండల కేంద్రంలోని జడ్‌పి పాఠశాల పూర్వ విద్యార్థులు తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని సమ్మర్ గ్రీన్ రిసార్ట్స్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 200405 బ్యాచ్‌కు చెందిన విద్యార్థిని, విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా సరదాగా గడిపారు. తమ స్నేహితులు చాల రోజుల తర్వాత కలువడంతో అప్పుడు చేసిన అల్లరి చిల్లరి పనులను తలుచుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఆత్మీయ సమ్మేళనంలో ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్బంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల తర్వత చిన్ననాటి స్నేహితులను కలుసుకుని వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పరామర్శ




**ప్రజాపక్షం/వెల్దండ:** పిడుగుపాటుకుగురై గాయపడి కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న చౌదర్‌పల్లి గ్రామానికిచెందిన ఒగ్గు బాలకిష్టయ్యను ఆదివారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, స్థానిక ఎంపిటిసి మోతిలాల్‌నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లిశేఖర్, సేవాదల్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య పరామర్శించారు. వీరివెంట కాంగ్రెస్‌పార్టీ నాయకులు రామచంద్రయ్య, బాలయ్య ఉన్నారు.

# క్రీడ

## టైటిల్ కోసం తప్పని నిరీక్షణ..

### మలేషియా మాస్టర్స్ ఫైనల్‌లో సింధు ఓటమి



**న్యూఢిల్లీ :** తెలుగు తేజం, స్టార్ షట్లర్ పివి సింధు మలేషియా మాస్టర్స్ ఫైనల్‌లో ఓటమిపాలైంది. సూపర్ సిరీస్ టైటిళ్ల కరవు తీర్చుకోవాలని, రెండేళ్ల నిరీక్షణకు తెరదించాలని భావించిన సింధుకు మరోసారి నిరాశే ఎదురైంది. మలేషియా మాస్టర్స్ ఫైనల్‌లో చైనాకు చెందిన వాంగ్ జి యి చేతిలో 2116, 5 21, 1621 తేడాతో ఓడిపోయింది. పారిస్ ఒలింపిక్స్‌కు ముందు జరిగిన ఈ సూపర్ సిరీస్ టైటిల్‌ను నెగ్గి ఆత్మవిశ్వాసం పెంచుకుందామని పీవీ సింధు భావించింది. మొదటి రౌండ్‌లో ఆధిక్యం సాధించిన సింధుకు అసలైన పోటీ రెండో రౌండ్ నుంచి ఎదురైంది. ప్రత్యర్థి వాంగ్ ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా సెకండ్ రౌండ్‌లో చెలరేగిపోయింది. ఇద్దరు క్రీడాకారిణులు చెరొక రౌండ్ గెలిచి సమంగా నిలిచారు. విజేతగా తేల్చే చివరి రౌండ్ ఉత్కంఠభరితంగా సాగింది. వాంగ్ మరోసారి కీలక సమయంలో దూకుడు పెంచి చివరి రౌండ్‌లోనూ గెలిచి టైటిల్‌ను కైవసం చేసుకుంది. దాదాపు 79 నిమిషాలపాటు సాగిన పోరులో సింధుకు ఓటమి తప్పలేదు.

## నీరజ్ చోప్రాకు గాయం

### ఒలింపిక్స్ ముంగిట భారీ షాక్..




**న్యూఢిల్లీ :** భారత జావెలిన్ త్రో అభిమానులకు షాక్‌కు గురిచేసే వార్త. స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా గాయపడ్డాడు. పారిస్ ఒలింపిక్స్ 2024 మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న క్రమంలో నీరజ్ గాయపడటం ఫ్యాన్స్‌ను ఆందోళనకు గురి చేస్తోంది. ఇటీవలే భారత్ వేదికగా జరిగిన ఫెడరేషన్ కప్‌లో పోటీ పడిన సంగతి తెలిసిందే. చెక్ రిపబ్లిక్‌లో మే 28న జరగనున్న ఆస్ట్రావా గోల్డెన్ స్ట్రీక్‌లో పాల్గొనడం దాదాపు కష్టమే. ఈ మేరకు నిర్వాహకులు ఓ ప్రకటన జారీ చేశారు. 'ఒలింపిక్ ఛాంపియన్ నీరజ్ చోప్రా సందేశాన్ని మేం పరిశీలించాం. రెండు వారాల కిందట గజ్జల్లో గాయం కారణంగా ఇబ్బంది పడ్డాడు. ఆస్ట్రావాలో అతడు విసరడం కష్టమే. అయితే, ఈ ఈవెంట్‌కు అతిథిగా వస్తాడు'' అని ప్రకటనలో పేర్కొంది.

**ఫెడరేషన్ కప్‌లో..**

మే 15న భువనేశ్వర్ వేదికగా జరిగిన ఫెడరేషన్ కప్‌లో చోప్రా 82.27 మీటర్లు విసిరి స్వర్ణం గెలిచాడు. అయితే, అతడి బెస్ట్ 88.94 కంటే చాలా తక్కువే. రెండేళ్ల కిందట స్టాక్‌హోమ్ డైమండ్ లీగ్‌లో ఈ ఫీట్‌ను సాధించాడు. త్వరలోనే 90 మీటర్ల దూరం త్రో చేయడానికి సిద్ధమవుతున్న క్రమంలో గాయపడటం ఇబ్బందికరంగా మారింది. జులై 26 నుంచి పారిస్ వేదికగా ఒలింపిక్స్ 2024 పోటీలు ప్రారంభం కానున్నాయి. సరిగ్గా రెండు నెలల సమయం మాత్రమే మిగిలి ఉంది. నీరజ్ ఫిట్‌నెస్ సాధించి మెరుగైన ప్రదర్శన చేయాలని అభిమానులు ఆశిస్తున్నారు. అదే సమయంలో 90 మీటర్లు ఘనతను సాధించాలనేది వారి ఆకాంక్ష.




# ఐపిఎల్ టైటిల్ కోల్‌కతాదే



**చెన్నై:** ఐపిఎల్ 17వ సీజన్ ఫైనల్‌లో కోల్‌కతా విజయఢంకా మోగించింది. చెన్నై వేదికగా జరిగిన తుదిసమరంలో హైదరాబాద్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తు చిత్తుగా ఓడించింది. హైదరాబాద్ నిర్దేశించిన 114 పరుగుల లక్ష్యాన్ని ఆ జట్టు కేవలం 10.3 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీంతో కోల్‌కతా ముచ్చటగా మూడోసారి టైటిల్‌ను సొంతం చేసుకుంది. 2012, 2014లోనూ కేకేఆర్ ఐపీఎల్ విజేతగా నిలిచింది. సునీల్ నరైన్ (6) విఫలమైనా.. వెంకటేశ్ అయ్యర్ (52*; 26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీ బాదాడు. రెహ్మానుల్లా గుర్బాజ్ (39; 32 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. హైదరాబాద్ బౌలర్లలో కమిన్స్, షాబాజ్ ఒక్కో వికెట్ తీశారు.

**తేలిపోయిన హైదరాబాద్**

తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ పూర్తిగా తేలిపోయింది. టాప్ ఆర్డర్ కుప్పకూలిపోయింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (2), హెడ్ (0), తొలి డౌన్‌లో వచ్చిన రాహుల్ త్రిపాఠి (9) పూర్తిగా విఫలమయ్యారు. రెండో డౌన్‌లో వచ్చిన మార్‌క్రమ్ (20), నితీశ్ రెడ్డి (13)తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశాడు. క్రీజులో నిలదొక్కుకుంటున్నట్లు కనిపించిన.. ఈ జోడీని హర్షిత్ రాణా విడగొట్టాడు. జట్టు స్కోరు 47 పరుగుల వద్ద గుర్బాజ్‌కు క్యాచ్ ఇచ్చి నితీశ్‌రెడ్డి వెనుదిరిగాడు. అక్కడికి స్వల్ప వ్యవధిలోనే మార్‌క్రమ్ కూడా రసెల్ బౌలింగ్‌లో స్టార్క్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన వారిలో కెప్టెన్ కమిన్స్ (24) మినహా మిగతావారంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. కోల్‌కతా బౌలర్లలో రసెల్ 3 వికెట్లు పడగొట్టగా.. మిచెల్ స్టార్క్, హర్షిత్ రాణా చెరో 2 వికెట్లు, వరుణ్ చక్రవర్తి, నరైన్, వైభవ్ అరోరా తలో వికెట్ తీశారు.

## కోహ్లీ ఎన్టీఆర్ వైరల్ గా మారిన వార్తలపై క్లారిటీ!



ప్రస్తుతం మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం దేవర సినిమా చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ చిత్రంతో మరోసారి తారక్ పాన్ ఇండియా ఆడియెన్స్ ని పలకరించనుండగా ఇప్పుడు ఈ చిత్రం నుంచి వచ్చిన సాంగ్ కూడా సెన్సేషనల్ రెస్పాన్స్ తో దూసుకెళ్తుంది. ఇక ఇదిలా ఉండగా ఎన్టీఆర్ విషయంలో ఇండియన్ క్రికెటర్, రన్ మెషిన్ కోహ్లీ చేసిన కామెంట్స్ అంటూ కొన్ని మాటలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే ఇవి కొందరు నిజం కాదని ఫేక్ ని అంటున్నారు. మరికొందరు నమ్ముతున్నారు. అయితే అసలు దీనిపై క్లారిటీ తెలుస్తుంది. కోహ్లీ ఎన్టీఆర్ పై వచ్చిన వార్తలు వాస్తవమే అట. కోహ్లీ మన టాలీవుడ్ నుంచి ఎన్టీఆర్ అంటే ఎంతో ఇష్టం, అభిమానం కూడా అట. అంతే కాకుండా తారక్ వ్యక్తిత్వం కూడా కోహ్లీ కి ఇష్టమని, ఇద్దరు కొన్ని ముఖ్య సందర్భాల్లో వీడియో కాల్స్ లో కూడా టచ్ లో ఉంటారట. అయితే వీరి బాండింగ్ కి అప్పట్లో జరిగిన ఒక యాడ్ షూట్ బీజం వేసిందట. అక్కడ నుంచి కోహ్లీ, ఎన్టీఆర్ ఇద్దరూ స్నేహంగా ఉన్నారట.

## మళ్ళీ థియేటర్స్‌లోకి భారతీయుడు

లోక నాయకుడు కమల్ హాసన్ హీరోగా నటించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రం భారతీయుడు 2 కోసం తెలిసిందే. మరి ఈ చిత్రాన్ని దర్శకుడు శంకర్ తెరకెక్కించగా దీనికి ప్రీక్వెల్ భారతీయుడు ఎలాంటి సంచలనం సెట్ చేసిందో అందరికీ తెలుసు.ఇక ఇప్పుడు వైరల్‌గా మారిన రీ రిలీజ్ ట్రెండ్‌లో భాగంగా భారతీయుడు 1 ఇప్పుడు థియేటర్స్‌లోకి మరోసారి వచ్చేందుకు సిద్ధం అయ్యింది. సినిమా ఒరిజినల్ నిర్మాణ సంస్థ శ్రీ సూర్య మూవీస్ వారు ఇప్పుడు కన్ఫర్మ్ చేశారు. ఈ సినిమా ఈ జూన్ 7న మన తెలుగులో అలాగే తమిళ్ లో కూడా ఏకకాలంలో రిలీజ్ చేయనున్నట్టుగా తెలిపారు. ఇపుడు ఆల్రెడీ భారతీయుడు 2 బజ్ బాగా ఉంది ఈ ఈ మూమెంట్ లో ఈ సినిమా రీ రిలీజ్ ప్లాన్ బాగుందని చెప్పాలి. మరి భారతీయుడు 1లో మనీషా కొయిరాలా, ఊర్మిళ, సుకన్య తదితరులు నటించగా ఏ ఆర్ రెహమాన్ సెన్సేషనల్ ఆల్బమ్ ని అందించారు.




# రీల్

## సత్యభామ ట్రైలర్!



స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఫిమేల్ సెంట్రిక్ మూవీ సత్యభామ. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నవీన్ చంద్ర కీలక పాత్రలో నటిస్తున్నారు. మే 31, 2024 న థియేటర్ల లో రిలీజ్ కాబోతున్న ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ ను వేగవంతం చేయడం జరిగింది. తాజాగా సత్యభామ థియేట్రికల్ ట్రైలర్ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. హీరోయిన్ కాజల్ అగర్వాల్ రోల్ అలరిస్తుంది. చాలా పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో ఆకట్టుకుంది. నవీన్ చంద్ర, ప్రకాష్ రాజ్, నాగినీడు, హర్షవర్ధన్, రవివర్మ, అంకిత్ కొయ్య, సంపద ఎన్, ప్రజ్వల్ యద్మ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం ను ఔరం ఆరట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాస్ రావు తక్కలపెల్లి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి శశి కిరణ్ తిక్క కథా రచయితగా, శ్రీచరణ్ పాకాల మ్యూజిక్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు.

## 'ఆ ఒక్కటీ అడక్కు' డేట్ ఫిక్స్

చాలా కాలం తర్వాత సీరియస్ డ్రామాస్ నుంచి బ్రేక్ తీసుకొని మళ్ళీ కామెడీ ట్రాక్ లోకి వచ్చి అల్లరి నరేష్ చేసిన లేటెస్ట్ చిత్రమే ఆ ఒక్కటీ అడక్కు. యంగ్ హీరోయిన్ ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా దర్శకుడు మల్లి అంకం తెరకెక్కించిన కామెడి మరియు సందేశాత్మక చిత్రం ఇది. మరి థియేటర్స్ లో ఓ మోస్తరు గానే ఆడిన ఈ చిత్రం ఇప్పుడు ఓటిటి రిలీజ్ కి సిద్ధం అవుతున్నట్టుగా బజ్ వినిపిస్తుంది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు అమెజాన్ ప్రైమ్ వీడియో వారు సొంతం చేసుకోగా ఇందులో ఈ చిత్రం ఈ మే 31 నుంచి అందుబాటులోకి రానున్నట్టుగా బజ్ వినిపిస్తుంది. మరి దీనిపై అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి గోపి సుందర్ సంగీతం అందించగా బిగ్ బాస్ ఫేమ్ అరియనా గ్లోరీ, వైవా హర్ష తదితరులు నటించారు. అలాగే చిలక ప్రొడక్షన్స్ వారు ఈ చిత్రాన్ని నిర్మాణం వహించారు.



## మిత్రవింద కోసం భైరవ

మన టాలీవుడ్ లో ఉన్నటువంటి ఆన్ స్క్రీన్ సూపర్ హిట్ అండ్ చాలా మందికి ఇష్టమైన జంటల్లో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ అలాగే స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ల కాంబినేషన్ కూడా ఒకటి. మరి వీరి కాంబినేషన్ లో వచ్చిన మగధీర, నాయక్ చిత్రాలు ఎంతగానో మెప్పించాయి. ఇక వీటి తర్వాత వీరిద్దరూ మళ్ళీ ఫుల్ బిజీగా తమ లైఫ్ ని లీడ్ చేస్తుండగా మరోసారి ఇద్దరినీ కలిపి చూసే అవకాశం ఫ్యాన్స్ కి రాలేదు. అయితే ఇప్పుడు తన మిత్రవింద కోసం భైరవ రాబోతున్నట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం కాజల్ నటించిన తన కెరీర్ స్పెషల్ ప్రాజెక్ట్ 60వ చిత్రం సత్యభామ కోసం అందరికీ తెలిసిందే. మరి కాజల్ ఈ సినిమాని ఎంతో ప్రత్యేకంగా తీసుకోగా అగ్రెసివ్ ప్రమోషన్స్ ని కూడా ఆమె చేస్తుంది. నిన్ననే బాలయ్య ఈ సినిమా కోసం వచ్చారు. ఇక గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా కాజల్ కోసం రానున్నాడని తెలుస్తుంది. తన వంతుగా కాజల్ కి సినిమాకి సపోర్ట్ చేయనున్నాడని ఇప్పుడు టాక్. మరి దీనిపై అఫీషియల్ క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది.





## మాస్ గాడ్ బాలయ్య ఆగమనం..

ప్రస్తుతం నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా తన కెరీర్ 109వ సినిమా చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే బాలయ్య ఈ సినిమా షూట్ ని ఇంకా స్టార్ట్ చేయాల్సి ఉండగా ఈ షూట్ గ్యాప్ లో బాలయ్య కాజల్ సత్యభామ కోసం ఛీఫ్ గెస్ట్ గా వెళ్లారు. అయితే ఈసారి మాత్రం టాలీవుడ్ మాస్ అండ్ యంగ్ హీరో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కోసం వెళ్ళబోతున్నట్టుగా ఇపుడు కన్ఫర్మ్ అయ్యింది. విశ్వక్ సేన్ నటించిన లేటెస్ట్ యాక్షన్ డ్రామా గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి . ట్రైలర్ తో అదరగొట్టిన ఈ సినిమాకి మేకర్స్ ఈ 28న గ్రాండ్ ప్రీ రిలీజ్ ఫిక్స్ చేయగా ఈ ఈవెంట్‌ని గ్రేస్ చేసేందుకు మాస్‌గాడ్ నందమూరి బాలయ్య రాబోతున్నట్టుగా ట్రైలర్ లాంచ్ లోనే విశ్వక్ రివీల్ చేసాడు. దీనితో ఈ క్రేజీ మాస్ కాంబో ఫ్యాన్స్‌కి మరింత కిక్ ఇవ్వనుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించగా నేహాశెట్టి హీరోయిన్‌గా నటించింది. అలాగే ఆయేషా ఖాన్ స్పెషల్ సాంగ్...

## ఇలా కల్కి 2898 ఎడి మొదలైందట.!



ప్రస్తుతం ఇండియన్ సినిమా నుంచి ఉన్న బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ ఏదన్నా ఉంది అంటే అది రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా యూనివర్సల్ హీరో కమల్ హాసన్, బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ బచ్చన్ లాంటి దిగ్గజాల కలయికలో దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన మాసివ్ ప్రాజెక్ట్ కల్కి 2898 ఎడి కూడా ఒకటి. మరి ఈ సినిమాపై వినూత్న ప్రమోషన్స్ ని మేకర్స్ చేస్తుండగా అభిమానులు ఆసక్తిగా సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. మరి ఇంకా నెల రోజుల్లో సినిమా థియేటర్స్ రానుండగా ఈ సినిమాపై ఇంట్రెస్టింగ్ ఇన్ఫో వినిపిస్తుంది. అసలు ఈ భారీ సినిమా ఎలా మొదలైంది ప్రభాస్ ఎలా వచ్చాడో రివీల్ అయ్యింది. ఈ సినిమా కోసం ముందు నేరుగా ప్రభాస్ ని మేకర్స్ సంప్రదించలేదట. మొదట దివంగత కృష్ణం రాజు గారికి లెజెండరీ ప్రొడ్యూసర్ అశ్వనీదత్ కాల్ చేసి తమ దగ్గర ఈ సబ్జెక్టు ఉందని ఇది ప్రభాస్ కి పర్ఫెక్ట్ గా సరిపోతుంది అని ప్రభాస్ కి మీరు ఒక మాట చెప్పాలని అడిగారట. అలా ఈ భారీ చిత్రం మెటీరియలైజ్ అయ్యి వచ్చిందట. ఇక నెక్స్ట్ అక్కడ నుంచి ఇప్పుడు వరకు సినిమా ఏ లెవెల్లో వచ్చిందో మనం చూస్తూనే ఉన్నాం.